THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Seventh day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 20th August, 1983

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Purchasing of Microfilm by Archives Department to Film All Telugu Dailies

51—

*609 –Q.–Sri M. Venkaiah Naidu(Udaigiri):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Archives department brought microfilm to film all the Telugu dailies and preserve; and

(b) if so, the number of dailies microfilmed so far?

Minitser for Education (Sri P. Ananda Gajapathi Raju):—
(a) Yes, Sir.

(b) (1) Andhra Patrika (Daily)–1914.

(2) Sadhana Patrika (Weekly) from 14–8–1926 to 25–3–1950.

(3) Krishna Patrika (Weekly) from 1–2–1902 to 31–12–1929.

(4) Sri Vijayavani Newspaper (Weekly) from 2–10–1940 to 4–6–1941.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మంత్రిగారు అవును అని సమాధానం చెప్పారు. ప్రారంభం నుండి ఇప్పటివరకూ ముద్రితం అయిన అన్ని పత్రికలు ఫిలిమ్ తీశారా? కేవలం పూర్వాతన పత్రికలే తీసుకుంటారా లేక లేటెస్ట్ పత్రికలు కూడా తీసి భద్రపరుస్తారా? ఉన్న విధానం ఏమిటి?

*An asterisk before the name indicates Confirmation by the Member.

Sri P. Ananda Gajapathi Raju:—We have no mobile unit and most of the old dailies were from Vijayawada and Madras. Therefore it is not possible to microfilm them. I have given a list of those papers which are in Hyderabad.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:- మద్రాసు, విజయవాడలలో మొబయిల్ యూనిట్ లేదు కనుక వెళ్లలేదు అన్నారు. నేను అడిగింది పురాతన పత్రికలనే తీస్తారా లేక ఇప్పటి పత్రికలను కూడా తీస్తారా? What is the policy of the Government.

Sri P. Ananda Gajapathi Raju:—Till now the policy is to microfilm those papers which are old in nature for reference to certain valuable information. Even the newspapers that have come out are brought under this category.

(శ్రీ మండలి వెంకట కృష్ణారావు (అవనిగడ్డ) :—చాలా పురాతనమైన పత్రికలు చాలాకాలంగా నడుస్తున్న గ్రంధాలయాలలోవున్నాయి. కృష్ణా పత్రిక, భారతి వంటివి దొరుకుతాయి. అటువంటివి లైబ్రరీల నుండి తెప్పించి ఫిలిమ్ తీస్తే బాగుంటుంది. అటువంటి చర్యలు తీసుకుంటారా?

Sri P. Ananda Gajapathi Raju:—Definitely, we will consider the suggestion made by the hon. Member.

Increase of strength of pupils in schools in R. R. Dist. due to Introduction of Mid-day Meals Scheme

52—

*408 Q.—Smt. Uma Devi (Medchal);—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the strength of the attendance of the pupils in schools in Ranga Reddy District has increased due to the introduction of Mid-day Meal Scheme;

(b) if so, is there any proposal to increase the teaching staff also proportionately; and

(c) if not, the reasons therefor?

Sri P. Ananda Gajapathi Raju:—(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Does not arise.

(శ్రీ ఎ. జి. కృష్ణ (ఇబ్రహీంపట్నం):—మధ్యాహ్నభోజన పథకం వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగిందని మంత్రిగారు చెప్పారు. మధ్యాహ్నభోజన పథకం ఈ రోజు ఎక్కడ వున్నదో చెప్పగలరా? మంత్రిగారు ఎస్ అన్నారు. ఆ ఎస్ అన్నది ఎంత కాలంలో పూర్తి చేస్తారో సెలవిస్తారా?

Sri P. Ananda Gajapathi Raju:—The question was relating only to schools in Ranga Reddy district. To the extent that the mid-day meal scheme has come there has been an increase of 12,452 pupils in the schools.

(శ్రీ ఎ. జి. కృష్ణ:—నేను రంగారెడ్డి జిల్లాకు సంబంధించే అడుగుతున్నాను. ఈ జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం వున్నదా అని అడుగుతున్నాను.

Sri P. Ananda Gajapathi Raju:—The mid-day meal programme is in progress.

(శ్రీ ఎ. జి. కృష్ణ:—మధ్యాహ్న భోజన పథకం మా ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. మేము అన్నము, సాంబారు పెట్టాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏమి పెడుతున్నారు ?

Sri P. Ananda Gajapathi Raju:—The question was specific as to whether there has been an increase in the enrolment due to introduction of mid-day meal scheme. If the member wants further information in this regard about mid-day meal scheme itself he can put a separate question.

(శ్రీమతి ఉమాదేవి:—మధ్యాహ్నభోజన పథకం ప్రవేశపెట్టిన తరువాత విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. వారి సంఖ్య ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్యను కూడా పెంచారా? ఎంతమందిని వేసుకొన్నారు? వేసుకోకపోతే ఎప్పుడు వేస్తారు?

Sri P. Ananda Gajapathi Raju:—The Government has sanctioned 14,600 additional posts of teachers out of which 2,117 are language pandits. We are converting certain single teacher schools into two-teacher schools. To that extent we will take action.

(శ్రీ ఎ. జి. కృష్ణ:—ఆ ఖాళీలు ఎంత కాలంలో పూర్తి చేస్తారు?

Sri P. Ananda Gajapathi Raju:—This question came before this Assembly once. I had mentioned that the appointments would be completed by the end of next month.

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్):—మొత్తం స్టేటులో 14 వేలు అని మంత్రిగారు చెప్పారు. నేను స్పెసిఫిక్‌గా రంగారెడ్డి జిల్లాకు ఎంతమంది టీచర్స్‌ను ఎప్పాయింట్ చేస్తారని అడుగుతున్నాను.

Sri P. Ananda Gajapathi Raju:—The question which was asked was whether attendance has increased due to the mid-day meal scheme. That is why I did not have the information regarding the exact number of teachers who would be appointed in Ranga Reddy district, but I will place information on the Table of the House.

Functioning of World Famous Arabic Institution "Dayaratul Ma arif-ul Osmania" in Osmania University

53—

*690-Q.— Sri M. Omkar (Narsampet), Smt. Mallu Swarajyam (Tungaturthi) and Sri M. Rama Kishan Rao (Khammam), Will the Minister for Edncation be pleased to state:

(a) Whether it is a fact that in the Osmania University one World famous Arabic institution called "DAYARATUL MA ARIF-UL OSMANIA" is existing;

(b) if so, from which year;

(c) the functions and objectives of the said institution;

(d) whether it is also a fact that the said institution is dormant;

(e) if so, the reasons therefor ; and

(f) the action taken thereon?

Sri P. Ananda Gajapathi Raju.—

(a) Yes, Sir. The correct name of the Institution is "Dairatul Maarifil-Osmania" which is an independent institution.

(b) 1888 A.D.

(c) The aims and subjects of the institution are :-

(i) To investigate, collect and preserve such old and rare manuscripts in arts, science and religion in classicical Arabic as are getting extinct or lost.

(ii) To give preference to the publication of such works of recognised authors upto the 4th Century A.H. (10th Century A.D) as acknowledged tobe the original source of reference on different subjects.

(iii) To publish critical editions of such text of eminent authors to the end of the 8th Century A. H. (14th Century A .D) as have won universal recognition in the fields of arts, science and religion.

(iv) To issue the publication of the Daira free of cost or to give them on concession rates to special scholars, experts, authors and teachers who are engaged in research and to recognised national Institutions, Universities and literary academies.

(d) No. Sir.

(e) & (f) Does not arise.

Sri M. Omkar:—This is a very ancient and reputed organisation. The Minister while replying to (d) said "No" but it is domant. Has the Government received any complaint or representation in this regard ?

Sri P. Ananda Gajapathi Raju:—We have not received any complaints till to-day.

Sri M. Omkar:—There are many complaints, The main complaint is that the authorities who are resopnsible for running this institution are not evincing any interest in running this institution and the people who are placed in charge of this institution are not well-versed in the Arabic language or they are not so much interested in developing Arabic language. So people who are really interested and well-versed in these matters are being neglected and they are thrown out. So in order to make this institution active what steps the Government wants to take ?

Sri P. Ananda Gajapathi Raju–I if the hon. Member feels that certain irregularities are there he can definitelly bring them to our notice; we can take action.

Sri M. Omkar:—I myself made a representation. The previous Minister who received it promised that he would look into the matter. Since then no positive steps have been taken. My main anxiety is-this is an important and ancitent institution and Government should come forward sponsor steps without giving scope for factionalism and prejudice should not prevail in the institution. It should be run properly.

Sri P. Ananda Gajapathi Raju:—The Committee which is appointed to oversee the activities of this institution consists of a number of eminent people and definitely if the hon Member has ony complaints In this regard, he can bring to our notice and we will take action.

Sri N. Indra Sena Reddy:–Is it a fact that this institution is getting aid of petro-dollars from Arub countries ?

Sri P. Ananda Gajapathi Raju:-This is not part of the question. He can put a separate question.

Mr. Speakar:—Question No. 54 is postponed at the request of the member.

Financial Irregularities in Agricultural Development Bank, Kanigiri.

55—

*415–(X)–Q.—Sarvasri M. Kasi Reddy (Kanigiri) and V. V. Narayana Reddy (Markapur):—Will the Minister for Agriculture and Co-operation be pleased to state;

(a) whether the financial irregularities committed in the primary Agriculture Development Bank, Kanigiri in Prakasam district, have been brought to the notice of the Government;

(b) whether any investigation has been conducted by the vigilence Department in this regard; and

(c) if so, the action taken ?

వ్యవసాయ, సహకార శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి):—(ఎ), (బి) కనిగిరి ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులోని సిబ్బంది లంచాలు తీసుకోవడంవంటి కొన్ని అవకతవకలగురించి ఒక తెలుగు దిన పత్రికలో వార్తలు వచ్చాయి. (18—5—1981, 27—5—81 తేదీలలో (ఈనాడు పత్రిక) వాటిని ఒంగోలు, జిల్లా కలెక్టరు ఒంగోలులోని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు ప్రాంతీయ అధికారి, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు దృష్టికి తీసుకురావడం జరిగింది. అయితే ఆ వార్తా పత్రికలో ఆర్థికపరమైన అవకతవకలున్నట్లు ప్రకటించలేదు.

ఒంగోలులోని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు ప్రాంతీయ అధికారి, హైదరాబాదులోని బ్యాంకు నిఘా విభాగము సీనియరు అధికారి దర్యాప్తు జరిపారు. దర్యాప్తు సమయంలో ముగ్గురు దరఖాస్తుదారులకు ఋణ మొత్తాలు అందకపోవడం వంటి కొన్ని ఆర్థికపరమైన అవకతవకలు కనుగొన్నారు.

(సి) హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు ఆర్థికపరమైన అవకతవకలకు బాధ్యులైన ఉద్యోగులపై కర్తవ్యచర్యలు ప్రారంభిస్తున్నది.

(శ్రీ) యం. కాశిరెడ్డి: — రైతులకు శర్మ అనే సూపర్వయిజరు యిచ్చిన రుణాలు ముట్టినవా? స్థళాలు, దారి బోరంబోకులు తనకా పెట్టి రుణాలు తీసుకున్నట్లు తెలుసువా? హైదరాబాదు నుండి సి. ఐ. డి. ఫ్రాంచి (విజిలెన్సు) వారు వచ్చి రాజపల్లి గ్రామముల రైతులకు యిచ్చిన రుణాల మీద దర్యాప్తు చేసిన విషయం వాస్తవమా? మరియు ఆ బ్యాంకు సెక్రటరీ తిరుపాల్ రెడ్డి, వెంకటేశ్వర ఎంటర్ ప్రైజెస్ అని బినామి కంపెనీ నడిపి దాని ద్వారా ఆయిల్ ఇంజన్లు యిచ్చినట్లు దొంగ రసీదులు యిచ్చి ఎంత డబ్బు స్వాహా చేసారు? అది డిటెక్ట్ చేసి ఆఫీసర్లు ఎవరైన రిపోర్టు చేశారా? దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? రెండుసార్లు ఆయిలు యింజన్లు ఒకరికే యిచ్చినట్లు కనుగొన్నారా? రెండుపాత్లు సబ్సిడి మహాలక్ష్మి యింజనీరింగు కంపెనికి యిచ్చినట్లు కనుగొన్నారా? దాని మీద సమాధానం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) కె. జానారెడ్డి:— ఈ బ్యాంకులో ఆర్థికపరమైనటువంటి అవకతవకలు జరిగి వీడుగురికి అప్పుదారులకు అప్పు యివ్వకుండానే అప్పు ఫోర్జరీ చేసినట్లుగా రుజువు అయిన సంగతి వాస్తవము. ఇది నిఘా విభాగం, మిగతా వారందరు

కలిసి చేయడం జరిగింది. దీనిలో కె. రామశర్మ సూపర్వయిజరు, రంగయ్య, అసిస్టెంటు మేనేజరు, వెంకటరెడ్డి యింజనీరింగు సూపర్వయిజర్ ఖలీల్ ఖాన్, పి. ఎస్. ఆర్., కె. తిరుపాల్ రెడ్డి, పిరందరు కూడ వివిధ రకాల వారి వారి పదవుల రీత్యా యిన్వాల్వ్ అయిన విషయం వాస్తవము. దాని మీద రామశర్మ అనే అసిస్టెంటు సూపర్వయిజర్ ను సస్పెండు చేయడం జరిగింది. తిరుపాల్ రెడ్డిని ట్రాన్స్ఫరు చేయడం జరిగింది. రంగయ్య, వెంకటరెడ్డి గారల మీద డిస్ ప్లినరీ యాక్షను కొరకు చార్జి పెట్టడం జరిగింది. ఇంకా ఎంక్వయిరీ జరుగుతున్నది. ఆ తరువాత మిగతా యాక్షను తీసుకోవడం జరుగుతుంది.

(శ్రీ ఎం. కాళిరెడ్డి:— భూముల ధరలు నిర్ణయించేటప్పుడు ప్రభుత్వము యొక్క విలువనుబట్టి నిర్ణయిస్తారా? లేకపోతే వ్యక్తుల విలువను బట్టి నిర్ణయిస్తారా ?

(శ్రీ కె. జానారెడ్డి:— బ్యాంకుకు కొన్ని పద్ధతులు వున్నవి. ఏ భూమికి ఏ ప్రాంతములో ఏ వ్యాల్యూ వుంది, ఏ రకమైనటువంటి పనికి ఎంత డబ్బు యివ్వాలనేది వుంది. దాని ప్రకారం చేస్తారు.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు:— ఆరుగురిని సస్పెండు చేశారా?

(శ్రీ కె. జానారెడ్డి:— సస్పెండు చేసింది ఒక రామశర్మ, సూపర్వయిజరును మాత్రమే.

Sri M. Venkaiah Naidu:— The Minister himself admitted that all the six people at various stages in view of their position misused their authority and they are responsible ఆయన స్పష్టంగా చెప్పారు. When such is the case what has prevented the Government from taking action against those people. ఎప్పుడు యాక్షను తీసుకుంటారు? అసెంబ్లీలో ప్రశ్న వచ్చినప్పుడైనా ఆ డిపార్టుమెంటువారు చూచి మంత్రిగారికి చెప్పవలసిందిపోయి శర్మగారిని మాత్రం సస్పెండు చేసి మిగతా వారిని వారి ధర్మకు వదిలిపెట్టడం అంటే ఎంతవరకు సమంజసము? ఇది ఎప్పుడు జరిగింది, ఎప్పుడు అభియోగం వచ్చింది, ఎప్పుడు విచారణ పూర్తిచేశారు, ఎప్పుడు శర్మ గారిని సస్పెండు చేశారు ?

(శ్రీ కె. జానారెడ్డి:— జరిగిన అవకతవకలలో వారి వారి పదవుల దృష్ట్యా ఎవరెవరికి ఎంత పాత్రధార్యం వుందో, ఎవరు ఎంతవరకు బాధ్యులు అనే దానిని బేరీజ్ వేసుకొని యిప్పటివరకు జరిగిన విచారణలో రామశర్మ అనే సూపర్వయిజరును సస్పెండు చేయడం జరిగింది. మిగతావారి మీద వారి వారి యిన్వాల్వ్ మెంటు ప్రకారం డిస్ ప్లినరీ యాక్షనుకు చార్జి పెట్టడం జరిగింది. ఇంకా ఎంక్వయిరీ కొనసాగుతున్నది, ఎవరి మీద ఎంతవరకు బాధ్యత వుందో దానినిబట్టి చర్య తీసుకోవడం జరుగుతుంది. 10-8-83 వాడు రామశర్మగారిని సస్పెండు చేయడం జరిగింది.

(శ్రీ) ఎం. వెంకయ్య నాయుడు :— అసలు దీని మీద ఎప్పుడు ఫిర్యాదు వచ్చింది ? మొదట దీనిమీద ఎప్పుడు ఫూర్తి అయింది ?

(శ్రీ) కె. జానారెడ్డి :— 15–5–1981, 27–5–1981 తేదీలలో దిన పత్రికలలో వచ్చిన వార్తను పురస్కరించుకొని అక్కడి ప్రాంతీయ అధికారి వీటి మీద విచారణ ప్రారంభించారు. తరువాత 10–8–1983 న శ్రీ రామశర్మను సస్పెండు చేయడం, కొంత మంది మీద డిసిప్లినరీ యాక్షను తీసుకోవడం, కొంత మందిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇంకా విచారణ పూర్తి కాలేదు. నేను ఈ ప్రశ్నను చూసిన వెంటనే ఫర్దర్ ఎంక్వయిరీ చేయాలని ఆదేశం ఇవ్వడం జరిగింది.

Sri M. Venkaiah Naidu:—All that is not well with your Headquarters i.e., Bank. 1981లో ఫిర్యాదు వస్తే–1983లో అసెంబ్లీలో ప్రశ్న వేసిన తరువాత సస్పెన్షన్ చేసే పరిస్థితి వచ్చిందని అంటే డిపార్టుమెంటు ఏ విధంగా పనిచేస్తున్నదో ఆలోచించండి. ఒక్క కనిగిరి వ్యవసాయాభివృద్ధి బ్యాంకులోనే కాదు ప్రతి వ్యవసాయాభివృద్ధి బ్యాంకులోను చాలా ఫిర్యాదులు వచ్చి ఉన్నాయి. నా నియోజకవర్గంలో సహా. అందుచేత తిరిగి తీసుకొని మొత్తం పెండింగులో ఉన్నటువంటి కేసులను రెవ్యూచేసి యాక్షను తీసుకొనడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) కె. జానారెడ్డి :— తప్పకుండా చేస్తాము.

(శ్రీ) వి. వి. నారాయణ రెడ్డి :— 1979 లో తుఫాను సంభవించినప్పుడు ఈ బ్యాంకు మొత్తాలు అధికంగా శాంక్షను చేయడం జరిగింది. బినామీ వ్యక్తుల పేర సబ్సిడీ తీసుకొనడానికి లోన్సు శాంక్షను చేసి తిరిగి లోను పోర్షను బ్యాంకుకు కట్టడం జరిగింది. ఇటువంటి బినామీ వ్యక్తుల పేర లోన్సు శాంక్షను చేయుటకు అప్పటి లోకల్ ఎమ్ ఎల్ ఏకు వారు డబ్బు ఇవ్వడం జరిగిందా? ఈ విధంగా విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(శ్రీ) కె. జానారెడ్డి:—అటువంటి విషయం ఏమీ ప్రభుత్వ దృష్టికి తీసికొని రాలేదు, గౌరవనీయ సభ్యులు ఇటువంటి విషయాలేమైనా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తే యాక్షను తీసుకుంటాను.

Sri V.V. Narayana Reddy:—Regarding benami loans sanctioned by the Banks to take the subsidy portion of the amount, the loan amount was paid to the Bank and the subsidy was eaten away by the President in collusion with the officials.

(శ్రీ) కె. నాగార్జునరెడ్డి (కంభం):—ఆ కాలంలో నాన్ ఆఫీషియల్సు లేరు, ఆఫీసర్సే ఉన్నారు. ఆ ఆఫీసర్సుమీద చర్య తీసుకోకుండా ఎమ్.ఎల్.ఏ తిన్నాడని చెప్పడం భావ్యం కాదు. ఇప్పటి ఈ తెలుగు దేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ అదే బ్యాంకులో ఒక ట్రాక్టరు లోను తీసుకున్నారు. అప్పుడు ఆ బ్యాంకులో ఎంత ఇచ్చి తీసుకున్నారో చెప్పమనండి.

(శ్రీ) వి.వి. నారాయణ రెడ్డి:—ఒంగోలు జిల్లాలో ఇది వాస్తవమని అందరికి తెలిసిన విషయమే. దీనిని గురించి ప్రభుత్వం దర్యాప్తు చేస్తే నిజం చేయటానికి చాలామంది ముందుకు వస్తారు.

(శ్రీ) కె. జానారెడ్డి —గౌరవనీయులైన సభ్యులు ఇది కటువంటి వాస్తవ విషయాలను, వివరాలు అప్పగించినట్లయితే ప్రత్యేకంగా దర్యాప్తు జరిపించటానికి ఏర్పాట్లు అందజేస్తే వెంటనే దర్యాప్తు జరిపించి న్యాయం కలుగ చేస్తామని మనవి చేస్తున్నాను.

Supply of Spurious and Substandard Drugs and Medicines by a Racket

56—

*353 Q.- Sri Vasantha Nageswara Rao (Nandigama)'--Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that a racket indulging in supplying of spurious and sub-standard drugs and medicines exists in the State, and

(b) if so, the steps taken by the Government to apprehend and punish the culprits,

ఆరోగ్య వైద్యశాఖ మంత్రి —(శ్రీ) ఎస్. రామముని రెడ్డి:— (ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ) వి. నాగేశ్వరరావు:—అధ్యక్షా, మంత్రిగారు ఇదంతా రామరాజ్యం అనుకొంటున్నందుకు విచారంగా ఉంది. కల్తీ లేదని అంటున్నారు. అసలు కల్తీ లేనిది ఎక్కడ? ఇటీవల గుంటూరులో కల్తీ మందులు పట్టుకొనడం జరిగింది. విజయవాడలోని కనకదుర్గమ్మ గుడిలోని వసుపుమ కాప్సూల్సులో పోసి అమ్మినట్లు విన్నాము. ఇవన్నీ మంత్రిగారి దృష్టికి రాకపోవచ్చును. మన నిఘా విభాగం వారు ఏమి చేస్తున్నారు? అసలు ఆంధ్రప్రదేశ్ లో సబ్ స్టాండర్డు మందులు ఇక్కడ తయారు చేసినవి కాని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవి కాని అమ్ముతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(శ్రీ) ఎస్. రామమునిరెడ్డి:—నకిలీ మరియు తక్కువ ప్రమాణం గల ఔషధములను, మందులను సరఫరా చేయుచున్న ముఠా ఒకటి రాష్ట్రములో నున్న విషయం వాస్తవమేనా అంటే తెలియదని చెప్పాను. నాణ్యతకం మందులు ఎక్కడెక్కడ అమ్ముతున్నాయో అక్కడ పట్టుకొంటున్నాము. 31-7-1983 వ నెల్లూరులో పెథిడిన్ ఇంజక్షను వైల్ దొరికింది, పట్టుకున్నాము. ఇన్వెస్టిగేషను జరుగుతున్నది, వారి మీద చర్యలు తీసుకొనడం జరుగుతున్నది అటువంటి కేసులు ఎన్ని పట్టుకున్నది చదివి వినిపించమంటే చదివి వినిపిస్తాను.

(శ్రీ) వి. నాగేశ్వరరావు:—జనవరి 83 తరువాత ఎన్ని కేసులు పట్టుకున్నారు? నకిలీ మందులు అమ్మితే రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన శిక్ష వేస్తుందనే భయం కలిగేటట్లు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్నదా? ఈ నకిలీ మందులు వాడడం వల్ల కాన్సర్ వచ్చే ప్రమాదం, చనిపోయే ప్రమాదం ఉంది.

(శ్రీ) ఎస్. రామమునిరెడ్డి :—1982-83 లో మాన్యుఫాక్చరింగు లైసెన్సులు 699 ఉన్నాయి. 2 లైసెన్సులు కాన్సిల్ చేసాము, కొన్ని లైసెన్సులు సస్పెండు చేయడం జరిగింది. లైసెన్సులు లేకుండా పర్మిసెస్‌లో మందులు అమ్ముతున్నందుకు 11,510 కేసులను పట్టుకొనడం జరిగింది. 887 లైసెన్సులను సస్పెండు చేయడం జరిగింది. 11 కేసులను ప్రాసిక్యూషను చేసాము.

(శ్రీ) వి. నాగేశ్వరరావు :—ఈ నకిలీ మందులు వాడడంవల్ల చనిపోయే ప్రమాదం ఉంది. నకిలీ మందులు తయారు చేసేవారిని, అమ్మేవారిని కఠినముగా శిక్షించడానికి చట్టంలో మార్పు తీసుకొని వచ్చే అవకాశం ఉందా? లైసెన్సులు కాన్సిల్ చేసాము, సస్పెండు చేసాము అంటే మరల తన అన్నగారి పేరుమీదో తమ్ముడి పేరుమీదో పాపు ఓపెన్ చేస్తాడు. దానివల్ల లాభం లేదు.

(శ్రీ) ఎస్. రామమునిరెడ్డి:— ఇప్పటికే శిక్షించే అధికారం డ్రగ్ కంట్రోలు యాక్టులో ఉంది.

(శ్రీ) ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) :— కొన్ని కేసులు పట్టుకొని పనిష్‌మెంటు ఇచ్చామని మంత్రిగారు అంటున్నారు. వారిలో ఎవరికైనా జైలు శిక్ష వేసారా? అటువంటి ప్రయత్నం ఏమైనా జరిగిందా?

9.00. a-m

(శ్రీ) ఎస్. రామమునిరెడ్డి :— అధ్యక్షా, ఈ మధ్య కాలంలో అటువంటిది ఏమీ జరగలేదు. ముఖ్యమంత్రి కంప్లీటుగా ఒక రేకట్ మాదిరి అన్నీ తయారు చేసినటువంటి ముఠా. అటువంటిది ఏమీ లేదు. వేరే ఇతర స్టేట్సునుంచి తీసుకు వచ్చి ఇక్కడ అమ్మటం జరుగుతోంది. నెల్లూరులో పట్టుకున్నది అటువంటిదే. 2 సంవత్సరాలు 3 సంవత్సరాలు శిక్షలు కూడా వేశాము. వివరాలు ఇవ్వమంటే ఇస్తాను.

(శ్రీ) బి. హెచ్. భూపతిరావు (పాలేరు) :—ఆరోగ్య శాఖ అంటే బలుపు; రక్షణ శాఖ తరువాత ఇది వస్తుంది. మంత్రిగారు గత అసెంబ్లీలో అన్నారు. అన్ని పత్రికలలో వచ్చింది. ఏమిటంటే మెడిసిన్స్ ప్రభుత్వమే కొని బి. హెచ్. ఎం. ఎస్. లకు సప్లయి చేస్తామని ఒక ప్రకటన చేశారు. దానిని రద్దు చేసుకున్నారా? లేక ఈ మధ్య స్టేటుమెంటు ఏమి వచ్చిందంటే డి. ఎం. ఓ. లు వచ్చి కొనుక్కుని తీసుకుపోతారని స్టేటుమెంటు రావడం జరిగింది. దీనివల్ల వచ్చే ప్రమాదం ఏమిటంటే కల్తీ మందులు అమ్మారా అమ్మలేదా అని కాదు ప్రాణాపాయమైన మందులు వస్తున్నాయి. స్టాండర్డు కలిగినటువంటి కంపెనీల దగ్గర కొనుగోలు చేయకుండా డి. ఎం. ఓ. లు స్టాండర్డు లేని కంపెనీలలో కొని పట్టుకుని పోయినందువల్ల ప్రజలకు సబ్ స్టాండరు మందులు సప్లయి చేయడం వల్ల రోగాలు రావడమే కాకుండా అనేక రకాల అపకతవకలకు దారితీస్తుంది. దీనికి మంత్రిగారు సమాధానం చెబుతారా?

(శ్రీ) ఎస్. రామమునిరెడ్డి :—అధ్యక్షా, మందులు మేము కొని పంపిస్తామని చెప్పలేదు. పర్చేజి డిసెంట్రలైజు చేస్తామని చెప్పాము. ఇందులో కొన్ని కంపెనీలు మంచి స్టాండర్డు అయిన కంపెనీలు సెలెక్ట్ చేసి అన్నిటికి

కూడా పర్చేజింగు అథారిటీకి లెటరు పంపించి వాటి ద్వారా పర్చేజి చేయమని కొన్ని కంపెనీలు సెలెక్టు చేసి లిస్టు పంపించడం జరిగింది. ఆ లిస్టు నుంచి పర్చేజి చేయమని చెప్పాము. రేపు నెలలో ఆ టెండరు ఫైనలైజు చేయడం జరుగుతుంది.

శ్రీ వి. హెచ్. భూపతిరావు:— నెల్లైనులో నాను వేర్కొన్నందు వల్ల ఖమ్మం జిల్లాలో వైరా దగ్గర ఒక డాక్టరు గారు దానిని ఎక్కిస్తే రోగి చచ్చిపోయాడు. స్టాండర్డు కంపెనీలు అంటే ఎన్ని కంపెనీల నుంచి కొంటున్నారు? దయచేసి ఇప్పుడు ఇవ్వకపోయినా మరొక సందర్భంలో అయినా శాసన సభ ముగిసే లోపల ఏయే కంపెనీల ద్వారా మందులు కొనుగోలు చేస్తున్నారు, లేక డి. ఎం. ఓ. ల ద్వారా కొనిపించే కంపెనీల పేర్లు ఏమిటి? చాల మంచి కంపెనీలు ఉన్నాయి. లీడర్లి, గ్లాక్సో, స్క్విబ్బు మొదలైన మంచి కంపెనీలు ఉన్నాయి. వీటిని వదిలిపెట్టి సబ్ స్టాండర్డు మందులు ఏవో కంపెనీల దగ్గర కొనడం చేసి ఇట్లా మందులు కొనుగోలు సక్రమంగా జరపకపోతే ఫైనాన్స్ మినిస్టరుగారు ఇచ్చిన డబ్బులు మన పర్యివేటు సబ్ స్టాండర్డు కంపెనీల వారి జేబులలోకి పోయి ప్రభుత్వం ఆశానుపాలు అయ్యే పర్మాదం ఉందని మనని చేస్తున్నాను.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:—స్టాండర్డు కంపెనీల దగ్గర కొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి (కర్నూలు):— పబ్లిక్ ఆస్పత్రులలో ఉన్నటువంటి మందులు ముఖ్యంగా ఆయా ఆస్పత్రులలో పని చేసే నర్సుల ద్వారా పర్యివేటు మెడికల్ షాపు చేరడం జరుగుతోంది. ఇది పబ్లిక్ దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:— అటువంటివి ఏమైనా స్పెసిఫిక్ కేసులు ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకు వస్తే చర్య తీసుకుంటాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి:—అది చాలా కామన్ పబ్లిక్ మెడికల్ కాలేజి దగ్గర పబ్లిక్ మెడికల్ షాపులలో ఆ మందులు దొరుకుతాయి.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:—అటువంటివి ఏమైనా రిపోర్టు ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం. కిషన్ రావు (సికింద్రాబాద్):—నకిలీ మందులుగాని కల్తీ మందులు గాని సబ్ స్టాండర్డు మందులు ఉన్నవి అన్నది సత్యమైన విషయం. అయితే మనకు ఉండే ఏక్టువల్ల ఇది కంటోర్లు చేయడం కష్టం. దీనికి క్లాస్ యూనిట్స్ అని పెట్టుకొని సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనే కార్యకర్తలు ఇటువంటివి పట్టుకొని వాటి మీద దావాలు వేస్తే ఎవరైన పేరులు దావాలు వేయ దల్చుకుంటే అంటే నకిలీ మందులు మొదలైన వాటి మీద దావాలు వేస్తే దానికి కోర్టు ఫీజు లేకుండా చేసి కల్తీ చేసిన వారికి పనిష్‌మెంటు ఇప్పించేట్లు ఉంటే బాగుంటుంది. ఇటువంటి యూనిట్స్ అమెరికాలో ఉన్నాయి. ఇటువంటివి ఏమైనా ఇక్కడ కూడా ప్రవేశపెట్టడానికి మన ప్రభుత్వం ఆలోచిస్తుందా?

(శ్రీ ఎస్. రామముని రెడ్డి:—గౌరవ సభ్యుల సూచనను ఆలోచిస్తాము.

(శ్రీ జలగం ప్రసాదరావు (సత్తుపల్లి):—మంత్రిగారు నెల్లూరు, కర్నూలు జిల్లాలలోనే చూస్తున్నారు. ఇంకా ఎక్కడా చూడడంలేదు. కొన్ని హాస్పటల్స్ డిసెంట్రిలైజ్ చేశాము అన్నారు. మందులు ఎక్కడ కొంటారు? డి.ఎం.ఓ లెవెలు కాకుండా ప్రతి హాస్పటలు లెవెలులో పెంపిణీ చేయాలి. మంత్రిగారు అన్ని జిల్లాల హాస్పటల్సు తనిఖి చేయాలి.

(శ్రీ ఎస్. రామముని రెడ్డి:—డిసెంట్రిలైజు చేసేది మొన్ననే చేశాము. స్టాండర్డ్ కంపెనీలతో మాట్లాడి తక్కువ రేట్లకు ఎగ్రిమెంట్లు చేసుకోవడం జరుగుతోంది. అన్ని జిల్లాలు చూస్తాము. సెషన్సు అయి పోయాక అన్ని జిల్లాలు పర్యటన చేస్తాము.

(శ్రీ ఎం.వి. కృష్ణారావు (ఇచ్చాపురం):— హాస్పటల్ మందులు బయట అమ్ముతున్నారు. దీని మీద ఏమి చర్య తీసుకున్నారు?

(శ్రీ ఎస్. రామముని రెడ్డి:— అటువంటిది ఏదైనా ప్రత్యేకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము.

(శ్రీ ఎ.జి. కృష్ణ:— మెడికల్ షాప్ నడపడానికి—మెట్రిక్యులేషన్ పాస్ అయి ఫార్మసి సర్టిఫికేట్, కాంపౌండర్ సర్టిఫికెట్ పాస్ అయిన తరువాత మందుల షాపు పెట్టుకుంటారు. వారిని పట్టుకుని మందులలో కల్తీ అయిందని అంటున్నారు. అట్లా కాకుండా ఆ మందులు తయారు చేసిన కంపెనీలనే పట్టుకుంటే బాగుంటుంది కదా?

(శ్రీ ఎస్. రామముని రెడ్డి:—మెడికల్ షాప్ వారిని పట్టుకుని శిక్షించడం ఎక్కడ జరుగుతుందంటే అలు ఆ మందులు ఎక్కడ నుంచి వారు కొన్నారో చెప్పనప్పుడు. వారు ఆ మందుల మాన్యుఫేక్చరరు పేరు చెబితే అతనినే పట్టుకోడానికి వీలుంటుంది.

(శ్రీ ఎ.జి. కృష్ణ:— ఎంతమందిని ఇంతవరకు జాన్యువరి నుంచి ఈ నాటి వరకు పట్టుకుని శిక్ష వేశారు.

(జవాబు లేదు.)

Sanction of Sri Ramsagar Hydro Electric Project

57—

*882—Q—Sri S. Santhosh Reddy (Armoor) :—Will the Minister for Finance be pleased to state :

(a) whether the Sriramsagar Hydro Electric Project has been sanctioned; and

(b) if so, when the work will be taken up?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ నాదెండ్ల భాస్కరరావు).-(ఎ) శ్రీ రాంసాగర్ (పోచంపాడు) జలవిద్యుత్ పథకానికి 1980 ఫిబ్రవరిలో కేంద్రవిద్యుత్ ఆకాధిర్ వర్గం సాంకేతికపరమైన మంజూరు ఇచ్చింది. ప్రణాళికా సంఘం ఆమోదానికై ఎదురు చూస్తున్నాము.

(బి) ఆర్థిక పెట్టుబడి విషయంలో ప్రణాళికా సంఘపు ఆమోదం అందిన వెంటనే ఈ ప్రాజెక్టు పనిని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ డి.కె.సమరసింహా రెడ్డి (గద్వాల్):—అధ్యక్షా, ఈనాడు రాష్ట్రములో ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ జనరేషను ఎకనామికల్‌గా ఉండాలని అంటే ఈ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్సు మీద ఎక్కువగా డిపెండు కావలసి వస్తోంది. ఆర్థికమునకు సంబంధించి మాకు ఏదో ఫెసిలిటీస్ వచ్చినప్పుడు తీసుకుంటాము అనే ధోరణిలో మంత్రి సమాధానం చెప్పారు. మరి అదే స్టాండర్డు మిగతా ప్రాజెక్టులకు కూడా అప్లయి చేస్తూ ఉన్నారా? ప్లానింగు కమిషను క్లియరెన్సు లేకుండానే ఆర్థిక సంబంధమైనటువంటి అనుమతులు కలుగకుండానే మిగతా ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందా లేదా? అదే విధంగా ఈ ప్రాజెక్టును కూడా చేపట్టడానికి మీకు ఎందుకు ఇబ్బంది కలుగుతున్నది?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు:— అధ్యక్షా, అలా వ్యత్యాసంగా ఒక ప్రాజెక్టుని కాదని ఇంకో ప్రాజెక్టుని చేపట్టడం జనవరి 9 వ తారీకునుంచి మాత్రం చేసినట్లు నాకు జ్ఞాపకం లేదు. కాని గౌరవసభ్యులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను, ఈ హైడ్రో ప్రాజెక్టులు పెన్న అహోబిలము అనంతపూరులో ఒక చిన్నది. అదే విధంగా మన నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద 60 మెగావాట్లు వచ్చేది ఒకటి వున్నది. అదే విధంగా మరి ఇక్కడ శ్రీరామ సాగరులో ఇది కూడా 27 మెగావాట్లు, మూడు యూనిట్సు. ఇది పెడితే కాగుంటుందని ప్రభుత్వం ఆలోచనలో వుంది. అయితే 6 వ ప్లానులో పెట్టని మాట వాస్తవమే. 7 వ ప్లానులో అయినా పెట్టాలని, ఇతర దేశాలనుంచి ఏదైనా వచ్చే సహాయం అందే చాన్సులో మనం కూడా పొందాలని కేంద్రానికి మేము ముఖ్యమంత్రిగారి ద్వారా ఫిబ్రవరిలోనూ జూన్‌లోనూ కూడా లెటర్సు వ్రాయించడం జరిగింది. దానికి వారు ఏమి సమాధానం చెప్పారు అంటే ఇది మొత్తం వచ్చే వెయిట్‌లో నుంచి ఆలోచన చేస్తాము గాని, ఫలానా ప్రాజెక్టు, శ్రీరామసాగరంలో ఉన్న ప్రాజెక్టు ఒక్కదానికే ఆలోచన చేయడం జరగదు. కనుక వచ్చేదానిని ఏ విధంగా సర్దుకుంటారు, ఆలోచన చేద్దాము అని మొన్న జూలైలో ఒక సమాధానం పంపినారు; వారు 28-7-1983న. కనుక ఈ విషయంలో అన్నీ కూడా పరిశీలనలో ఉన్నవి అని గౌరవసభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— ఇప్పుడు 27 మెగావాట్లు శక్తి కలిగిన ఈ మూడు యూనిట్లు నిర్మాణానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? దానిని రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వం ఎలా ఏ మోతాదులో భరించాలి, దానికి ఏమైనా ఆలోచన ఉందా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు:— ఇందులో కేంద్రప్రభుత్వానికి ఏమీ ఉండదు. పెద్ద మొత్తం కూడా ఏమీ కాదు. 18 కోట్ల 49 లక్షల రూపాయలు అని నాకు చూపించారు. అయితే దీనికి కావలసిన మోటార్లు మన బి.హెచ్.ఇ.ఎల్.లో సరి అయినవి వారికి డిజైనులు లేవన్నారు. ఎక్కడెక్కడ నుంచో తెప్పించాలి అని చెప్పి ఇతర డిజైను సెటప్పుని అడుగుతూ ఉన్నారు. అన్ని విషయాలు మరి డబ్బుని గురించి, మేము నిధులు కూడా చూసుకోవలసిన అవసరం ఉంటుంది కనుక ఇది ఆధారము చేసుకుని వెంటనే పాటించాలి అని ప్రభుత్వం యొక్క లక్ష్యము అయి ఉందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె.పి. రెడ్డయ్య (వుయ్యూరు) :—పెద్ద పెద్ద హైడ్రో స్టేషన్సు కాకుండా ఈ మధ్య జపాను గాని కొరియా గాని అటువంటి చోట్ల మిని హైడ్రో స్టేషన్సు అని ఒక కొత్త డిజైను వాళ్ళు తీసుకు వచ్చి ఆ మినీ స్టేషన్సుని వారు విజయవంతంగా నడుపుతున్నారు. మన ఈ ప్రణాళికా సంఘంలో ఈ ప్రభుత్వమే అటువంటి ఒక వంద మినీ స్టేషన్సు పెట్టడానికి అవకాశం ఉందని మన ఇంజనీర్సు రిపోర్టు తయారు చేసి ఉన్నారు. ఈ హైడ్రో స్టేషన్సు కొన్ని, ఎట్లాగు ఈ ప్లానింగు కమిషన్‌కి పంపినారు కనుక ఒకేసారి ఇప్పుడు టోటలుగా ఒక పోలసీ ఈ మినీ హైడ్రో స్టేషన్సుకి పర్మిషన్ తీసుకుని అంతా కూడా ఒక పెద్ద ప్రణాళికగా రాష్ట్రములో అమలు చేయడానికి ఈ ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన ఉన్నదా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు:—ఆలోచన ఉన్నా లేకపోయినా మంచి సలహా, అది పరిశీలన చేస్తామని చెప్పి ప్రభుత్వం తరపున గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.ఎం.జె. థామస్-చౌదరి (డిచ్‌పల్లి) :—ఈ ప్రొజెక్టు కంప్లీటు అయితే ఎన్ని గ్రామాలకు ఎన్ని జిల్లాలకు లాభదాయకం అవుతుంది? ఎంత ఎలక్ట్రిసిటీ జనరేటు అవుతుంది.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు:— 27 మెగావాట్లు వస్తుందని చెప్పి ఇప్పుడే గౌరవ సభ్యులకు మనవి చేశాను. అయితే దీని యొక్క ముఖ్యోద్దేశము ఏమిటంటే, ఇలాంటి చిన్న చిన్న యూనిట్లు పెట్టిన కారణం ఏమిటంటే, ఇప్పుడు ఆ జిల్లాలో, అంటే కరీంనగరు జిల్లాలో, ఇప్పుడు నాకు ఆఫీసర్లు చెప్పినది దగ్గర దగ్గర 70 వేల పంపు పెట్లకు మనము కరెంటు ఇస్తూ ఉన్నాము. కనుక వీటి అన్నిటికి పడి పోకుండా, ఎందుకంటే గ్రిడ్ లాస్టులో ఉండే వాళ్లకు సరి అయిన కరెంటు లేక మోటార్లు అన్ని కాలిపోతూ ఉంటాయి. అలాంటి దానికి ఇలాంటి వన్నీ ఉపయోగించుకుని ఇప్పుడు కనుక సర్దుకోగలిగితే చక్కగా మోటార్లు పని చేస్తాయి. మోటార్లు కాలిపోవు. రైతాంగానికి కంటిన్యుషన్ స్టాండర్డ్ సైజుడు ఎలక్ట్రిసిటీ వారికి దొరుకుతూ ఉంటుంది. మరి వాళ్ల పనులకు కూడా ఎలాంటి అంతరాయం జరగదు. దీనివల్ల ఆ విధంగా ఎక్కువ ఉపయోగ పడుతుంది. అందులో తెలంగాణాలో, నార్దరన్ తెలంగాణాలో ఇది ఎంతో ఉపయోగపడు

తుందని నాకు ఆఫీసర్లు చెప్పారు. వెంటనే దీనికి చర్యలు తీసుకోవలసిందని నేను ఆదేశాలు ఇవ్వడం జరుగుతూ ఉందని చెప్పి నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఇది నిజామాబాదులో దేనికనక దగ్గర దగ్గర నిజామాబాదుని అనుకుని ఉన్న దేనికనక నిజామాబాదుకి సప్లయి అవుతుంది అక్కడ రైతాంగానికి కూడా స్టాండర్డ్ వోల్టేజీ కరెంటు దొరకడానికి వీలుంటుంది ఆ గ్రిడ్‌లో లాస్టు ఉన్నవారికి అని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎం. కిషన్‌రావు (సికింద్రాబాద్) :—రైతులు అసలు కరెంటు లేక నానా ఇబ్బందులు పడుతున్న సంగతి మీకు తెలుసు. ఈ పరిస్థితిలో కనీసం రు. 11, 12 కోట్లు మాత్రమే అవుతుందని చెప్పాను. తరువాత ఇది ప్రణాళికలో చేర్చకుండా, లేకుంటే ఇంకా వీడో డబ్బు కావాలి వరల్డ్ బ్యాంకు నుంచి గాని ఇతర దేశాల నుంచి గాని అని ఆలోచించకుండా ఈ రు. 12 కోట్లను మన ప్రభుత్వానికి ఉందా?

(శ్రీ నాదెండ్ల భాస్కరరావు :—అధ్యక్షా, ఇప్పుడు ఉన్న ఒత్తిడిలో 13 కోట్ల 49 లక్షల రూపాయలు ఎక్కువ మొత్తమే. చాలా ప్రణాళికలు తీసుకున్నాము. అయినా ఏ విధంగా ఎంతవరకు మనం పెట్టి ప్రణాళికా సంఘం వారిని కూడా ఇదిగో ఇంత మొత్తాన్ని మేము ఇస్తున్నాము మీరు కూడా పర్మిషన్ ఇవ్వండి అని అడగడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరము లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Raids on Cinema Halls in Nizamabad Town

58—

*576—Q.—Sri M. J. Thomas Chowdary :—Will the Minister for Finance be pleased to state :

(a) the number of raids conducted by the Tax Officers on Cinema Hall at Nizamabad town;

(b) whether they have found any unstamped tickets; and

(c) if so, the action taken by the Government?

(శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— (ఎ) 1982—83 సంవత్సరంలో నిజామాబాదు పట్టణంలోని 10 టాకీసులను యథావిధిగా 289 సార్లు తనిఖీ చేశారు.

(బి) లేదండీ.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(శ్రీ) ఎస్. ఎమ్. జె. థామస్ చౌదరి :—దీనికి సినిమా హాల్సు మీద తనిఖీ చేయడానికి ఎంతమంది ఎంటర్ టైన్ మెంటు టాక్సు ఆఫీసర్సు ఉన్నారు? ఇప్పటివరకు ఏ విధంగా దాడులు చేశారు? వెనాలిటీలు ఏమైనా విధించారా? అది ఎంత డబ్బు? ఈ ముజైలు స్క్వాడ్సు నిజామాబాదు పట్టణంలో సినిమా హాల్సు పైన రెయిడ్సు చేసి వారి వద్ద ఏమైనా వెనాలిటీలు వసూలు చేశారా?

(శ్రీ) నాదెండ్ల భాస్కరరావు :—అధ్యక్షా, నార్మల్ గా కమర్షియల్ టాక్సు ఆఫీసర్సు, డిప్యూటీ కమర్షియల్ టాక్సు ఆఫీసర్సు, అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసర్సు ఆ ఏరియాలో ఉన్నవారు అంతా పోయి ఫ్రీక్వెంటుగా తనిఖీ చేస్తూ ఉంటారు. రెయిడ్సు కాదు. తనిఖీ చేస్తూ ఉంటారు. సక్రమంగా మనకు బిల్లులు వే చేస్తున్నారా లేదా అని. గతేడాది సంవత్సరం నిజామాబాదు పట్టణంలో పది సినిమాహాల్సు ఉన్న నిజామాబాదు పట్టణంలో 28 లక్షల రూపాయల పై చిలుకు వస్తే ఈ సంవత్సరం 32 లక్షల రూపాయలదాకా వచ్చాయి. ఈ తేడా వచ్చినప్పుడు ఒక సినిమా హాలు ఆయన నిర్వహకంలో ఈ సంవత్సరం తక్కువ చూపించినాడు. చూపించినపుడు, ఇది ఏమిటి, ఎందుకు జరుగుతూ ఉంది, అని ఆఫీసర్లు ఒక రోజున రెయిడు చేసినారు, చేసి తెలుసుకుంటే చాటుగా ఒక పుస్తకము పబ్లిక్ గా ఒక పుస్తకము వ్రాసే అవకాశాన్ని వినియోగించాడు అని తెలుసుకుని ఇంకో లక్షా 70 వేల రూపాయలు నీవు కట్టవలసింది నాలుగు నెలలకు అని చెప్పి ఆయనకు నోటీసు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఒక బుక్ దొరికింది.

(శ్రీ) జి. మల్లేష్ (ఆసిఫాబాదు) :—ప్రభుత్వానికి నకిలీ సీల్సు ఏమైనా వారి దగ్గర దొరికాయా?

(శ్రీ) నాదెండ్ల భాస్కరరావు :—నకిలీ సీల్సు ఏమీ దొరకలేదు. వేరే బుక్కులు పెట్టి అసలు బుక్కుకు ఆ బుక్కుకు తేడా వస్తే ఎందుకు వచ్చింది అని చెప్పి ఒక లక్షా 70 వేలు నాలుగు నెలలకు కట్టమని అతనికి నోటీసు ఇవ్వడం జరిగింది.

(శ్రీ) ఎం. గోపాలకృష్ణ (కాకినాడ) :—ఒకే టికెట్ను నలుగురు సినిమా యజమానులు వాడుతూ ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి ఏమైనా వచ్చినాయా? వస్తే ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

(శ్రీ) నాదెండ్ల భాస్కరరావు: —అలాంటివి అన్నీ కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చినాయి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతూ ఉంది. వచ్చినాయని సభ్యులు అడగవచ్చు. ఇతర రాష్ట్రాలలో తక్కువ హాల్సు మీద వచ్చే ఆదాయం కన్నా మన రాష్ట్రంలో హాల్సు ఎక్కువ ఉండి కూడా వచ్చేదాన్న ఎక్కువ ఉంటున్న దృష్ట్యా ఈ విషయంలో బందోబస్తు చేయడం జరిగింది. మనకు రాబడి పెరిగిందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఎం. ఓంకార్ :—ఈ మధ్యనే సేల్స్ టాక్స్ విషయంలో దీనితోపాటు వీడియో ఫిల్మ్ను అరికట్టే విషయంలో కేంద్రం కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వము ఈ విషయంలో ఏవయినా చర్యలు తీసుకోవడానికి

ఉద్దేశిస్తున్నదా ? నిజామాబాదు జిల్లాలో వీడియో థియేటర్లు ఎక్కువ అయినట్లు వార్తలు చూస్తున్నాము. దీనివల్ల రాష్ట్రానికి వచ్చే ఆదాయం పెద్దెత్తున దెబ్బతినే అవకాశముంది. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకోబోతున్నది ?

(శ్రీ) నాదెండ్ల భాస్కరరావు :—ఈ విషయంపై కొంత మంది రెప్రజెంటేషన్స్ యిచ్చారు. వాటిపై వాస్తవమేమిటో తెలుసుకొమ్మని ఆఫీసర్లను కోరినాము. లేదు నా బడ్జెటు ప్రసంగము జరుగుతుంది. ఆ ప్రసంగము సందర్భములో ఈ విషయాలన్నీ...

(శ్రీ) ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—ఫ్లయింగ్ రైడ్స్, స్క్వాడ్స్‌తో కాటు అసలు సిస్టంలోనే మార్పులు తెస్తే బాగుంటుంది. స్లాబ్ రేట్ స్ట్రక్చర్‌ను స్ట్రెంగైన్ చేయాలనే ఆలోచన వుందా ? వుంటే ఏమైనా ఆలోచన చేశారా ?

(శ్రీ) నాదెండ్ల భాస్కరరావు :—ప్రభుత్వ ఆలోచనలో వుంది. ఈ మధ్యనే స్లాబు రేట్స్‌ని ఎక్కువ చేయాలని కొందరు, వద్దని కొందరు చెప్పడం జరిగింది. ప్రభుత్వము పూర్తిగా పరిశీలించిన వెంటనే ఒక నిర్ణయం ప్రకటన చేస్తుంది.

Issue of Pattas To Homeless Poor At Sircilla

59—

683-Q.–Sarvasri N. Raghava Reddy (Nakrekal) M. Yerriah Reddy (Bhadrachalm) M.Omkar:—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Government alloted 10 acres of dilapidated tank bed at Sircilla in Karimnagar disirict in the year 1982 for 200 homeless poor weavers owing allegiance to CITU for house sites;

(b) whether it is also a fact that so far no patta certificates were issued nor plots were divided;

(c) if so, the reasons therefor;

(d) whether it is also a fact that 225 ineligible rich people were alloted house sites in the said tank bed; and

(e) if so, the reasons therefor?

రెవిన్యూశాఖమంత్రి (శ్రీ పి. మహేందర్‌నాథ్)

(ఎ) నేత పనివారితోపాటుగా వెనుకబడిన తరగతులవారికి 85.00 ఎకరాల విస్తీర్ణంగల భూమిని ఇల్ల స్థలాలకై కేటాయించడం జరిగింది మొత్తం మీద 1555 ఇళ్ల స్థలాల పట్టా జారీ కాగా, అందులో 990 పట్టాలు చేనేత పనివారికి జారీ చేయడం జరిగింది.

(బి) లేదండి. 1556 ఇళ్ల స్థలాలకు పట్టాలను జారీ చేశారు. పాట్ల సబ్ డివిజను పనికూడ పూర్తి అయింది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) 112 పట్టాలను అర్హత లేని వ్యక్తులకు జారీ అయినట్లు విచారణలో కనుగొనడం జరిగింది.

(ఇ) అక్రమంగా జారీ చేసిన పట్టాలను రద్దు చేయడంతో పాటు బాధ్యులైన అధికారులపై చర్య తీసుకొనడం జరుగుతున్నది.

శ్రీ ఎం. ఓంకార్ :— చాలా స్పష్టంగా వుందండి. 10 ఎకరాల స్థలాన్ని 200 మంది ఇండ్లులేని సి. ఐ. టి. యు. కు సంబంధించిన వేద నేత పనివారికి యిచ్చిన మాట వాస్తవమా? ఆ తరువాత వారికి ఇంతవరకు పట్టా సర్టిఫికెట్స్ యివ్వని మాట వాస్తవమేనా? అక్కడ రాజకీయ వివాదాలతో అంతా జరుగుచున్నది. ఈ ప్రశ్న సందర్భంగా నేను లెటరు కూడా వేశాను. అక్కడ ఆందోళన, సత్యాగ్రహము జరుగుచున్న మాట వాస్తవమా? ఇప్పటి వరకు ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకొన్నారు?

శ్రీ పి. మహేందర్‌నాథ్ :— కేటాయింపులు ఏ ప్రకారం అయితే జారి అయ్యాయో వెంటనే పట్టాలు కూడా 990 మంది చేనేత పనివారికి చేయడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— అక్కడే కీలకం వుంది. పట్టాలు ఎవరికి ఇచ్చారు? 225 మంది ధనికులకు యిచ్చారు. అది కూడా మాకంప్లయింట్ వల్ల తేలింది. పోయిన మంత్రిగారి హయాంలో జరిగింది. అర్హులైన 200 కుటుంబాల వేద నేత పనివారికి వారు సి. ఐ టి. యు. కు సంబంధించిన వారు; వారికి పూర్వం యిచ్చిన స్థలాలను యిచ్చి, పట్టాలు చేస్తారా?

శ్రీ పి. మహేందర్‌నాథ్ :—వారు నాకు పూర్తి వివరాలు ఇస్తే వెంటనే చర్యలు తీసుకొంటాను.

శ్రీ కె. నరసింహారెడ్డి (భువనగిరి) :— 200 బోగస్ పట్టాలున్నాయి. ఆస్తులున్నవారికే ఇండ్ల స్థలాలు యివ్వడం జరుగుచున్నది. ధనికులు డబ్బులు ఖర్చుచేసి ఇండ్ల స్థలాలు సంపాదించుకొంటున్నారు. ఏమీ లేనివాడికి ఇండ్ల స్థలం దొరకడం లేదు. ఇది అందరకు తెలుసు. ప్రతి తాలూకాలో ఇండ్ల స్థలాలు యివ్వడం జరుగుచున్నది. భువనగిరిలో కూడా జరుగుచున్నది. ఈ స్థలాలు వెనకబడిన కులాల ప్రాతిపదిక మీద ఇస్తున్నారా? లేక ఆర్థికపరమైన స్థోమతను బట్టి యిస్తున్నారా?

శ్రీ పి. మహేందర్‌నాథ్:— గౌరవ సభ్యులు చెప్పిన విషయం గురించి వారు నాకు స్పెసిఫిక్ విషయాన్ని అందజేస్తే చర్య తీసుకొంటాను.

(శ్రీ) కె. నరశింహారెడ్డి :— 225 మందికి అనర్హులైన వారికి పట్టాలు యిచ్చారని వారే అన్నారు. వారు ఏ విధంగా అనర్హులైనారు? ఆర్థిక స్థోమత అంటే ఎంత?

(శ్రీ) పి. మహేందర్‌నాథ్ :— 812 మంది అనర్హులని అనలేదు. వాళ్లలో 112 మంది అనర్హులని అన్నాను. మిగతావారు ఉద్యోగస్తులు, ఆదాయం వస్తున్న వాళ్ళున్నారు. బోగస్ సర్టిఫికెట్ అనేవి ఎంక్వయిరీలో తెలిసింది. అటువంటివారిపై చర్య తీసుకొంటున్నాము.

(శ్రీ) కె. నరసింహారెడ్డి :— అనర్హులైన వారు ఎవరు? ఏ విధంగా అనర్హులు? ఆర్థికపరమైన పరిస్థితిపై అనర్హులైతే, ఎంత ఆదాయం వున్నవారు అర్హులైతారు? దాని లిమిట్ ఏమిటి? కులాల ప్రాతిపదిక మీద యివ్వాలని నిర్ణయం ఏమైనా వుందా? ఆదాయం తక్కువ వున్న వారికి ఇస్తారా?

(శ్రీ) పి. మహేందర్‌నాథ్ :— ఆదాయ పరిమితి వుంది. నిర్ణయించిన ఆదాయం లోపల వున్నవారికి పట్టాలు యిస్తున్నాము.

(శ్రీ) కె. నరసింహారెడ్డి :— ఆ ఆదాయ పరిమితి ఎంత?

(శ్రీ) పి. మహేందర్‌నాథ్ :— ఇది అంతా సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు క్రింద జరుగుతుంది.

(శ్రీ) కె. నరశింహారెడ్డి :— ఇంత ఆదాయం వున్నవారికి యిస్తున్నామని తెలియజేస్తే అటువంటి వారినే దరఖాస్తులు పెట్టుకోమని మేము ప్రజలకు తెలియజేసేటందుకు వీలుంటుంది. కాబట్టి అది తెలియజేస్తారా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్:— ఆ వివరాలు కేబిల్ మీద పెట్టిస్తాను.

(శ్రీ) ఎం. ఓంకార్ :— నేను ఈ విషయంలో ఇదివరకే జనరల్‌గా చాలా రెప్రజెంటేషన్స్ యిచ్చాను. స్పెసిఫిక్ విషయం గురించి కాదు. కరీంనగర్, సిరిసిల్లాలో 220 మంది సి. ఐ. టి. యు. కార్మికుల గురించి చాలా రెప్రజెంటేషన్ వున్నాయి. వాటిని కావలెనని అణిచిపారేస్తూ వచ్చారు. ఆ రికార్డు అంతా మీ దగ్గర వుంది. మరల ప్రెష్ రెప్రజెంటేషన్ యివ్వాలని అంటే నేను అక్కడకు వెళ్ళాలి, తేవాలి. ఇదంతా శ్రమ ఏదుతుంది. నా లెటర్స్ 4-5 ప్రభుత్వము దగ్గర వున్నాయి.

(శ్రీ) పి. మహేందర్‌నాథ్ :— ఇంతవరకు వాకి సమాచారము తెలియలేదు. అందువల్ల ప్రత్యేకంగా వారు నాకు విషయాన్ని పంపిస్తే చూస్తాము.

Removing of K.Ms. And V.Ms by Appointing L.D. Clerks

60—

969-Q-Srivasri G. Muddukrishnama Naidu (Puttur) K.Nagarjuna Reddy, Dr. D.L. Ravindra Reddy (Mydukur) and Dr. Y.S. Rajasekhar Reddy (Pulivendla):— Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Government are contemplating to remove K.Ms. and V.Ms. as was done in Tamilnadu and Karnataka states and appoint L.D.C.s in their place; and

(b) if so, when and the reasons therefor?

(శ్రీ పి. మహేంధ్రనాథ్:— (ఎ) (బి) కర్ణాటక, తమిళనాడులలోని కొత్త గ్రామ వ్యవస్థను అధ్యయనం చేయడానికి ఒక రెవెన్యూ శాఖ అధికారిని డెప్యూటు చేయడం జరిగింది. ఆయన ఇటివలే తన నివేదికను సమర్పించారు. ఈ నివేదిక పరిశీలనలో వున్నది.

(శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:—నరశింహారావు కమిటి కర్నాటక తమిళనాడులలోని కొత్త గ్రామ వ్యవస్థను అధ్యయనం చేయడానికి వెళ్లి వచ్చిన తరువాత మంత్రి గారు ఏమి తేల్చారంటే కరణము, మునసబు పోస్టులు రద్దు చేస్తామని స్టేట్ మెంట్ యిచ్చారు. ఇపుడు అది లేదని అంటున్నారు. ఎందుకు లేదని అంటున్నారు?

(శ్రీ పి. మహేంద్రనాథ్: — నరశింహారావు గారు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లివచ్చి, అక్కడున్న గ్రామీణ వ్యవస్థ మీద ఒక నివేదికను ఇచ్చారు. ఆ నివేదిక ఇపుడే వచ్చింది. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది.

9-30 a.m.

(శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:—ఇంతకుముందు మంత్రిగారు యిచ్చిన ప్రెస్ స్టేటుమెంటు ప్రకారం కాకుండా యీ మునసబు, కరణముల పోస్టులు రద్దు చేయడం అనేది పరిశీలన చేస్తామంటున్నారు. నరసింహం కమిటీ వారు యిచ్చిన రిపోర్టు ప్రకారం గ్రామంలో యీ కరణాలను, మునసబులను రద్దు చేయమని ఉంది కదా? అటువంటి పరిస్థితులో యింకా ఆ వ్యవస్థ పరిశీలన విషయంలో పరిశీలన ఏమిటి?

మిస్టర్ స్పీకర్:—కమిటీ రిపోర్టు యిచ్చింది కాని దానిని యాక్సెప్ట్ చేయలేదు అది కన్సిడరేషన్‌లో ఉందని మంత్రిగారు అంటున్నారు.

(శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:—ఈ గ్రామ వ్యవస్థ అంతా కూడా యీ కరణాలు, మునసబుల చేతుల్లో నడుస్తోంది. వాటిని రద్దుచేస్తే గాని యీ గ్రామాలు బాగుపడవు.

(శ్రీ పి. మహేంద్రనాథ్:—అన్నివిషయాలు ప్రభుత్వం పరిశీలించిన తరువాత ఆ వ్యవస్థను తీసివేయాలా? లేక ఉంచాలా అనేది నిర్ణయం జరుగుతుంది.

(శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ళ):—అంతకుముందు బాహాటంగా పేపర్లలో వచ్చింది ఏమిటంటే యీ కరణాలు, మునసబు వ్యవస్థను తీసివేసి ఆ పని ఎల్.డి.సిల చేత చేయిస్తారని వచ్చింది. అది మంత్రిగారు యీ ఎసంబ్లీ అయిన తరువాత ఆర్డినెన్స్ ద్వారా చేస్తారా?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఈ ప్రశ్నలో అడిగింది ఏమిటంటే కర్నాటకలో, తమిళనాడులలో మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా యీ గ్రామీణ వ్యవస్థను మార్పు చేయబోతున్నారా అని అడిగారు. ఆ విషయంలో యింకా తమీ నిర్ణయం చేయలేదని నేను జవాబులో చెప్పాను.

(శ్రీ ఎస్. సిద్దారెడ్డి (మధిర) .—ప్రభుత్వం యీ గ్రామ వ్యవస్థను మార్చడం విషయంలో నిర్ణయం తీసుకునే ముందు యీ వ్యవస్థ మీద నరశింహం కమిటీవారు యిచ్చిన రిపోర్టు టేబుల్ మీద పెడితే దాని మీద గౌరవ సభ్యు లందరూ కూడా ఆలోచన చేయడానికి వీలుపడుతుంది కాబట్టి ఆ విధంగా చేస్తారా?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :—గౌరవ సభ్యులు యిచ్చిన మంచి సలహాను పరిశీలన చేస్తాను.

(శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):—ప్రశ్నలో అడిగినదానికి మంత్రి గారు ఆ విషయం ఏరైజ్ కాదని జవాబు చెప్పిన తరువాత మరల పరిశీలన చేస్తామని అంటున్నారు. రెంటికీ విరుద్ధంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ :—మొదటి ప్రశ్నకు జవాబుగా ప్రస్తుతానికి ఆలోచన లేదన్నారు.

(శ్రీ కె వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—పరిశీలనలో లేదని జవాబు చెప్పి తరువాత మంత్రిగారు నరశింహం కమిటీ రిపోర్టును పరిశీలించి నిర్ణయం తీసుకుంటామంటున్నారు. మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. తరువాత నరశింహం కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి వచ్చిన తరువాత దానిని యీ సభా సమక్షంలో ఉంచడంలో ఏమీ తప్పు లేదు. కాబట్టి దానిని టేబుల్‌పైన ఉంచాలి. ఎందుకంటే యిది పెద్ద కాంట్రోవర్షియల్ యిస్యూ. దాదాపు రాష్ట్రంలో ఉన్న విలేజెస్ అన్నిటికీ సంబంధించిన విషయం కాబట్టి కర్నాటకలోనూ, తమిళనాడులోనూ యీ వ్యవస్థ ఏ విధంగా పని చేస్తున్నదీ చూడటానికి లెజిస్లేటర్స్‌తో వేరే కమిటీ పరిశీలక బృందాన్ని ఆ రాష్ట్రాలకు పంపితే బాగుంటుంది. ఆ విషయం మంత్రిగారు పరిశీలన చేస్తారా ?

(శ్రీ కె. మహేంద్రనాథ్ :—ప్రస్తుతానికి ఆ రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దాని మీద ఒక నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవసభ్యులు చెప్పినది ఆలోచన చేస్తాను.

Short Notice Questions and Answers

Derecognition of Intermediate Certificates of Andhra Pradesh by Punjab University

60–A—

S.N.Q.No. 2580–H:—Sarvasri M. Venkaiah Naidu, M. Rama Krishna Rao, M. Omkar, N. Raghava Reddy, M. Yerraiah Naidu and Smt. Mallu Swarajyam :— Will the Minister for Education be pleased to state :

(a) Whether it is a fact that the Punjab University has cancelled recognition to the Intermediate Certificate of Andhra Pradesh;

(b) Whether it has come to the notice of the Government that many of the Andhra students who were given admission in that University were subsequently rejected admission on this account; and

(c) if so the steps taken by the Government?

Sri P. Anandagajapathi Raju :—

(a) No sir., the Punjab University re-equated the 12th Class examination under (10 2 3) scheme of all the States including that of Andhra Pradesh to the P.U.C. examination of Punjab University in May, 1980.

(b) The admission of 4 students of Andhra Pradesh of Engineering who were provisionally admitted in the Purjab Engineering College, Chandigarh was cancelled since the Intermediate Examination of Andhra Pradesh is not equivalent to the Pre-Engineering of the Punjab University which is the qualifying examination for admission to B.E. course.

(c) The Controller of Examinations of the Board of Intermediate Education has been duputed to Chandigarh to ascertain the reasons for the removel of the four students and to assist the Advocate engaged by the special Commissioner, New Delhi in the Writ Petition filed by the students against the decision of the Punjab University. The Writ Petition filed in the Punjab High Court has since been dismissed on the ground that the University is competent to equate or recognise any examination of other Boards/Universities to that of the examinations conducted by that University. Earlier the High Court of Punjab and Supreme Court also pronounced the same verdict in similar Writ Petitions filed by students of other States. However, the State Government are pursueing with the Ministry of Education Government of India and the Punjab Government for readmission of the four students on compassionate grounds.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: మన మంత్రిగారు యూనివర్సిటీలో విద్యార్థులను చేర్చుకోవడం విషయంలో చర్యలు తీసుకున్నందుకు సంతోషం. ఈ ఇంటర్ మీడియట్ బోర్డులు, పీ్ యూనివర్సిటీ కోర్సులు చదువుతున్న వారికి మొత్తం భారతదేశ విద్యాసంస్థలలో చదువుకునే అవకాశం వారి డిగ్రీలు ఆనర్ చేసే సాంప్రదాయం ఉంది. They are all equivalent and the Hon'ble

Minister should take necessary steps. అందువల్ల మంత్రిగారు పర్సనల్‌గా శ్రద్ధ తీసుకుని పంజాబ్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారిని కాంటాక్టు చేసి రిమూవ్ చేసిన విద్యార్థులను చేర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri P. Ananda Gajapathi Raju:— I will definitely do the same.

Sri M Omkar :— At what stage, our Government's request is and whether the Punjab University authorities have accepted our plea? How many students were removed and at what stage is our request?

Sri P. Ananda Gajapathi Raju:— 4 students were removed from the course and we are taking steps for their restoration.

Sri M. Omkar:— Already 3 months were over,

Sri P. Ananda Gajapathi Raju:—As soon as they were removed, we have filed in the Punjab and Hariyana High Courts and now the writ petitions were decided and we are taking up the matter with the Government.

శ్రీ ఎన్. ఇ దనేనా రెడ్డి:— ఎడ్యుకేషన్ మంత్రిగారు శ్రీరాములు కమిటీ రిపోర్టును టేబుల్ మీద పెడతామని అన్నారు. ఆ రిపోర్టు కాపీలు తక్కువగా ఉంటే ఒకటి రెండయినా సభా సమక్షంలో వెంటనే పెడితే మేము చూసుకుంటాము.

Sri P. Ananda Gajapathi Raju:—Mr. Speaker, Sir, as I mentioned, definetely, I will place it on the Table of the House.

Matters Under Rule 329

re : Admissions into Engineering and Polytechnic Colleges in the State.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఇంతకము దు ప్రభుత్వ హయాములో యీ విద్యార్థుల రిజల్టులు ఆలస్యంగా రావడం, ఎడ్మిషన్స్ ఆక్టోబరు, నవంబరులో జరగడం చూశాము. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఆ విధంగా జరుగుతోంది. మంత్రిగారు అచ్చు బుక్కులు సరైన కాలంలో అందిస్తామని, రిజల్టులు సరైన కాలంలో ప్రకటిస్తామని అన్నారు. మనము యివ్వుడు ఆగస్టు 20 వ తేదీన ఉన్నాము. ఎకడమిక్ యియర్ మామూలుగా జూన్ 15 నుంచి స్కూల్సుకు, జూలై నుంచి కాలేజీలకు ప్రారంభం అవుతుంది. కాని ఈ ఇంటర్ మీడియట్ రిజల్టులు వచ్చిన తరువాత కళాశాలలో, పాలిటెక్నిక్ ఇంజనీరింగు కాలేజీలలో ఎడ్మిషన్స్ జరుగుతాయి. రిజల్టులు రానందువల్ల అందులో విద్యార్థులు చేరడానికి ఎంట్రిన్స్ ఎగ్జామినేషన్స్‌కు కూర్చోవడానికి యిబ్బంది కలుగుతోంది. అంతేకాకుండా యీ ఎంట్రెన్సు ఎగ్జామినేషన్స్ కూడా లేటుగా కండక్ట్ చేయడానికి కారణం ఏమిటి ? ఒక నెల ఎడ్మిషన్స్‌కు

పైము చాటిపోయింది. రిజల్టు వచ్చిన తరువాత ఎడ్మిషన్స్ జరిగి క్లాసులు మొదలు పెట్టడానికి యింకో నెల రోజులు పడుతుంది. ఇంత జాప్యానికి కారణ మేమిటి ? పాత ప్రభుత్వం అడుగుజాడలలోనే, ఈ ప్రభుత్వం కూడా నడవ దలచుకుందా ? పాలిటెక్నిక్ కాలేజీలకు సంబంధించి నంత వరకూ, ఈ ఇబ్బంది లేదు. వాటిలో కూడా విపరీతమైన జాప్యం అయింది. విద్యార్థులు చాలా అందోళనగా ఉన్నారు. మరి మంత్రిగారు ఎప్పటిలోగా అడ్మిషన్స్ పూర్తి చేస్తారు ? ఈ జాప్యానికి గల కారణాలేమిటి ?

Sri P. Ananda Gajapathi Raju:–Sir,According to the Rules issued by the Government in pursuance of the Ordinance No. of 1983, the Common Entrance Examination for admission to the various Engineering Colleges in the State was conducted on 22-5-1983. The results of this examination were published on 6-8-1983. Based on the ranking assigned at this examination, admissions have already been completed to all the Univesity Engineering Colleges and the Regional Engineering College, Warangal by 4-9-1983. The representatives of all these Colleges met at a Common venue i e. Osmania University Engineering College, Hyderabad for conducting the interviews for finalising the admissions as stated above. The class-work for the first year students already commenced in some of these institutions. 2. The Convenor of the Common Entrance Examination Committee is the competent authority to call for applications for admission into B.E./B. Tech. Courses in the Private Engineering Colleges and to select candidates according to merit. Mere appearance at the Common Entrance Examimination does not entitle a condidate to be considered for admission automatically to any of the Engineering Colleges in the State, unless he/she (i) applies for admission to the Colleges concerned ; and (ii) satisfies all the admission requirements stipulated by the concerned University/Institution.

3. Some of the managements of the Private Engineering Colleges filed W. Ps against the Government. All these have since been dismissed. An advertisement has been issued by the Convenor calling for applications to the Private Engineering Colleges. The last date for receipt of applications has been fixed as 31-8-1983. The interviews for finalising the admissions are scheduled to be held during the 2nd and 3rd week of September, 1983.

4. It can thus be seen there is no question of failure on the part of the Government to issue specific instructions suggestions.

5. Regarding Polytechnics, the department of Technical Education has issued notifications for admission into various diploma coures in Polytechnics in the month of May, 1983 fixing the last date for

receipt of applications as 20-6-83. In the meanwhile the Government have issued orders that admissions into Polytechnics whether managed by Government or Private body for the year 1983-84 be made through District Level Selections Committees headed by the Joint Collectors of the concerned districts in order to have uniform academic programme for Government and Private Polytechnics for the year 1983-84. Some of the principals have represented that many parents and candidates have approached them for further extension of date in view of Government's decision to give 3 grace marks in S.S.C. and Intermediate Examination. Therefore, the last date was extended upto 30-7-1983.

6. In the meanwhile, Private managements of Polytechnics filed W. Ps. in the Andhra Pradesh High Court challenging the admission rules made under the Andhra Pradesh Educational Act, 1983. Honourable High Court in the order dated 23-9-1983 ordered that applications may be recieved by SelectionCommittee but the admissions shall not be finalised. Therefore the Selection Committees could not proceed further. However on obtaining Government Pleader's opinion on 19-8-1983, the convenors of District Level Selection Committee have been asked to chalk out the suitable admission programme for notifying first and second lists and waiting lists for admission in Government polytechnics which should be concluded by 19-9-1983 so that the regular class work should commence from 20-9-1983. It was also informed that the selection of candidates in Private Polytechnics will be taken up only after the decision of the Honourable High Court on W. Ps. filed by Private Managements.

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— మిగతా అన్ని కాలేజీలలో అడ్మిషన్ల విషయాలు మంత్రి గారు చెప్పారు. అట్లాగే పాలిటెక్నిక్స్‌కు కమిటీ వేశామన్నారు. దీనికి కూడా ఇంత అలస్యం ఎందుకు జరిగింది? ప్రయివేటు మానేజిమెంట్ కాలేజీలలో అడ్మిషన్స్ ఎప్పుడు జరుగుతాయి?

Sri P. Ananda Gajapathi Raju :—Sir, the matter has come before the Hon'ble High Court. The Hon'ble High Court in the order dated 23-6-1983 ordered that applications may be received by Selection Committee but the admissions shall not be finalised. That is the Court direction and we have to honour it.

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— కోర్టు నిర్ణయం ప్రకారం అప్లికేషన్స్ తీసుకున్నా. అడ్మిషన్స్ మొదలు పెట్టరాదన్నారు. కోర్టుకైనా విషయాన్ని బ్రీఫ్ చేసి, ఎవ్వరైనా అడ్వకేట్ జనరల్‌తో చెప్పించి, త్వరగా కేసు

డిస్‌పోస్ చేయ్యకపోతే కాగుంటుంది ప్రయివేటు అయినా, గవర్నమెంటు అయినా అడ్మిషన్స్ త్వరగా పూర్తి చేయాలి. మంత్రి గారు చర్య తీసుకోవాలి. Why should the students suffer ?

Sri P. Ananda Gajapathi Raju :— The Hon'ble Member's contention is that it should be finalised soon. We will look into that certainly.

Re; Prevalance of Jaundice due to water pollution in Vijayawada

(శ్రీ ఎం. ఓంకార్ :—ఇది చాలా సీరియస్ సమస్య. అన్ని పత్రికలల్లో వచ్చే వార్తలు చూడడమే కాకుండా, ఎంతో మంది ఈ వ్యాధికి గురైనారు. ఈ జబ్బు కారకు గురి అవుతున్న వారి సంఖ్య విస్తారంగా పెరిగిపోతోంది. దీనిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? అసలు ఈ వ్యాధి రావడానికి గల మూల కారణాలేమిటి? ప్రభుత్వం వివరణ ఇవ్వాలి.

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :—విజయవాడ పట్టణంలో 1988 ఏప్రియల్‌లో పచ్చ కామెర్ల కేసులు రిపోర్టయ్యాయి. 1988 జూలై 2 నుండి ఆగస్టు 6 వరకు ఈ వ్యాధి చాల ఎక్కువగా సోకింది. కామెర్ల వ్యాధిని ఇన్‌ఫెక్టివ్ హెపాటిటిస్ అంటారు. ప్రధానంగా కలుషితమైన నీటి ద్వారా వ్యాపించే క్రిముల వలన కాలేయానికి ఎచ్చే వ్యాధి ఇది. క్లోరైను వల్ల నశించవు. త్రాగే నీటిని వేడి చేయటం వలన నశిస్తాయి. 20 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయస్సు కల వారికి ప్రధానంగా ఈ వ్యాధి వస్తుంది. వారిలో 70 శాతం మంది మధ్యతరగతి, తక్కువ ఆదాయం గల కుటుంబాల నుండి వచ్చిన పురుషులు 2-4-1988 నుండి 18-8-1988 వరకు మొత్తం 385 కేసులు వచ్చాయి. ఈ కేసులన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సపొంది కోలుకొన్నారు.

2. పట్టణంలో ఈ అంటు వ్యాధిని నిరోధించటానికి ఈ క్రింది చర్యలు తీసుకున్నారు.

1. ప్రధాన వాటర్ వర్క్స్ వద్ద క్లోరిన్ కలపటం అధికం చేశారు. ప్రధాన వాటర్ వర్క్స్ వద్ద క్లోరిను కలపటంతో పాటు వంపిణీ ప్రారంభానికి ముందు వివిధ రిజర్వాయర్లలో బ్లీచింగ్ పౌడర్ కలుపుతున్నారు.

2. ప్రతి రోజు మంచి నీటి సరఫరా వ్యవస్థలో లీకులను కనిపెట్టి తక్షణమే సరిచేస్తున్నారు.

3. ప్రతివారం నీటి నమూనాలను క్రిమివిశ్లేషణకు పంపుతున్నారు. ప్రతి రోజు పంపిణి వ్యవస్థలో 50-60 పాయింట్ల వద్ద మిగిలి వున్న క్లోరిన్‌ను నిర్ధారించేందుకు నీటిని పరీక్షించి క్లోరిన్ సంతృప్తికరంగా ఉన్నట్లు కనుగొన్నారు.

4. ఆదనపు కూలీలను పెట్టి భూగర్భ మురుగు పారుదల విధానంలో గల అడ్డంకులను కనుగొన్న వెంటనే సరి చేస్తున్నారు.

5. మార్కెట్లలోను, చెత్త పోసే చోట్ల, చెత్త కుండీలు మున్నగు వాట దగ్గర నువాస్ పైచెయిట్లు ఉపయోగిస్తూ క్రిమి సంహారక ఔషధాలను స్ప్రే చేస్తూ ఈగల నివారణ చర్యలు చేపట్టినన్నారు.

6. శానిటరీ ఇనస్పెక్టర్లు ఆహారం విక్రయించే కేంద్రాలను పారిశుద్ధ్యపు ఏర్పాట్లను ప్రతి రోజు పరీక్షించి పరిశుభ్రతను మెరుగు పరచటానికి చర్య తీసి కొంటున్నారు.

7. హోటలు యజమానులందరు కాచి చల్లార్చిన నీటిని సరఫరా చేయాలని, ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా దుమ్ము పడకుండా చూడాలని ఆదేశించడమైంది.

8. నగర సాధారణ పరిశుభ్రతను మెరుగు పరచటానికి చర్యలు తీసుకున్నారు.

9. (ఎ) కామెర్లు ఎలా వ్యాపించేది, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ప్రజలకు తెలియజెప్పే ప్రచారం కొనసాగుతున్నది.

(బి) కర పత్రాలు ముద్రింప జేసి ప్రజలకు పంచి పెడుతున్నారు.

(సి) ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి స్థానిక రేడియో ద్వారా ప్రతిరోజు ప్రకటనలు చేస్తున్నారు.

10. కొత్త కేసులను కనిపెట్టడానికి ఏర్పాట్లు త్వరితరం చేశారు.

11. కామెర్ల కేసుల చికిత్సకు ఈ క్రింది చోట్ల ఏర్పాట్లు చేశారు:-

(ఎ) ప్రభుత్వ ఆసుపత్రి, ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి, కార్పొరేషను వైద్యశాలలు.

(బి) కామెర్ల కేసులను చికిత్స చేయటానికి ఆయుర్వేద క్లినికులు నిర్వహిస్తున్నారు, జాండిస్ వ్యాధికి మందు అనేది లేదు కనుక దీనికి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా నివారించే ప్రయత్నం సాగిస్తున్నాం. ఆయుర్వేద మందులు ఎక్కువగా వాడుతున్నారు కనుక వాటిని కూడా ఎక్కువగా సప్లయి చేయాలని అధికారులను ఆదేశించడమైనది.

శ్రీ ఎం. ఓంకార్ :— రెండు మూడు విషయాలున్నాయి. సంఖ్య చాలా తీవ్రమైన స్థాయిలో ఉంది. వారు చెప్పిన దానికంటె ఎక్కువగా ఉంది. వారి వద్ద ఉన్న సమాచారం ఇచ్చారు అనుకోండి. అదుపులోనికి వచ్చింది అంటున్నారు కాని ఇంకా రాలేదు. ఇంకా పెరుగుతోంది. విజయవాడ పట్టణం మురికి కూపంగా తయారైనది. పట్టణ పారిశుధ్యం విషయం నిరక్షణం

చేయబడుతోంది. మొదటి నుంచి కొంచెం జాగ్రత్తగా ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదు. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటున్నారు. ఇంత నిర్లక్ష్యానికి కారకులైనవారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోకపోతే ఇంతకంటె తీవ్రమైన పరిణామాలు భవిష్యత్తులో సంభవించనున్నాయి. నాటు మందులు కూడా దీనికి వాడవలసి ఉంటుంది. పసరులు వంటివి వాడుతూంటారు. అలోపతీ వైద్యం ప్రకారం అవి సరైనవి అవునో కాదో కాని ఆచరణలో సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఆయుర్వేద మందులు, హోమియో మందులు, గ్రామాలలో వాడే నాటు మందులు దీనికి ఎక్కువగా ఇవ్వవలసి ఉంటుంది. ఈ వ్యాధి పేదవారికి ఎక్కువగా సోకుతోంది. వారి ఆర్థిక స్థితి హీనమైనది. వారు ఖర్చులు భరించలేరు. ఈ వ్యాధి సోకిన పేదవారికి ప్రభుత్వం ప్రత్యేకంగా మెడికల్ ఏడ్ క్రింద ఏమి సహాయం ఇవ్వబోతున్నారు? ఇందుకు ప్రభుత్వం ముందుకు వస్తే మంచిది.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :— మూడు వందల మందికి ఎటాక్ అయినట్లు చెబుతున్నారు. వాడవాడకు చాలా మందికి సోకింది. వైద్యం శీఘ్రం చేయాలి. అలోపతీ వైద్యంలో నెల రోజులు పేషెంటుగా పడుకోబెట్టినా పూర్తిగా తగ్గదు. నా కొడుక్కు ఎటాక్ అయితే పసరు వేయిస్తూ వచ్చాను. ఆ వైద్యం ఏమో పరిశోధించి వాడవాడలా ఉపయోగించేటట్లు చూడాలి. ఆయుర్వేద హాస్పటల్సు పెట్టాలి. అప్పుడు కంట్రోలు అవుతుంది. మొత్తం రాష్ట్రంలో విజయవాడ అపరిశుభ్రతకు పేరు. ఎంతెంత లిడ్డిగు కట్టిన వారి ఇంటి ముందైనా పందులు దొర్లుతూంటాయి. పట్టణ పారిశుధ్యం విషయంలో దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. ఈ వ్యాధి నీటి ద్వారా వచ్చింది అనుకుంటున్నారు. నీటి విషయంలో విజయవాడ పురపాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యం చేయడానికి కారణం విచారించి పొరపాట్లు చేసిన వారిని బైటపెట్టి తగిన విధంగా విచారణ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామముని రెడ్డి:—ప్రభుత్వ హాస్పటల్సులో రికార్డు అయిన కేసులే నేను చెప్పాను. ప్రయివేటు వైద్యం పొందిన వారు, హోమియో, ఆయుర్వేద హాస్పటల్సులో చికిత్స పొందిన వారి వివరాలు లేవు. వ్యాధి తీవ్రంగానే ఉంది. ఆయుర్వేదం, హోమియో మందులు సప్లయి చేయాలని డిపార్టుమెంటు వారిని కోరాము. మిగతా వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— పేదవారికి మెడికల్ ఏడ్ విషయం—

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— ఇప్పటి వరకు అటువంటిది ప్రత్యేకంగా ఆలోచించలేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— అది చాలా అవసరం. అంటు వ్యాధులు అదనంగా మందులు, ఆహారం తీసుకోవలసి ఉంటుంది. పేదవారు భరించలేరు. ఈ వ్యాధి సోకిన పేదవారికి ప్రత్యేకంగా సహాయం ఏమైనా చేస్తారా?

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— ఆలోచిస్తాం.

ANNOUNCEMENT

re: Request of the Member of the Rajyasabha for a Certified copy of the Resolution of the House Refered to privileges Committee. 10-00 a.m.

Mr. Speaker:-I am to announce to the House that Sri B. Satyanarayana Reddy, Member of the Rajya Sabha has requested for a certified copy of the house resolution regarding abolition of Andhra Pradesh Legislative Council which was passed by Andhra Pradesh Legislative Assembly on 24th March, 1983. If any copy of paper or document pertaining to the House is to be given, the House has to permit on the recommendation of the Privileges Committee. I am therefore referring this matter to the Committee on privileges,

CALLING ATTENTION MATIERS

re : Damage to the Crops and Plantations in Coastal Area

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా,

ఈ నెల మొదటి వారంలో పడిన భారీ వర్షాల మూలంగా గోదావరి నదికి వరదలు వచ్చి రాష్ట్రంలోని పెక్కు జిల్లాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించింది ఏలేరు నదీ వరదల నీటితో తూర్పు గోదావరి జిల్లాలోని 55 వేల హెక్టార్ల వ్యవసాయ భూమి. ఎర్రకాల్వ వరద నీటితో పశ్చిమ గోదావరి జిల్లాలోని 85 వేల హెక్టార్ల వ్యవసాయ భూములు ముంపుకు గురిఅయ్యాయి. ఈ ముంపు ఒక రోజు నుండి పదిరోజుల వరకు కొనసాగింది. వీకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల, గోదావరికి వరదలు రావడం మూలంగా చాలా ప్రాంతాలలో ఎక్కువగా నీరు నిలిచి పోవడంతోపాటు మురుగు పారుదలకు అడ్డంకి ఏర్పడి పరిస్థితి విషమించింది. మురుగు నీరు నిలిచి పోవడంతోపాటు గోదావరిలోకి పోయే పెద్ద మురుగు నీటి కాల్వల నీరు గోదావరికి వచ్చిన వరదల మూలంగా పోయేవీలులేక పైకితన్ని ఈ పరిస్థితిని ఇంకా దిగజార్చివేసింది. గుంటూరు, కృష్ణా జిల్లాలలో కొద్ది ప్రాంతాలు ముంపుకు గురిఅయ్యాయి. విక్కివోలు, చేకి, తుల్వా బాగ మురుగు కాల్వలు ముఖ్యంగా బాగా దెబ్బ తినడంతో ఆ చుట్టు పట్ల ప్రాంతాలు జలమయ్యాయి. పైరుకు బాగా నష్టం వాటిల్లింది. 80 నుండి 60 రోజుల వరికి ముఖ్యంగా దెబ్బతగిలింది. ఈ ప్రాంతాలలో పర్వే జరిపిన మూరుజేరు వరి పరిశోధనా కేంద్రం లోని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రజ్ఞులు స్వర్ణ (యం టి యు 7092) రకం పైరుకు 10 రోజుల లోపల నీరు తగ్గిపోతే 80 శాతం మేర పంట ప్రతుకు తుందని భావిస్తున్నారు. పంటలకు యూ రూపంలో నత్రజని ఎరువులు వేసి మొక్కలను సజీవంగా వుండేటట్లు చెయ వచ్చునని అభిప్రాయ పడుతున్నారు. తూర్పుగోదావరి డెల్టా ప్రాంతంలో ఈ ముంపు కొద్ది ఎక్కువ కాలం

వున్నప్పటికీ వరినాట్లు ఆలస్యమై పంట వయస్సు తక్కువగా ఉండి సాగు చేయు దశ పూర్తి కానందున ఈ నష్టం చాలా వరకు తగ్గించవచ్చునని భావిస్తున్నారు. అయితే, నీరు తగ్గకుండా పైరు పదిరోజుల కన్నా ఎక్కువ కాలం నీటిలోనే వుంటే మొత్తంపైరు పాడుకావచ్చు. అప్పుడు తిరిగి నాట్లు వేయవలసి వుంటుంది. గోదావరి నీటి మట్టం తగ్గుముఖం పట్టినందున పరిస్థితి మెరుగై ముందుగా ముంపుకు గురియైన గ్రామాలకు ఇప్పుడు వెళ్లడానికి వీలుపడుతున్నది. జిల్లాలకు పంపబడిన సీనియరు అధికార్లు గండ్లు పడిన ప్రాంతాలలో గండ్లను పూడ్చి అవసరమైన మరమత్తులు చేయవలసిందిగా అక్కడి కక్కడే ఆదేశాలిచ్చారు. ఆదనంగా ఎరువులు వేస్తే పైరు సజీవంగా వుండగలదని భావించిన ప్రాంతాలను నిర్ణయిస్తున్నారు. నిర్దిష్టమైన సమాచారం అందిన మీదట ఎరువులు సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఈ విషయంలో వ్యవసాయ శాఖ ముందు చర్యలు తీసుకొంటున్నది.

నిధుల కొరత మూలంగా ఈ దశలో మురుగు కాల్వలలోని అడ్డంకులను తొలగించడానికి అవసరమైన అన్ని పనులను చేపట్టడానికీ వీలుపడదని కూడా తెలియజేయవలసిన అవసరం ఎంతైనా వుంది. నిధులు సమకూర్చుకొని పనులు మొదలు పెట్టేందుకు మరి కొంత వ్యవధి పట్టవచ్చు.

(శ్రీ ఎం. ఓంకార్ :—శాశ్వత పరిష్కార మార్గంగా నిధులు సమకూర్చుకొని మురుగు కాల్వల మరమ్మత్తులు, వరదలు రాకుండా నిరోధించే ఏర్పాటులు చేస్తున్నారు, మంచిదే. కాని తక్షణం చేయవలసినవి వున్నాయి. వారి లెక్కల ప్రకారం రెండున్నర లక్షల ఎకరాలలో పైరు దెబ్బతిన్నది. మాకు వచ్చిన అంచనాల ప్రకారం మూడు నాలుగున్నర, అయిదు లక్షల ఎకరాలలో నష్టం జరిగింది. కొన్నిచోట్ల తిరిగి నాట్లు వేసుకోవలసివుంది. నాట్లు పెట్టిన చోట్ల సత్వరమే వంటి రసాయనిక ఎరువులు వేయవలసివుంది. ఈ రెంటికి కూడా అదనంగా పెట్టుబడి కావలసివుంది కనుక రైతులకు వెంటనే ఋణ సహాయం చేస్తారా ? ఇప్పటికి ఏమి ఏర్పాట్లు చేశారు ?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :—రైతులను ఆదుకోటానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నది. దీని విషయంలో ముఖ్యమంత్రిగారు సభకు వివరంగా తెలియచేశారు. వరదలపై 26 వ తేది జరిగే చర్చలో సభ్యులు చేసే సూచనలను దృష్టిలో పెట్టుకుని వివరాలు అందచేస్తాను.

(శ్రీ ఎం. ఓంకార్ :—ఆహాడు రాష్ట్రవ్యాపితంగా వున్న పరిస్థితిపై చర్చ జరగవచ్చు? కాని ఇప్పుడు వెంటనే వారు పనులకు ఉపక్రమించాలంటే ప్రభుత్వం వారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

(శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, మొన్ననే వివరంగా చెప్పాను. ఎరువులవ, ఏలేరు, గోదావరి వరదల వల్ల పంటలు ఎంత దెబ్బతిన్నాయో చెప్పాను. 80 వర్నంటు పంట వచ్చే విధానం కన్పిస్తున్నది. వాటికి ప్రత్యేకంగా

ఎరువులు సప్లయి చేసి రైతులకు పంట లభించడానికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఎరువులు సప్లయి చేయాలని చెప్పాము. ఐ. ఎమ్. ఎస్. లోన్స్ వారికి అదనంగా ఏర్పాటు చేయవలసిందని చెప్పాము సన్నకారు రైతులకు 25 వర్సెంటు నుండి 33 పర్సెంటు వరకూ సబ్సిడీ చేర్చి లోన్ ఇచ్చి సహాయపడాలని నిర్ణయించాము. కొన్నిచోట్ల ఇసుక మేలు వేటు పూర్తిగా పంట పోయిన చోట వెంటనే పంట పండించడం సాధ్యం కాదు. ముందుగా ఆ ఇసుక పూడికను తీసివేయాలి. మొన్నటి వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో కనీసం గతి పంట అయినా వేసుకోటానికి అవకాశం వుంటుందేమో పరిశీలిస్తున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా, ఐ. ఎస్. ఎస్. లోన్స్, లాంగ్ స్టాండిగ్ లోన్స్ అందరకూ ఇవ్వటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వరదలకు గురి అయి పంట కోల్పోయిన వారికి ప్రభుత్వ పరంగా సహాయం అందించటానికి కృషి జరుగుతుందని మనవిచేస్తున్నాను.

re: Implementation of mid day–meals programme

Minister for Education (Sri P. Ananda Gajapathi Raju) Government in their effort to streamline the Mid Day Meals Programme has introduced certain modifications in the implementation and coverage aspects. Leaders of Political Parties were also consulted in this matter. The first, i e , implementation was modified to relieve the Teachers of the additional burden of Supervising the Programme as several complaints were received that the teachers are wasting their time on this Programme. The coverage was restricted to avoid wastage and prevent malpractices and not to extend the Programme to that Section of people which does not need it.

The modifications include that children of Scheduled Caste, Scheduled Tribe, Backward Classes and children of parents whose income does not exceed Rs.3,000/-per annum have been made eligible to participate in this programme. To relieve the burden on the teachers the local functionaries like the Sarpanchas, Mahilamandals, Voluntary Organisations, Parents' Committees etc., were advised to take up this Programme. Collectors were also asked to implement the Programme as per the local convenience and facilities available. Government would however like to review the Programme duly taking into consideration the suggestions that would come up as a result of its implementation from the beginning of this academic year.

Sri M. Omkar: No doubt the opposition party leaders were also consulted, but their advises have not been taken into consideration by the Government. They have taken their own decisions. In our meeting we have warned against the discriminative tendency between

the haves and havenots. At this stage the children are saying that some people are eating and some people are deprived of such facility. This will certainly create undesirable consequences. It is not good. Many scientists have already pronounced that such discrimination either class, group or any other type at that level will lead to devastating effects. That is one point. According to our tnformation such bad effects are already appearing and it may lead to some undesirable consequences in future. Now the Sarpanches in many villages have been expressing their unwillingness to under take this programme. Many samithis have passed resolutions. Some Zilla Parishads have passed this resolution. So, arrangements made for supply of mid-day meals to the children is very defective and unorganised and it is not reaching to the needy students and it is also not being implemented properly. So in view of these things what steps the Government is going to take Firstly, this discrimination should be stopped immediately and secondly araringements should be such that it should be utilised properly.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—అప్పొజిషన్ పార్టీలవారిని పిలిచారు. ఆ రోజు మంత్రిగారు రాలేదు. ప్రతిపక్షనాయకులను పిలిచినప్పుడు వారితో అది తీసివేస్తున్నామని కాని, లేదా ఈ విధమైన మార్పులు చేయబోతున్నామని కాని మాకు చెప్పలేదు. మమ్మల్ని సలహా అడిగారు, మేము సలహాలు ఇచ్చాము, కొంతమంది దీనినుండి టీచర్సును రిలీవ్ చేయాలి, సాంబార్ రైస్ ఇవ్వండి, బన్ పాలు తీసేయండి చెకింగ్ పెట్టండి. ఆజిస్లేటర్స్‌తో కమిటి వేయండి అని సలహా ఇస్తే జైపాల్ రెడ్డిగారు వంటి వారు ఎందుకు మిడే మీల్స్‌కు డబ్బు వేస్టు చేయడం, స్కూలక్ పిల్ల ఇవ్వండి, స్కూల్ బిల్డింగ్‌కి కట్టండి అని వారికి తోచిన సలహాలు వారు ఇచ్చారు. దీనిని తీసివేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నట్లు కన్పించడం లేదు, పోని సక్రమంగా నడిపించాలనే ఆలోచన కూడా వున్నట్లు కన్పించడం లేదు, ఈ రోజు దీని గురించి ఖర్చు చేస్తున్న డబ్బు సక్రమంగా ఉపయోగం కావడం లేదు. సగం కేంద్రాలలో ఈ స్కీమును ఎవరు అమలు చేయాలనే కన్ఫ్యూజన్‌లోనే వున్నారు: పర్‌పంచ్ నాది కాదంటున్నాడు. టీచర్ నాది కాదు అంటున్నాడు కలెక్టర్లు బి. డి. వొ ల ద్వారా సరుకులు సప్లయి చేయిస్తూ ఈ మిడ్ డే మీల్స్ పథకం సక్రమంగా అమలు జరుగుతున్నది అని అనుకుంటున్నారు.

మధ్యాహ్న భోజన పథకము సక్రమంగా నడవాలని తద్వారా అడ్మిషన్సు పెరుగాలనేది మా వుద్దేశం. పని వ్యాదయాలలో కుల విచక్షణ రావడం మంచిది కాదని ముఖ్య మంత్రిగారి సమక్షములోనే చెప్పడం జరిగింది. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్సులో జరగడం లేదు. గ్రామాల్లో ఘర్షణలు జరుగుతున్నాయి.

మిస్ యూస్ అవుతున్నది. వారు పెట్టే కూడు బాగా లేదు, బియ్యం క్వాలిటి బాగా లేదు, మీకు చూపించాను. వీటి అన్నింటి దృష్ట్యా కేబినెటు స్థాయిలో పునరాలోచించే దానికి గట్టి ఆలోచన చేస్తారా? ఎవరి వద్ద సరుకు వుండాలి? వంట ఎవరు చేయాలి? వంట చేసిన వారికి యింత వరకు జీతాలు ముట్ట లేదు. దానిని ఏ హెడ్ క్రింద ఖర్చు పెట్టుమన్నారు.

Sri S. Jaipal Reddy:—I did not table notice but I make one submission. This is admitted. I have not tabled the notice; this is a matter over which all the members of the House are exercised. I would like to appeal to the Speaker to spare some specific time for discussion on this question, because the details of the programme are amazing that justice cannot be done under this rule.

Mr. Speaker:—We meet in the Business Advisory Committee and decide

Sri M. Omkar:—As Mr. Jaipal Reddy suggested some time may be allotted for this.

శ్రీమతి మల్లు స్వరాజ్యం:—అధ్యక్షా, ఈ కార్యక్రమం గ్రామాల్లో సక్రమంగా జరగడం లేదు. వారు నిర్వహించడం కూడ చాలా భారంగా వుంది. అందులో ఎవరు నిర్వహించాలనేది సమస్య. కలక్టరుగారు ఒక ఆదేశము పంపించారు సర్పంచులకు. తుంగతుర్తి నమితిలో సభ్యులు సమావేశమై సర్పంచులు మొత్తం ఒక తీర్మానమును ప్రవేశ పెట్టారు అట్లా పెట్టడం సరికాదని, మేము ప్రజల చేత ఎన్నుకోబడినవారము, కొంత మందికి భోజనం పెట్టాము, కొంత మందికి పెట్ట లేదు అనే విమర్శ వచ్చి మాకు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే పరిస్థితి వస్తుందని. ఇచ్చే సరకులు సరిపోవడం లేదు. వంట చేయడానికి మనుష్యులు లేరు, వారికి జీతాలు అందడం లేదు. ఈ యిబ్బందులవల్ల ఆ భారం సర్పంచులకు పెట్టడం వల్ల పొరపాటు, సర్పంచులపైన జనం ఆవిశ్వాసం ఏర్పడే పరిస్థితి వస్తుందని తీర్మానం పెట్టారు. కలక్టరుగారేమో బలవంతంగా మీరు చేస్తారా లేదా అని కొరడా పట్టుకుని వున్నారు. మంత్రి గారికి మనవి చేసేదేమంటే, వంట చేయడానికి, అది నిర్వహించడానికి ప్రభుత్వమే స్టాఫ్‌ను నియమించాలి. మిగతా వుద్యోగుల్లాగా వారికి కూడ వుద్యోగాలు యివ్వాలి. పార్టు టైము పద్ధతి అవ్వా ఒక మనిషి కాచుకొని సాయంత్రము వరకు వుండవలసి వుంటుంది. వీటి అన్నింటికి పునరాలోచన చేసి దీని మీద నిర్దుష్టమైనటువంటి నిర్ణయం చేయాలని అందులో తరతమ భేధాలు లేకుండా అందరికి భోజనం పెట్టాలని నా కోరిక.

Sri P. Ananda Gajapathi Raju:—The programme is, as I mentioned earlier in the statement, is under review and definitely I have no objection for a debate and discu sion in this matter any time.

Re: Indefinife closture of Andhra University Due to Unrest of Students And Non—teaching staff

Sri P. Anand Gajpathi Raju:—Certain clashes occurred between some students and some Members of non-teaching staff of the Andhra University in the Afternoon of 5.3.1983. Police complaints have been lodged. The non-teaching employees of the University thereupon have begun to abstain from work. Since then i.e. from the afternoon of 5.8.1983 strenuous and persistent efforts were made by the University authorities including the Principals, Senior Professors and Wardens to bring about an understanding between the non-teaching employees and the students involved in the dispute. But, the University authorities did not succeed. On the other hand in the evening of 8.8.1983, the Non-teaching Employees Unions have given notice of indefinite strike and to continue it until the authorities take disciplnary action straight away without further enquiry against the students involved in the said clash.

2. The Students Joint Action Committee, have also gave an ultimatum to the university to go on an indefinite strike from 9th August, 1983, unless action is taken against the employees who participated in the strike without prior notice unconditional withdrawal of police cases against students and for an apology from the non-teaching staff for their rash behaviour towards studente.

3. The Andhra Univarsity authorities have assured both the Parties saying that a judicial enquiry will be constituted to go into the, happenings and they could tender evidence before the Commission. They were also promised that further action will be taken only on the basis of the findings of Commission, Despite all these assurances, on amicable understaning could be reached between the two parties. In order to avoid tension and grave inconvenience that will be caused to all parties concerned, the two University Colleges of Arts Commerce and Law and Science and Technology were closed indefinitely by the university from 6th August, 1983. The Engineering College is functioning normally.

4. The Vice Chancellor, Andhra University, Waltair constituted a Judicial Enquiry with a retired District judge to enquire into the incidents which had taken place on 5-8-1985 between some of the non, teaching employees and some students.

5, Peace is now prevailing the Campus. The Vice-Chancellor, Andhra Unviersity and his colleagues are making efforts to reopen the two colleges at the earliest.

(శ్రీ వసంత నాగేశ్వర రావు:— అధ్యక్షా, నిన్న తేదీనాడు ఆంధ్ర యూనివర్సిటీలోని ఉపాధ్యాయేతర సిబ్బంది కొన్ని కారణాలతో సమ్మెకు నోటీసు

యివ్వడం జరిగింది. ఆంధ్రా యూనివర్శిటిలో నాన్‌టీచింగు స్టాఫ్‌కు విద్యార్థులకు ఎప్పుడు తగాదా వుండేది కాదు. అసలు నాన్ టీచింగుస్టాఫ్‌కు వున్న కోరికలు ఏమిటీ? వాటిని పరిష్కారం చేయడానికి యూనివర్శిటి అథారిటీస్ వూనుకున్నారా? వారి ఆందోళన వెనుకాల వున్న పరిస్థితులను అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేశారా? యిండెఫినెటు స్ట్రయిక్ అన్నారు, 2!తో అయిపోతుందని కొంత మంది అంటున్నారు. ఎప్పుడు ఓపెన్ చేస్తారు కాలేజీలను? విద్యా సంవత్సరము నష్టపోకూడదు. ఆర్ట్సు, కామర్స్ కాలేజీలు మూసి వేయడముతో యీ విద్యా సంవత్సరంలో విద్యార్థులు నష్ట పోతారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే తోచ్యం చేసుకొని నాన్ టీచింగు స్టాఫ్ కోరికలను సానుభూతితో పరిశీలించడానికి అవగాహన కల్పించి దురదృష్టకరమైన వాతావరణాన్ని తొలగించి సకారాత్మకమైన వాతావరణాన్ని కలిగించి విద్యార్థులలో కూడా సామరస్య పరిస్థితులను కల్పించి వారు ఎక్కువ కాలం నష్టపోకుండా వారి చదువులు సాగేదానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటీ నాన్ టీచింగు స్టాఫ్ స్ట్రయిక్ ఏ రకమైనటువంటి స్ట్రయిక్ దానిని పరిష్కారం చేయడానికి ఏమైన మార్గం వుందా అని అడుగుతున్నాను.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, జుడిషియల్ ఎంక్వయిరీ జరుగుతున్నది గాబట్టి I do not want to go into the merits and demerits of the case. I only appeal to the Minister to contact the Vice-Chancellor and see that the colleges are opened at an early date. in the interests of the students. Interference at this stage also is not good in my opinion because the university is an autonomous body. They have appointed a Committee. The Vice-Chancellor may be requested to open the colleges at the earliest.

Sri M. Omkar:—while appreciating the steps taken, I wish to say that there are clashes between the students based on caste feelings and also non-teaching staff and the students. If steps had been taken in the preliminary stages this kind of undesirable consequences would not have arisen. But somehow the situation has worsened. At least now while requesting the Vice-Chancellor to see that the colleges are opened earlier, they should also be requested to see that such incidents do not recur. Whenever symptoms appear immediate steps may be taken.

Sri P. Ananda Gajapathi Raju —The matter is pending before a Judicial Committee. Nevertheless we will pursue the matter with the University authorities to see that the colleges are opened. As for the suggestion of the hon. Member to see that such things do not occur in future, I may bring to his kind notice that the Hon'ble Chief Minister also held a meeting with the student leaders to discuss these matters.

PAPERS LAID ON THE TABLE

Report of the Comptroller and Auditor General of India for 1981-82

Minister for Health (Sri S. Ramamuni Reddy) :—On behal of the Minister for Finance, I beg to lay on the Table a copy of the Report of the Comptroller and Auditor General of India for the year 1981-82 (Commercial) of the Government of Andhra Pradesh under Clause (2) of article 151 of the Constitution of India,

Mr. Speaker:— Paper laid on the Table.

G.O. Ms. 508, Revenue dated 10-3-1983-amendment to General Sales Tax Rules, 1957.

Sri S Ramamuni Reddy:—On behalf of the Minister for Finance, I beg to lay on the Table a copy of the Notification issued with G.O. M.s No. 508, Revenue dated 10-3-1983 amending the Andhra Pradesh General Sales) Tax Rules, 1957 and published at pages 3-4 in Rules supplement to part I -, Extraordinary of the Andhra Pradesh Gazette dated 12-3-1983, as required under section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

Mr. Speaker:—Paper laid on the Table.

G. O. Ms. No. 948 dated 30-12-1982 - Notification as required under Art. 371-D of the Constitution of India.

Sri S. Ramuni Reddy:—I beg to lay on the Table a copy of the notification Issued in G. O Ms No. 948, M. & H. dated 30-12-1982 and published in part-I Extraordinary Issue No. 130-A of the Andhra Pradesh Gazette dated 31-3-1983' as required under clause (6) of article 371-D of the Constitution of India.

Mr. Speaker:—Paper Iaid on the Table.

GOVERNMENT BILLS

(Introduction Postponed)

Sri S. Ramamuni Reddy:—On behalf of the Minister for Finance I move: for leave to introduce the Andhra Pradesh Contingency Fund (Amendment) Bill, 1983.

Sri M. Venkaiah Naidu :— On a point of order, - I can understand if the Minister places any paper on the Table of the House on behalf of another Minister. But why this practice of introducing a Bill on behalf of another Minister. బిల్లులను కూడా వేరేవారు మూవ్ చేసే పరిస్థితి వస్తే ఎలాగ ?

మిస్టర్ స్పీకరు :— మంత్రిగారు కౌన్సిలులో ఉన్నారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— ఆ మంత్రిగారి బిజినెస్ ఈవేళ ఈ హౌసులో ఉంటే అక్కడికి వెళ్లడం ఏమిటి ?

Mr. Speaker :— In future such things do not recur.

Sri M. Venkaiah Naidu :— Let the Minister for Finance come back and move the Bill. ఎవరైతే ఏమి ఉంది అని మీరు అనవచ్చును. ఇదే పద్ధతి అలవాటైపోతుంది.

మిస్టర్ స్పీకరు :— బిల్లులకు సంబంధించిన మంత్రులు ఇప్పుడు ఇక్కడ లేరు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— పోస్టుపోన్ చేయండి.

మిస్టర్ స్పీకరు :— ఈ అన్ని బిల్లులు రేపటికి పోస్టుపోన్ చేస్తున్నాను.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. జి. కృష్ణ :— అధ్యక్షా, ఈ హౌసులో నాకు తెలిసినంతవరకు ఎవరికీ పర్మనెంటు పాస్‌లు అనేవి లేవు. అంటే ఒక సెషనుకు పర్మనెంటు పాస్‌లు ఏమైనా ఇస్తారా ? ఈ సెషనుకు ఎవరికైనా ఇచ్చారా ?

మిస్టరు స్పీకరు: — నాకు ఐడియా లేదు. I will let you know after verification. తరువాత చెబుతాను.

Annual Financial Statement (Budget) for 1983-84
(General Discussion)

శ్రీ జె. ప్రసాద రావు :—అధ్యక్షా, నిన్న మోటారు వాహనాల పన్ను గురించి చెప్పాను, మోటారు వాహనాల మీద పన్నును విపరీతంగా పెంచడం జరిగింది. దాని నుంచి ట్రాక్టర్సును ఎగ్జంప్టు చేయాలని ఆ రోజున నేను కోరడం జరిగింది. పంజాబు, హర్యానాలలో ట్రాక్టర్సుకు రిజిస్ట్రేషను తీసివేయడం జరిగింది. అదే విధంగా ఇక్కడ మన రాష్ట్రంలో కూడా ట్రాక్టర్సుకు రిజిస్ట్రేషను అనేది తీసివేయాలని మనవి చేస్తున్నాను. ఈనాడు సబ్సిడీ ధరకు కిలో బియ్యం రెండురూపాయలకు ఇస్తున్నామని ఈ బడ్జెటులో వాగ్దానం చేశారు. కాని వాస్తవంగా కావలసినటువంటివారికి ఈ బియ్యం దొరకడం లేదని మనవిచేస్తున్నాను. ఈనాడు 1983–84 బడ్జెటులో వాగ్దానం చేసిన కార్యక్రమాల గురించి అధికారులు చెబితే పింటు చేయించినట్లు ఉంది కాని ఆ కార్యక్రమాల గురించి ప్రభుత్వం ఆలోచించినట్లు కనిపించడం లేదు. ఈ బడ్జెటులో ఉదహరించిన ఏ పాయింటు గురించి ప్రజలలో డిస్కస్ చేసినట్లు లేదు. బడ్జెటులో చూపించిన ఏ కార్యక్రమం కూడా ప్రజలకు పనికి వచ్చేటట్లు కనిపించడం లేదని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెటులో

గ్రామీణ నీటిసరఫరా గురించి చెప్పారు. గొట్టపు బావులకు, డ్రింకింగు వాటర్ సప్లయి స్కీములకు సంబంధించి విద్యుత్ సరఫరాకు విపరీతమైన రేట్లు వేసారు. దీనితో పంచాయతీలకు చాలా భారం కలుగుతున్నది. అందుచేత ఈ హ్యాబిటేటెడ్ వాటర్ సప్లయి స్కీమ్సుకు ఆ రేట్లను తగ్గిస్తామని ఇదివరకు చెప్పారు. ఆ విషయం గురించి ఈ బడ్జెటులో ఏమీ తెలియజేయలేదు. అందుచేత వచ్చే బడ్జెటులో అయినా దీనిని తీసుకొని రావాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా పట్టణ ప్రాంతాలలోని నీటిసరఫరా గురించి వ్రాసారు. 10 వేల జనాభా కలిగిన ప్రతిచోట హ్యాబిటేటెడ్ వాటర్ సప్లయి స్కీమును తీసుకుంటామని ఇదివరకు చెప్పారు. ఈనాడు రామరాజ్యంలో రావణాసురుని రాజ్యం వచ్చేటట్లు ఉంది. మన రాష్ట్రంలోని ప్రజలకు మంచినీళ్లు లేకుండా ఇతర రాష్ట్రాలవారికి—మద్రాసుకు ఇస్తున్నాము. హ్యాబిటేటెడ్ వాటర్ సప్లయి స్కీమ్సు రాయలసీమలో, తెలంగాణా ఏరియాలో, ఆంధ్రలోని అప్ లాండు కాలువాకాలలో చాలాచోట్ల లేవు. మన రాష్ట్రం భాగు పడిన తరువాత ఇతర రాష్ట్రాల గురించి ఆలోచించాలి. మన ముఖ్యమంత్రిగారు గత 30 సంవత్సరాలు మద్రాసులో ఉండడంవల్ల ఆ రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచిస్తున్నట్లు ఉంది. అందుచేత రామరాజ్యం రావణాసురుని రాజ్యం కాకుండా చేయాలని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెటులో సాంఘిక సంక్షేమం గురించి వ్రాసారు. షెడ్యూల్డు కులాల సంక్షేమం, షెడ్యూల్డు ట్రైబ్సు సంక్షేమం గురించి వ్రాసారు. అది కాగితాల మీదనే ఉంటున్నది కాని అమలులో ఏమాత్రమూ కనిపించడం లేదని మనవిచేస్తున్నాను. మేము ట్రైబల్ ఏరియాలలో హౌస్ సైట్సు ఇవ్వాలని కలెక్టరు దృష్టికి తీసుకొని వస్తే వారు డబ్బు లేదని, గవర్నమెంటు చెప్పేది ఒకటి చేసేది ఒకటని ఓపెన్‌గా క్రిటిసైజు చేస్తున్నారని మనవి చేస్తున్నాను.

(Sri Vasantha Nageswara Rao in the chair)

దానిని మీరు కంట్రోలు చేయాలి. బడ్జెట్ స్పీచ్‌లో మేము అరవడమే తప్ప జరగడం లేదని మనవి చేస్తున్నాను. రికార్డు అయిన మా ఉపన్యాసాలను దానికి
10-30 a.m. సంబంధించిన మంత్రులు చూసి వాటిపైన ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా అంటే తీసుకొంటున్నట్లు ఏమీ కనిపించడం లేదు ఇక్కడ మేము ఏదో ఈ బడ్జెట్ మీద మాట్లాడడమే తప్ప దానిని తరువాత ఆ సంబంధించిన వారికి పంపడం అదీ ఏమీ జరగడం లేదు. మేము చేసిన సూచనలన్నీ కూడా ఆ యా శాఖలకు పంపమని స్పీకరుగారు ఆర్డరు ఇవ్వాలని కోరుతున్నాను. తరువాత ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సుని తీసుకునే ముందే వాటిని మనం నిర్వహించగలమా లేదా, మనకు అంత ఆర్థిక స్థోమత ఉన్నదా లేదా అని బాగా ఆలోచించాలి. వాటిని స్వాధీనం చేసుకునే ముందే ఇది ఆలోచించాలి నేను ఇదివరకే చెప్పాను. వాటిని నిర్వహించే స్థోమత మనకు లేదు. అందుకనే పూర్వపు ప్రభుత్వాలు తీసుకోలేకపోయాయి. ఉన్న స్కూల్సు కాలేజస్‌లోనే పరిపడ టీచర్సుని వేయలేకపోతున్నాము. ఏదో ఎలిమెన్

మేనిఫెస్టోలో చెప్పామని చాటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వారు ముందుకు వాటిని స్వాధీనం చేసుకుంటామని చెప్పి అప్పుడు సిద్ధాంత మొదలైన కాలేజస్‌ని మరల పర్మిట్ చేయడం ఆర్డరుని వెనక్కు తీసుకోవడం చేశారు గవర్నమెంటుకి ఉన్న స్కూల్స్‌ని సక్రమంగా చూసుకునే కెపాసిటీయే లేని ఈ పరిస్థితుల్లో క్రొత్తగా ప్రయివేటు వాటిని స్వాధీనం చేసుకోవడం తొందరపడి నిర్ణయాలు చేయడం ముఖ్యమంత్రిగారు ఇటువంటి నిర్ణయాలు చేయడం ముఖ్యమంత్రిగారు ఇటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులు ఏమి అనలేక ఊరుకున్నట్లు స్టాంటి సోపల్ వెళ్ళేరు బహిష్కరుగారు మెడ్యాల్లు ఏరియాస్‌లోను ట్రయిబల్ ఏరియాస్‌లోను అక్కడ వారికి డబ్బు లేకపోయినా ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టి ఫ్రీగా జూనియర్ కాలేజస్ పెట్టడం జరుగుతుంది అన్నారు. అట్లా డబ్బు లేకుండా ఎక్కడయినా జూనియర్ కాలేజస్ పెట్టడం జరిగిందా ఎక్కడెక్కడ అట్లా హైస్కూల్సు కాలేజస్ పెట్టినారో ఈ బడ్జెట్ ప్రసంగంలో ఇవ్వలేదు. అన్ని స్కూల్సు కాలేజస్ డబ్బు ఉన్న చోట్ల పెడుతున్నారుగాని డబ్బులేని చోట ఫ్రీగా పెట్టడం ఎక్కడా జరగలేదు. మరి ప్రయివేటుగా పెట్టినప్పుడు ఇంత స్థలం ఉండాలి అని అన్నప్పుడు వారు దొంగేషన్సు పుచ్చుకోకుండా వాటిని ఎట్లా మెయిన్ టెయిన్ చేస్తారు. ఇప్పుడు మన హాస్టల్సు అన్నీ చాల అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. ఇంకా వంద కొత్త హాస్టల్సు పెడతామని చెప్పి బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. వాటిని అన్ని జిల్లాలకు సమంగా ఇవ్వడం అవసరం వీటిని ఆయా జిల్లాలకు ఇచ్చేముందు ఒకసారి శాసన సభ్యులతో కూడా చర్చించడం మంచిది. ఇక గిరిజన సంక్షేమం అంటున్నారు. ఇది గిరిజన సంక్షేమం కాదు. రాబోయే ఝామం. లాండింగు ప్రోగ్రాముగాని లోనింగు ప్రోగ్రాముగాని సరిగా జరగడం లేదు. గిరిజనులు ఎవరికీ లోన్సు దొరకవు. వారి సంతకాలు మాత్రము బ్యాంకులో ఉంటాయి. ఆఫ్కారీ సారా సొసైటీలు అని వారిని అవసరంగా బజారుకి లాగుతున్నారు. ఏ స్కీము కూడా వారికి నిజంగా పనికిరావడం లేదు. ఏదో నాలుగు గోడల మధ్య కూర్చుని ఆఫీసర్లు ఇచ్చిన స్కీములను వారిమీద పెడుతుంటే అవి ఏమీ ఉపయోగపడడం లేదు. ఒక్కొక్క ఆఫీసరుకి ఒక్కొక్క టేస్టుఉంటుంది. వారు స్కీమ్సు తయారు చేయడం కాకుండా ప్రజా ప్రతినిధులు అందరు కూర్చుని డిస్కస్ చేసి ఆలోచించి చెడితే బాగుంటుంది. ఎద్దులు ఇస్తాము, పందులని ఇస్తాము, అవి ఇస్తాము అని నాలుగు గోడల మధ్యన కూర్చుని స్కీమ్సు పెట్టడం కాదు వారి రామ రాజ్యంలో స్కీములను, ప్రజా ప్రతినిధులందరు మూసి స్కీములు చేస్తున్నారా? రామరాజ్యం రావణ రాజ్యం కాకుండా చూడాలని చక్కని జాగ్రత్తలు కార్యకర్తలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇంతవరకు హరిజనుల కోసము కాలేజీలు ఫ్రీగా పెట్టలేదు. గిరిజన ఏరియాలలో కూడా ఎక్కడా పెట్టలేదు. తప్ప కుండా గిరిజన ఏరియాలలోను బ్యాక్‌వర్డు ఏరియాలలోను ఏమీ డోనేషను తీసుకోకుండా కాలేజీలు హాస్పటల్సు ఫ్రీగా పెడతాము అనడమే గాని ఎక్కడా ఫ్రీగా పెట్టినట్లు ఈ బడ్జెట్ చూస్తే తెలియడం లేదు. మరి గిరిజన సంక్షేమాన్ని ఝామంగా మారుస్తారో రావణరాజ్యాన్ని రామరాజ్యంగా మారుస్తారో వైనాన్సు మినిస్టరుగారు

కూడా ఆలోచించుకోవాలి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్లోగన్ను ఇతరులు ఇచ్చిన స్లోగన్ను అమలులో కనబడడం లేదు మరల యీ స్కీమ్సులో కలక్టర్స్కు లెటర్స్ వ్రాస్తున్నారు. ఎస్.సి. వారికి యిప్పటికయినా దున్నపోతులు, పందులు, గాడిదలు అస్సీ యిమ్మని. That is not the Scheme. వారు ఈ రాజ్యమును రాము రాజ్యంగా చేసినప్పుడు యిది కేసెట్స్ రాజ్యంగా మాత్రం మిగిలిపోతుందని, యిది కేసెట్స్లోనే రికార్డ్ అయి కేసెట్స్లోనే భద్రపడుతుందని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. అది ప్రజావాహిని. ఆ ప్రజావాహిని మొన్న వారికి యే విధంగా తెలియజేసినారో ఆ విధంగానే కేసెట్స్ మాత్రం మిగుల్చుకోకుండా యెందుచేతనంటే వారు చెప్పే ప్రతి కార్యక్రమం కేసెట్స్లో చక్కగా రికార్డ్ చేసి, రూ. 40 లక్షలు రాష్ట్రంలో యే విధంగా ఖర్చు పెట్టినారో అదే విధంగా ముందు ముందు కూడా కేసెట్స్ రాష్ట్రం కాకుండా కేసెట్స్ను ప్లే చేసి పబ్లిక్ ముందు పెట్టాలని కోరుతున్నాను. ఇక సిద్ధార్థ ఇంజనీరింగు కాలేజీ విషయంలో అక్కడ దాదాపు మూసే పరిస్థితి ఉంది. మన కాలేజీలు మూసివేయడం వల్ల మన రాష్ట్రంలో విద్యార్థులు బయటకు వివిధ రాష్ట్రాలు బెంగుళూరు, హర్యానా మున్నగు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ డొనేషన్స్ రిశ్వా కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం వల్ల యితర రాష్ట్రాలకు కొన్ని కోట్ల రూపాయలు వెళ్లిపోతున్నాయి. మన ముఖ్యమంత్రిగారు తెలుగు ప్రజలు, తెలుగు దేశం అన్నప్పుడు It should be continued. కనీసం మన పిల్లలు మన స్టేటులోనే చదవాలనే శాపత్రయంతో తిరిగి తీసుకొని రావాలి. తమకు పర్సనల్గా తెలుసు. తమరు యీ చైర్లో కూర్చోవడం I am happy – మనకు త్రాగడానికి మంచినీళ్లు లేవు, ఇక్కడ మన తెలుగు గంగ గురించి చాలా రెండు పేజీలు వ్రాశారు. మన దగ్గర మనకు కావలసిన నీరు గురించి అర పేజీమాత్రమే వ్రాశారు. మద్రాసు నీరు గురించి రెండు పేజీలు వ్రాశారు. ఇది చాలా బాధగా వుంది. First of all, what are we doing here – ప్రతి ఊర్లో బోర్ వేస్తామన్నారు. అది 100 మందికి ఒక బోరేనా లేక 100 మందికి త్రాగడానికి ఒక బోర్ వేస్తారా? 100 మంది త్రాగడానికి కాదు 100 మందికి కలిపి ఒక బోర్ వేస్తారు. ఇది మీరు కలక్టర్స్కు యిచ్చిన యిన్స్ట్రక్షన్స్. కలక్టర్స్కు కూడా జిల్లాల్లో యిదే పద్ధతిని అవలంబిస్తున్నారు. కలక్టర్స్ కూడా ముఖ్యమంత్రిగారిని చూసిన తర్వాత యాక్షన్స్ మున్నగునవి క్రొత్తగా నేర్చుకున్నారు. మొన్న ఆగస్టు 15 వ తారీఖున చూస్తే మాకు ముఖ్యమంత్రిగారు జ్ఞానం వచ్చినారు. వారు కూడా టయల్స్ మొదలు పెట్టినారు ఆది రాకూడదు. ఈ కలక్టర్స్ ఎం. ఎల్. ఏ లకన్నా రేడియోలో స్టేట్మెంట్స్కు, పేపర్ స్టేట్మంట్స్కు they are spending their maximum time in press reports. ఎందుచేతనంటే ప్రెస్లో ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మినిస్టరుగారు, ఆర్థిక మంత్రిగారు, దీనిని మాసి సంతోషపడతారని తప్ప యాక్చువల్గా జిల్లాల్లో స్టాండింగు కమిటీ ప్రోగ్రాం ఏమి జరుగుతోందని

శ్రీనివాసులు రెడ్డిగారు వచ్చి రెవ్యూ చేసినప్పుడు Even one programme is not taken by Panchayat Samithis. It is not good. The Minister also pointed out. They should take necessary action.

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :—అధ్యక్షా, గౌరవనీయులైన శాసన సభ్యులు ప్రసాదరావుగారు బడ్జెట్ : 1982-83 లేదా 1983 జనవరికి ముందు విషయాలు మాట్లాడుతున్నట్లు కనపడుతోంది. ఎంచేతనంటే.....

శ్రీ అలగం ప్రసాదరావు :— మన యువకులం అందరం అన్నీ కలిసి చేద్దాము.

శ్రీ జి బుచ్చయ్య చౌదరి :— సరే మనందరం కలిసి చేద్దాము. గతంలో కుంభకోణాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని అవినీతి మయం చేసి దుబారా ఖర్చులతో దోపిడీ చేసిన విధానాలకు వ్యతిరేకంగా ప్రస్తుతం తెలుగుదేశంప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడ్జెట్ : గత 35 సంవత్సరములలో యే సంవత్సరంలోను గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టి ఉండలేదు అనుకుంటాను. అందువల్లనే ఆర్థిక శాఖా మంత్రిగారిని అభినందిస్తున్నాను. అనాడు యెన్నికలలో హరిజన, గిరిజన బడుగువర్గాల కోసం యే కార్యక్రమాలయితే ప్రవేశపెడతామని చెప్పినారో దీనికి అనుగుణంగా యీనాడు చేసిన కేటాయింపులు చూస్తేనే తెలుస్తున్నది. అయితే యేదో బడ్జెట్టు మీద చెప్పాలని, ప్రభుత్వాన్ని విమర్శించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు కనకనే మన కమ్యూనిస్టు సోదరులు అది మసిపూసి మారేడుకాయ చేసేటట్లుగా మాట్లాడుతున్నారు. ఒక విషయం ఆలోచిద్దాము. నిన్నకాక మొన్న చేసిన ఎన్. జి. ఓ.ల సమ్మె గురించి ఆలోచిద్దాము. అనాడు ఎన్. జి. ఓ. సోదరులు తెలుగుదేశం ప్రభుత్వం యేర్పడాలనే లక్ష్యంతో ఓటు వేశామనేది మేము మరచిపోలేదు. అందువల్లనే వారు కోరిన కోరికలు యే విధంగా ఉన్నాయి? యివి అమలు చేయడానికి యెంత డబ్బు కావాలి. ఆ యిబ్బందులు ప్రజలకు తెలియజేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదన్నది మరచిపోకూడదు. మరి రిటైర్ మెంటు వయస్సు 58 నుంచి 55 కు తగ్గించడం మేము తప్పు చేసినట్లుగా కమ్యూనిస్టు సోదరులు చెబుతున్నారు. అదే గతంలో సంబూద్రిపాద్ గారు కేరళలో రాష్ట్రపతి పరిపాలనలో ఉన్న సమయంలో 58 సంవత్సరములకు పెంచిన దానిని తగ్గించలేదా? ఆ తర్వాత వారు కోర్టుకు వెళ్లి నెగ్గలేదా? ఈనాడు ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగాలు లేక బాధపడుతున్న యీ నిరుద్యోగులకు ఉద్యోగాలు యిప్పించడం కోసం యీ వయస్సును తగ్గిస్తే అదేదో తప్పులాగా ప్రభుత్వం మీద నెడుతున్నారు. ఈనాడు మా యిబ్బందులు, యీ ఎన్.జి.ఓలు కోరిన కోరికలు యివన్నీ ప్రశాంతంగా ప్రజలకు తెలియచేయడానికి ప్రయత్నం చేస్తాము. కాని ఆనాడు కమ్యూనిస్టు సోదరుల ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్. జి. ఓలు సమ్మెకు తలబడితే మీరు చేసినటువంటి దమన కాండ మేము యేమయినా చేసివామా? అని ఒకసారి ఆలోచించాలి. మేము వేతనాల మీద వారు కోరుతున్న కోరికలు మా ఆర్థిక పరిస్థితులకు యిబ్బందిగా ఉందని

ప్రశాంతంగా చెప్పినాము. ప్రజలకు తెలియజేయడం కోసమే ప్రచారాలు చేసినాము. ఉద్యోగుల ఇళ్ళముందు ధర్నా చేయడం కాని ఒండీలు జరపడం కాని చేయలేదు. మీరు చేసిన కార్యక్రమాలకు వ్యతిరేకంగా ఆనాడు అటువంటి చర్యలు చేయలేదా? మేము చేసిన దానిని యెందుకు విమర్శిస్తున్నారో ఆలో చించాలని కోరుతున్నాను. ఇక బడ్జెట్టుకు వెడితే....

శ్రీ బి. హెచ్. భూపతిరావు :—రాష్ట్రీ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. బడ్జెట్టు పైన యెవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవచ్చును. పండమెంటల్ రైట్స్‌కు ప్రమాదం యేర్పడింది కాబట్టి ఉద్యోగస్తుల సమ్మె విషయంలో మేము జోక్యం చేసుకున్నాము. దీనికి బదులుగా నంబూద్రిపాద్‌గారి పరిపాలన కాలంలో జరిగింది యిదంతా చెప్పడం సమంజసం కాదు. బడ్జెట్టు మీద ప్రసంగించడం మంచిదని చెబుతున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు :—నంబూద్రిపాద్‌గారి విషయం చెప్పినారు. వారు అది ఆర్డినెన్స్ ద్వారా చేయలేదు. వారు ప్రతిపక్షాలతో మాట్లాడి అసెంబ్లీలో పెట్టి చేసినారు. ఆర్డినెన్స్ ద్వారా మాత్రం 55ను 55కు తగ్గించ లేదు. ఆ విషయం సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా, ఒక సమస్య యే విధంగా ఉత్పన్నం అయింది దాని పూర్వాపరాలు కూడా చెప్పాలి కనుక వాకి ముందుగా మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్టుకు వద్దాము. ఆ నాడు ఓట్ ఆన్ అక్కౌంటు సందర్భంలో యీ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలకు అనుగుణంగా వీటిపారు దల, విద్యుచ్ఛక్తి శాఖలకు రూ. 95 కోట్లకు ప్రజాభిప్రాయాన్ని మన్నించి పెంచి నందుకు అభినందించాలి. అట్లాగే కిలో బియ్యం రూ. 2 లకు అమ్మించే పథకాన్ని గురించి 4, 5 రోజులుగా సభ్యులు అనేక అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఈనాడు మేము శేరవర్గాల వారి దగ్గరకు వెడితే వారెంతో సంతోషంగా ఉన్నారో చూస్తే మ ము చేసిన కార్యక్రమాలు చాలా మంచివి అని తెల్లమ్తోంది; ఈ నాడు మొదట్లో ఒకటిరెండు నెలల కాలంలో యీ కార్డుల పంపిణీలో కాని లేక బియ్యం సేకరించి యిచ్చే చానిలో కాని కొన్ని లోటుపాట్లు ఉన్నా దానిని సరిదిద్ది గత 2, 3 మాసాల నుంచి యీ ఆకుపచ్చ కార్డు మీద సక్రమంగా 25 కేజీలు బియ్యం పంపిణీ చేస్తూ ఉంటే వారెంతో మెచ్చుకున్నారు. మా తూర్పు గోదావరి జిల్లాలో కాని యితర చోట్ల కాని అక్కడకు వెడుతూ ఉంటే వారు యిది చాలా బాగా వడుస్తున్నదని అంటున్నారు. ముఖ్యంగా కోస్టల్ ఆంధ్రా ణంటే తెలంగాణా ప్రాంత లోను, రాయలసీమ ప్రాంతంలోను యీ బియ్యం సరఫరా గురించి యెంతో ఆనందాన్ని వెలిబుచ్చుతూ రామారావుగారు ప్రభు త్వాన్ని వారు మెచ్చుకుంటున్నారనేది మరచిపోకూడదు. ఈ బియ్యం పంపిణీ సక్రమంగా అమలుచేయడం కోసం అనేక చర్యలు తీసుకుంటూ ఉంటే దీనికి యేదో మోటివ్స్ ఆపాదించిడం కోసం చూసినాము. గత కాలంలో పేపర్ల ద్వారా మోటివ్స్ అంటగడుతూ ఎక్కడనో మిల్లర్స్ దగ్గర నుంచి కోట్లాది

రూపాయలు లంచాలు తీసుకున్నారనే ఆరోపణ వేసి సైతం స్థాయికి దిగజారిన వాస్తవికలో మేము చేసింది కూడా ఆలోచించాలి. 1,545 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించిందంటే గత సంవత్సరానికి పోల్చుకుంటే ఇది సక్రమమైన చర్య కాదాయని అడుగుతున్నారు. ఈ బియ్యం పంపిణీ ప్రతివారికి ఇవ్వాలని అంటున్నారు. వేలాది రూపాయలు ఆదాయం వస్తున్న వారికి కూడా యివ్వాలంటే ఎట్లా సాధ్యమవుతుందో ఆలోచించండి. 6 వేల రూపాయలు ఆదాయం వున్న వారికి మాత్రమే బియ్యం సరఫరా చేయడం జరుగుచున్నది. మరి అందరికి చేయాలంటే ఎన్నో కోట్ల రూపాయలు కావలసి వస్తుంది.

వెయ్యి రూపాయలకు పూరిల్లు వేస్తే గాలి కొట్టుకొని పోతున్నాయి. అటువంటి వాటిని తొలగించడం, పక్కా గృహ నిర్మాణాన్ని 142 కోట్ల ఖర్చుతో కట్టాలని నిర్ణయించడం వల్ల, ప్రతి జిల్లాలో ప్రతి పేదవాడికి గృహ నిర్మాణం జరిగే అవకాశముంది

విద్యా విధానములో గతములో తీసుకొన్న చర్యలేమో అందరికి తెలుసు. మాస్ గా విద్యా ప్రమాణాలు తగ్గిపోయాయి. పరీక్షలలో ఫేలు కొట్టడం పరీక్షల ఫలితాలు సకాలంలో రాకపోవడం గతంలో జరిగింది మనకందరికు తెలుసు, ఇపుడు సైం ప్రకారం ఫలితాలు రావడం, ఏప్రిల్ మందుగానే పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. తెలివిగల విద్యార్థులకు బెష్టులు పెట్టి వారికి సీట్లు యివ్వడం జరిగింది.

పారిశ్రామికంగా ఇపుడు మనమెంతో ముందుకు పోతున్నాము. ఇందుకు మన మంగళగిరి హైర్ల ఫ్యాక్టరీ విషయంలో ఈ ప్రభుత్వము తీసుకొన్న చర్యలు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో ఇంకు స్థాపనకు రాళ్లు వేస్తే ఎక్కడివక్కడే వదలివేయబడిన పరిస్థితులు చాలా వున్నాయి. ఈ రాష్ట్రాన్ని యింకా ఎక్కువగా అభివృద్ధి చేసే విషయంలో ప్రతిపక్ష సభ్యులు ఆలోచనచేసి సూచనలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. రైతు సోదరులకు ఇపుడు ఎంత మంచి ధర వస్తున్నదో చానిని చూసి మనము సంతోషించాలి. మంచినీటి సౌకర్యం ప్రతి గ్రామానికి అందించిన విషయం మరచిపోవద్దు. ఈ ప్రభుత్వము తీసుకొన్న కార్యక్రమాలు సక్రమమైన వాటికి మద్దతు యివ్వండి. ప్రతిపక్ష సభ్యుల సహకారం ఎంతయినా అవసరమని వారి సహాయం అందజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri A. Prabhakara Rao (Malleswaram);— Mr. Speaker, Sir. At the outset I would like to congratulate our Finance Minister for submitting a very balanced and welfare oriented Budget. This is the first time in the history of our State that a really welfare budget, a budget of the masses, with a stress on the welfare of the poorer sections of the population is presented. We have been seeing all these years and many of us, though not in the political line, are very much

worried and agitated about the gross neglect of the down-trodden people of our society. Since Independence, the previous Governments have been preaching about Backward Classes and Scheduled Castes, but they remained in preachings only. Now we have increased the budget provisions for welfare measures–for the social welfare of Backward Classes, Scheduled Castes and all classes of the down-trodden people. We have doubled the provisions almost in each sector. If you take the provisions for the welfare of Scheduled Castes, it was Rs. 16.07 crores in the previous year. For the house sites for the poorer sections and for the down-trodden it is Rs.22 crores as against Rs.11 crores in the previous budget. Similarly for the hostel buildings for the children of Scheduled Castes it is Rs 5 crores as against Rs.2 crores in the previous budget. Many old S.C. people are living in many of our villages. Now our Government has increased the Old Age Pension Budget from Rs.5.09 crores to Rs. 7.20 crores for B.Cs also we have increased the welfare provision from Rs.9.3 crores to nearly Rs.20 crores. For all these measures, the main aim of our Government is the welfare of the B.Cs., S.Cs. and S.Ts. The total provision for the welfare of S.Cs, B.Cs. has been increased from Rs.165.67 crores to Rs.413.36 crores. This is including the additional subsidy given for the rice distribution also. This is also a welfare measure for the down-trodden and poorer sections of the society. Then you have provided for the welfare of the handicapped. The provision has been increased four times. We have increased from Rs.5.8 crores to Rs. 27 crores. The unemployment provision for S.Cs and weaker sections of the society has been also increased. These are all the social welfare measures. In the other sectors like Education, let us take the example. The capitation fees has been abolished. This abolition of capitation fees in private colleges-Engineering and Medical-may benefit the affluent sections and urban sections of our society. Till now the benfit of these private colleges has never reached the rural population. By abolishing the capitation fees and by ensuring proper reservation we are giving due chance to the rural poor and down- trodden people–the Backward Classes, Scheduled Classes and Scheduled Tribes of our society. Of course, the Mid-day Meals is extended to all sections earlier. But due to the distribution of this food and preparation of this food is reduced to Backward Sections of the Society. I disagree with the Government. The discrimination is not a good thing at the early age of the children. So, I appeal to the Finance Minister to extend this to all the children of all castes upto the limit of Rs.30 00 income per annum, if it is feasible. I have already told that it is a welfare oriented budget. Sri, the other activities are also not neglected. In the matter of Irrigation the original provision has been increased substantially from Rs.130

crores to Rs.210 crores. The provision made for TELUGU GANGA has been increased. Our Leader of Opposition was mentioning that Technical Experts' opinion has not been taken. But the engineers of the Irrigation Department said that this is not a new scheme and this has been under discussion for years. For the benefit of the arid regions of Chittoor, Kurnool and Cuddapah this is an important project for the development of the Rayalaseema districts. We can never forget this. The rain is very scarce. So this is a scheme formulated to utilise the existing facilities—the irrigation facilities. That is why there is nothing wrong if it is pointed out by the Opposition Leader. Provision is also made for the Thermal Power Station of Vijayawada. In this connection, I would like to appeal to the Minister for Electricity and Finance to increase the provision as the provision for Rural Electrification is not sufficient. In our villages, electricity has become a basic necessity. Everybody in rural areas are aspiring to utilise electricity for production, for irrigation and for their entertainment. So I appeal to cover as many villages as possible under the Rural Electrification programme and other programmes. If possible, the provision on this account may kindly be increased. In the case of Industries also, provision in this Budget has been doubled from Rs.23 crores to Rs. 46 crores. For assisting the new entrepreneurs also the Government is setting up an Assistance Centre so that they can go and approach to get their schemes passed through the A.P. Industrial Development Corporation and other agencies. The Government in this Budget, has made a sincere effort for expediting or accelerating the industrial growth of our State. So many projects like Tyre Project at Mangalagiri and Fertiliser Project of Kakinada have been expedited and a shape is given to these projects. So a lot of employment potential will be created. In the agricultural sector also, this has connection with the earlier steps taken by the Government. This Government is giving subsidy to the farmer as an encouragement or as an incentive. On this account we have formulated a procurement target of 15 lakh tonnes for the central pool and for the state 1-35 lakh tonnes. This is possible by the progressive policy of the Govern-ment by giving remunerative price to the farmers. We have also activated the A.P.Co-operative Oil Seeds Growers Corporation and an investment of of Rs.16 crores as subsidy for a factory for processing soyabeen oil seeds. It is essential for seeds grown inside and outside the State. Finished products can get more by this step of our Government. Before concluding my speech I would like to draw the attention of the Chair to a few comments made by the Leader of Opposition. He has accused of our emotions and catching of our Leader.

Mr.Speaker:—Don't make any comments. Confine to the Budget. Don't be unpleasent.

Sri A. Prabhakara Rao:–We only express our view point. We are not criticising and I don't exceed the limits. We are dedicated to service. Before the Elections and after the Elections, our aim is social welfare and the welfare of the society. We aspire to do without any selfish motive on our part. We are emotional and it is natural when we are committed, We raise emotions. The Leader of Opposition and ex–ministers are all parliamentarians, we request them to keep the traditions of this House and maintain the dignity of the House. It has been mentioned that freedom is not given to express. In our councils we are maintaining freedom of expression and decisions are taken.

Thanking you

11-00 a.m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్ష మహాశయా, ఆర్థికశాఖా మాన్యులు వోట్ ఆన్ ఎక్కౌంటు బడ్జెటు ప్రవేశపెట్టి నవుడు సమయం తక్కువ అయినందువల్ల సర్దుబాట్లు జరగలేదని త్వరలోనే అన్ని సర్దుబాటుచేసి ఫుల్ బడ్జెటు యీ సభముందు ప్రవేశపెడతామని మాట యిచ్చారు. ఆ మాటమీద ఆర్థిక మంత్రిగారు నిలబడ్డారు. ఆయన అనేకమైన విషయాలు సర్దుకొని యీ అసంబ్లీకి వచ్చారు. ఆయన ఆర్డినెన్సుద్వారా టాక్సులు వేసుకొని కావలసిన ఫైనాన్సెస్ మొబలైజ్ చేసుకొని ఉన్న డబ్బులు ఖర్చుపెట్టడంలో వీలైనంతవరకూ సేవ్ చేసుకొని ఇవాన్ని సేవ్ చేసి అంకెలగారడీ బడ్జెటు మనముందు ప్రవేశపెట్టడం జరిగింది ఆర్థికమంత్రిగారికి అనుభవం ఉంది. అది నేను శంకించలేదు కాని ఆ అనుభవంలోనే అలవాటులో పొరపాటుగా మామూలుగానే ఆర్డినెన్సు ద్వారానే టాక్సులు వేసారు. ప్రజాస్వామ్య సూత్రాలమీద, సత్ సాంప్రదాయాలమీద, ఉత్తమ సాంప్రదాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎన్. టి. ఆర్. గారి ప్రభుత్వంలో యీ విధంగా అసంబ్లీ సెషన్ ముందు ఆర్డినెన్సుల ద్వారా టాక్సులు వేస్తారని ఊహించలేను. తెలుగుదేశం అభిమానులు, ఆంధ్రప్రజానీకం 6 కోట్ల మంది ఎవరూ కూడా అట్లా ఊహించి ఉండరు. సగంమంది అసలు యీ విషయాలు ఏమీ ఆలోచించి ఉండరనుకోండి. అది దురదృష్టకరం. ఆర్డినెన్సు ద్వారా పన్నులు వేసే అధికారం ప్రభుత్వానికి లేదా అని అడగవచ్చును. పన్నులు ఆర్డినెన్సు ద్వారా సెంట్రల్ గవర్నమెంటులో ప్రధానమంత్రి ఇందిరాగాంధిగారు కూడా వేసారని చెప్పవచ్చును. అందుకనే మేడమ్ గారిని ఓడించారు. ఆ మార్గంలోనే మేమూ చేస్తామని అంటే అమ్మదగ్గరనుంచి వచ్చినవారు అమ్మదగ్గరకే పోతారు, ఈ టాక్సులు వేయడం ఎట్లాగ ఉందంటే పెళ్లికాకముందు ప్రేమించుకొన్న దంపతులు ఎలాగూ తమకు పెళ్ల పుటుందని ముహూర్తం పెట్టారని స్త్రీలు, పురుషులు కలవడం ఎంత ప్రమాదకరమో ఎంత అనౌచితమో ఆర్డినెన్సుల ద్వారా టాక్సులు వేయడం అంత అనౌచితముగా ఉంది. ఎందుకు యింత ఘాటుగా మాట్లాడుతున్నానంటే This is not to insult anybody or not to rake up the feelings of anybody. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో అసెంబ్లీ ద్వారా ఉన్న యీ సుప్రీమ్ సోవరిన్ రైట్‌ను ఆర్డినెన్సు ద్వారా

దుర్వినియోగం చేసే పద్ధతిని యీ ప్రభుత్వం కూడా గాంధ్రను ప్రభుత్వం మంచి అదువు తెచ్చుకుంది. కాని అది చేటు చేస్తుందని తెలుగుదేశం ప్రభుత్వానికి హెచ్చరిక చేయడానికి మాత్రమే చెప్పాను ఈ ఫుల్ బడ్జెటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినది. అందులో కొన్ని సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువ డబ్బు కేటాయించింది. కాదనడంలేదు. అదే విధంగా విద్యా రంగంలో దాదాపు 30 000 పోస్టులు శాంక్షన్ చేస్తున్నట్టు యీ మంత్రిగారు చెప్పారు. అందుకు కూడా యీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎందుకంటే ఒక మంచిపని జరిగినపుడు అభినందించక తప్పదు. అంతేకాకుండా తెలుగు గంగ ప్రాజెక్టుకు 64 కోట్ల రూపాయలు కేటాయించి బడ్జెటులో ప్రొవిజన్ చూపించినదానికి కూడా సంతోషిస్తున్నాను. ఎందుకంటే ఆ ప్రాజెక్టువల్ల రాయలసీమ, తెలంగాణా మొదలైన వెనుకబడిన ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయి. అందుకు హర్షం తెలియజేస్తున్నాను. ఈ బడ్జెటును ప్రాక్టికల్ చేసి 6 నెలల యీ ప్రభుత్వ పరిపాలనలో యీ కేటాయింపులు ఎక్కువ చేసినట్లు చెప్పి ప్రజలకు సంతృప్తి పరచడానికి మాత్రమే కాని ఏ పద్దులోనైనా సరే కేటాయించిన ప్రకారం ఖర్చు పెట్టగలరనే విశ్వాసం నాకు లేదు. ఎందుకంటే యీ గృహ నిర్మాణముల కేటాయింపులు చూడండి.

హౌసింగ్ పోగ్రామ్ కాని ఏ పోగ్రామయినా సరే తీసుకొండి. వీటిపైన ప్రభుత్వం ఇంకర్ చేసిన ఎక్స్‌పెండిచర్ ఎంత ? డ్రింకింగ్ వాటర్ పథకాన్ని ఎప్పుడు చేపట్టారు ? సీజన్ అయిన తరువాత డబ్బులు కలెక్టర్లు ఎలాగూ ఖర్చు పెట్టరు కాబట్టి ఆ డబ్బు వచ్చే బడ్జెటుకు కేటాయించవచ్చునా ? మంత్రిగారు చాలా చాకచక్యంగా తమిళనాడువారు తెలుగు గంగకు ఇచ్చినది కూడా దీనిలో కలిపేశారు. పైగా అదనపు నిధులు కేటాయించామని చెబుతున్నా ఇది అత్తి సొమ్మును అల్లుడు దానం చేసినట్లు,"గా ఉంది. కేంద్ర ప్రభుత్వం వారు మనకు ఇవ్వవలసిన గ్రాంట్లను ఇవ్వడం లేదని, అందుకు పోరాడాలని ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతున్నారు. నిజమే. ఈ తెలుగు దేశం ప్రభుత్వం, ఎన్.టి. రామారావు గారు సక్రమంగా ఆలోచించి, మన ప్రభుత్వానికి రావలసిన నిధుల కోసం పోరాడుతాము అంటే మేమందరం కూడా సిద్ధంగానే ఉన్నాము. కాని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని నిధుల కేటాయింపుకు అడిగే ముందూ, కేంద్రంతో పోరాడే ముందు చేయవలసింది ఎంతో ఉంది. మునిసిపాలిటీలకు, ఇతర స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే నిధులేమిటి ? What is the moral right you have get to accuse the Central Government? Statutory grants, committed grants are not being released. ఈ ప్రభుత్వ హయాములో ఈ స్థానిక సంస్థలు, మునిసిపాలిటీలు దివాలా తీసే పరిస్థితి వచ్చింది. గ్రాంట్స్ రిలీజ్ చేయకుండా ఉండటం ఎంత వరకూ సమంజసం ? వాటికి ఇచ్చేది ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం ఎంత వరకూ న్యాయమని నేను అడుగుతున్నాను. రిలీజ్ చేయవలసిన వాటిని ప్రభుత్వం వెంటనే తగు సమయంలో చేయాలి. అప్పుడే మేము కూడా కేంద్రంపై పోరాటానికి

సిద్ధంగా ఉంటాము. ఆ పని చేయకుండా కేవలం కేంద్రం పైనే పోరాడుదామంటే ఎంత వరకూ సమంజసం అని నేను ప్రశ్నిస్తున్నాను. నిధులను ఖర్చు పెట్టకుండా మినహాయింపు చేసే పద్ధతి చాలా విచారకరం. భాస్కర రావు గారు చాలా లిబరల్‌గా ఉండే వారు; కాంగ్రెసులో ఉన్నప్పుడు మరి వారు ఇప్పుడు ఇంత పిసినారిగా ఎందుకు అయ్యారో అర్థం కావడం లేదు. పైగా కాంగ్రెసు ప్రభుత్వం వారు నిధులను ఎక్కువగా ఖర్చు పెట్టారని అందువల్లనే లోటు వచ్చిందని అంటున్నారు, జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, నెలలో డ్రింకింగ్ వాటర్ మీద చాలా ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంటుంది. అదే రకంగా ఎరిగేషన్ మీద కూడా ఖర్చు పెట్టాలి. హౌసింగ్ పోగ్రామ్ అప్పుడే జరుగుతుంది. ఎందుకంటే వేసవి కాలంలో రైతులకు పనులు తక్కువగా ఉంటాయి. వారు ఇతర పనులకు వెళ్లే అవకాశం అప్పుడే. వీటన్నిటికి కూడా నిధులను సంబంధపడేశారు. ఈ రకంగా చేసి ఏదో పొదుపు చేశామనుకునే విధానం ఎంత వరకూ సమంజసం ? ఈ రోజు వారు ప్రజలపై అదనపు పన్నులు వేయలేదు అంటున్నారు. "అదనపు పన్నులు లేకుండా బడ్జెటు" అని పేపర్‌లో వచ్చింది. వేయవలసిన పన్ను లేవో ఆర్డినెన్సు ద్వారానే వేసేశారు. ఈ అదనపు పన్నులు రూ. 45 కోట్లు సేల్స్ టాక్స్ ద్వారా, రూ. 15 కోట్లు మోటారు వెహికిల్స్ ద్వారా మొత్తం రూ 60 కోట్లు రాబడి రావచ్చునని అంటున్నారు. ప్రజానీకం మీద ప్రభుత్వం వేసిన పన్నుల కారణంగా సుమారు రూ. 120 కోట్లు అదనపు భారం పడుతుంది. అనుభవం గల మంత్రి భాస్కర రావుగారు, లూప్ హోల్స్ తెలుసుకోవడంలోను, టాక్స్ కలెక్షన్స్‌లోనూ కొన్ని మంచి ప్రపోజల్స్ వస్తాయని ఆశించాము. కాని జరిగింది ఏమీ లేదు. ఎటువంటి ప్రపోజల్స్‌లేవు. కమర్షియల్ టాక్స్‌లో, ఎంటర్ టెయిన్‌మెంట్ టాక్స్‌లలో పన్నులు ఎగవేత ఎక్కువగా ఉంది. అన్ని రకాల పన్నుల ఎగవేత కార్యక్రమాలు అధికారులకు తెలిసే జరుగుతున్నాయి. ఇది కాదనలేని విషయం . గతంలో ఓంకార్ గారు చెప్పారు. కనీసం రూ. 100 కోట్లయినా ప్రజలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అన్నా దాని గురించి గత ప్రభుత్వం పట్టించు కోలేదు, ఈ ప్రభుత్వం కనీసం దృష్టిని కూడా అటు కేంద్రీకరించలేదు. ఈ రకంగానూ 100 కోట్లు మాత్రమే కాదు, మళ్ళీ శాసన సభ సమావేశమయ్యే లోగా మరో 75 కోట్లయినా ప్రజల మీద ఈ ఆర్థిక మంత్రిగారు అదనపు భారం వేస్తారనే విషయాన్ని నేను చెబుతున్నాను. వారికి ఏమాత్రమయినా చిత్తశుద్ధి ఉంటే అదనపు భారము వేయము అని హామీ ఇవ్వాలి. ప్రజానీకం పైన ఏ రకంగానైనా సరే అదనంగా రూ. 200 కోట్లు దాదాపుగా పడే అవకాశం ఉంది. సేల్స్‌టాక్స్ పెంచారు. పన్నుల ఎగవేత జరుగుతుంది. వారాస్ మెంట్ జరుగుతుంది, కరప్షన్ జరుగుతుంది. అధికార పార్టీ వారే ఒంగారం తోవ పట్టించే మార్గాన్ని మొదలైన చోట్లకు వెళ్లుతున్నారు. అవినీతిపరులు, ప్రభుత్వం మనుష్యులకు అయితే చేయగలిగేది ఏమీ లేదు. It is not Mr. Bhaskara Rao that collects the taxes, or IAS Officers who are honest who collect the taxes but it is the thousands and lakhs of employees who

involved. In this process, there is every possibility of tax evasion, harrasment and corruption. ఈ విషయాన్ని గురించి మంత్రిగారు ఎందుకు ఆలోచించలేదో అర్థం కావడంలేదు. ఎక్సైజ్ రెవెన్యూ, ఎంప్లాయ్‌మెంట్ టాక్స్, ఎమర్షియల్ టాక్స్‌ల వలనే ఎక్సోర్సైజ్ మొబిలైజేషన్ ద్వారా అదనపు ఆదాయం వస్తుంది. ఏ ప్రభుత్వానికైనా పన్నులు వేయకుండా నిర్వహించడం సాధ్యం కాదు. ఆ విషయం నాకు తెలుసు. మా ప్రభుత్వం వచ్చినా పన్నులు వేయకుండా నిర్వహించలేదు. కాని దానికొక పద్ధతి, విధానం అనేవి ఉంటాయి. పంపన్నుల మీద మాత్రమే, కట్టగలిగే వాళ్ళకి మాత్రమే పన్నులను విధించామని అంటున్నారు. మరి పంప్‌సెట్స్ మీద వేశారు. 4, 5, 10 ఎకరాలున్న చిన్న రైతులు ఈ అదనపు భారం భరించే స్థితిలోలేరు. డీసెల్‌పైన వేశారు. ప్రభుత్వం దృష్టిలో దీని వాడకం కేవలం కార్లు, బస్సులు మాత్రమేనేమో వాళ్ళకు తెలియదు. అదనపు భారం తప్పనిసరిగా సామాన్యుడి మీదే పడుతుంది. పరోక్షంగా కాని ఈ పన్నుల భారం ఖచ్చితంగా సామాన్యుల మీద పడకతప్పదు. పన్నులు వేయని వాటిపైన కూడా వ్యాపారస్థులు పన్నులు వేస్తున్నారు. ఒక రకమైన కన్‌ఫ్యూజన్ ఏర్పడింది. పారాయి మీద పన్నులు తగ్గించము అంటున్నారు. సామాన్యులు, ముఖ్యంగా మహిళలు సంతోషించవలసిన విషయమే. అసలు పూర్తిగా ఈ మద్యపానాన్ని నిషేధించగలరా? ఆ ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఇది ఒకటే కాదు ఈ 99 ఐటమ్స్‌ను పరిశీలించి మాస్తే, 10 శాతం తప్ప మిగిలినవన్నీ సామాన్యుడిపైన భారం పడేవే, సోదర సభ్యులు ఇరిగేషన్‌కు ఎక్కువ మొత్తం కేటాయించారని అంటున్నారు. శ్రీరామపాద సాగర్‌కు కాదు, శ్రీశైలానికి కాదు, నాగార్జున సాగర్‌కు కాదు, పోలవరం ప్రాజెక్టు గురించి కాదు, ఏ ప్రాజెక్టులు లేకుండా, తాత్కాలికంగా చెరువులలోనో, గుంటలలోనో గల కొద్దిపాటి నీటితో పంటలు పండించే స్థితిలో ఉన్నారు. ఇటువంటి చిన్న రైతుల కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి? What is the allotment made by the Government? What is the assurance given in the last Assembly and what did the Chief Minister say last time in the Assembly? He said "substantial increase will be given for minor irrigation". మరి జరిగింది ఏమిటి ? ఈ చిన్న తరహా నీటి పథకాలకు గతంలో రూ. 10 కోట్లు కేటాయించగా, ఇప్పుడు రూ. 15 కోట్లు ఇచ్చారు. మీరు పెంచింది రూ. 5 కోట్లా? ఐదు కోట్ల రూపాయలు పెంచారంటే ఆ మొత్తానికి కాస్ట్ ఎస్కలేషన్ ఉంటుంది పిడబ్ల్యు. మంత్రిగారిని అడగండి రేట్లు రివైజ్ చేయబోతున్నాను. 30 శాతం అంటున్నారు. ఆ ప్రకారం అయితే ఐదు కోట్లు దానికే సరిపోతుంది. ఐ యామ్ ఫర్ రివిజన్—వర్క్స్ జరగడం లేదు, పెండింగ్లు పిలిచినా వచ్చేవాడు కనిపించడం లేదు. మెట్ట ప్రాంతాలలో నివసించే పేద ప్రజలకు మీరు ఇచ్చే బెనిఫిట్ ఏమిటి? ఇందులో కేటాయించినది వారికి అందుతుందా అని నేను అడుగుతున్నాను. ఇటీవల నుండి పెద్ద ఎత్తున సహాయం రాబోతున్నది అంటున్నారు. ఈ విషయం రామారావు గారు చెప్పారు, ఆయన వెళ్లిపోయారు. తరువాత బాబు గారు చెప్పారు,

ఆయనా వెళ్లిపోయారు. ఇప్పుడు శీనయ్య వచ్చాడు, ఈయన ఎన్నాళ్లు ఉంటాడో గాని ఆయన కాలంలోనైనా ఈ ఇరిసి లోన్ తెప్పించాలని కోరుతున్నాను. ఇది వాయిదా పడిపోతున్నది. ఐదు వేల కోట్లు ఐఎమ్ఎఫ్ నుంచి వస్తుందని అమ్మ చెబుతున్నది. రు. 88 కోట్లు ఇరిసి నుంచి వస్తుందని అన్న చెబుతున్నాడు. మైనర్ ఇరిగేషన్ యొక్క ప్రాధాన్యత గుర్తించనప్పుడు ఈ కేటాయింపుల వల్ల మెట్ట ప్రాంతం రైతాంగానికి వచ్చే బెనిఫిట్ ఏమిటి అని అడుగుతున్నాను. మిగతా కేటాయింపులైనా చూడండి. శ్రీశైలం రైట్ కేనాల్ కి 15, జూరాల 5.50, పోలవరం ప్రాజెక్టుకు పునాది వేశారు కాని లాట్ మెంటు జీరో, శ్రీశైలం ఎడమ కాలువకు జీరో—ఇదేనా రైతాంగం మీద ప్రేమ ఒలకపోసే ప్రభుత్వం, అన్న ప్రభుత్వం ఇచ్చే ఎలాట్ మెంటు? రాష్ట్రంలో అనేక ప్రాంతాలున్నాయి. ఫీలింగ్స్ ఉన్నాయి, రీజినల్ ఇంబాలెన్సెస్ ఉన్నాయి. సెన్సిటివ్ ఇస్యూ, ఈ విషయంలో అన్ని ప్రాంతాలను దృష్టిలో ఇట్టుకోవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. ఈ విషయంలో కూడా ప్రభుత్వం మీరల్లీ ఫెయిల్డ్ అని చెబుతున్నాను. పవర్ సెక్టరు విషయం చూద్దాం, అధ్యక్షా, పవర్ సెక్టరుకు ఎలాట్ మెంట్సు పెంచాము అంటున్నారు. దేశంలో కొద్ది గానో గొప్పగానో తలెత్తుకుని నిలబడగలుతున్నామంటే ఒకటి ఆహార ధాన్యాల ఉత్పత్తి, రెండు పవర్ జనరేషన్ కారణమని చెబుతున్నాము. మంచికో చెడుకో ఇదివరలో కొన్ని కేటాయింపులు చేయడం వల్ల ఈ మేలు జరిగింది. వోట్—ఆన్—ఎక్కౌంట్‌లో ఈ సెక్టరుకు కోత కోసారు.

Even the Grants which have given now, are not sufficient. I am more concerned about power distribution more generation. To-day our percentage is 56 if you calculate it. I do not know how it can be called electrification when 48% of the villages in Andhra Pradesh are electrified గ్రామంలో ఒక పోల్ వేసి లైట్ వేస్తే కరెంటు ఇచ్చినట్లే ఆ గ్రామానికి, ఇరిసి వారి లెక్క ప్రకారం. ఇదేదో హర్యానా పాటరన్ ఆట. ఇది ఎలక్ట్రిఫికేషన్ ఎట్లా అవుతుందో నాకు తెలియదు. ఇంతగా ఎలక్ట్రిఫైడ్ జనరేట్ చేసామని చెప్పుకునే మన రాష్ట్రంలో 45 శాతం గ్రామాలనే ఎలక్ట్రిఫై చేస్తాం. ఇటువంటి పరిస్థితి మనకు నామోషీ కాదా అని అడుగుతున్నాను. గ్రామాలకు వెళ్లినప్పుడు మేము ఏమి సమాధానం చెప్పాలి? In my constituency alone last year the target was 33 villages and this year it is 12 villages. See the difference, see the improvement. See the additional moneys given by your own government. We are answerable to the people in our constituency and the people in the backward area. What is the reply that we can give to the people? ఇదేదీ ప్రభుత్వం ఆలోచించకపోవడం దురదృష్టకరం. గ్రామ ప్రాంతాలలో రోడ్లు పరిస్థితి ఎట్లా ఉంది? 30 సంవత్సరాల స్వతంత్రం గడచిన తరువాత గ్రామీణ ప్రాంతాలలో స్త్రీలు మరుగు దొడ్లు లేక పడుతున్న బాధలు మీకు తెలియవా? మహిళల గురించి వారి సంక్షేమం గురించి ఎన్నో వాగ్దానాలు చేసిన తెలుగు దేశం పార్టీ వారి

ప్రభుత్వం ఈ ప్రాధమిక సౌకర్యాలకై చేసిన కేటాయింపులు ఏమిటి అని అడుగుతున్నాను. రూరల్ గ్రాడువేన్స్ విషయంలో కాని క్రెడిటు సౌకర్యాల విషయంలో కాని సహకార సంస్థల ద్వారా గ్రామాలలో అధికంగా అప్పులు ఇవ్వడానికి ఇచ్చిన పెట్టుబడులు ఏమిటి? రైతులకు రిమ్యునరేటివ్ ప్రైస్ ఉండాలనే విషయం చూడండి. మన రాష్ట్రంలో పొగాకు రైతుకు ఈ సంవత్సరం వచ్చినంత నష్టం ఎప్పుడూ రాలేదు. The primary responsibility lies with Mrs. Indira Gandhi and secondary responsibility with the State Government. You cannot simply say that you do not have the responsibility. కృతం సంవత్సరం క్వింటాల్ రు. 1,650 లు అమ్మినవారి ఈ రోజున నా నియోజక వర్గంలో రు. 650 లకు అమ్ముకోవలసిన దారుణమైన పరిస్థితి వచ్చింది. ఈ రోజు వరకు మిర్చిని కొనేవాడు లేడు. మనుగు రూ. 50 లకు యిస్తానంటే తీసుకొనేవాడు లేడు గిట్టుబాటు ధరల గురించి రైతులకు ఏమి చేస్తున్నట్లు ఇందులో ఏమీ చెప్పలేదు. చక్కెర ఫ్యాక్టరీల బకాయిల గురించి ప్రస్తావించారు. దాదాపు 80 కోట్లు రావలసి ఉంది. 12 కోట్లు రిలీజ్ చేసారు. మిగతా మొత్తం సంగతి ఏమిటి? డిసెంబరు లోపల ఇస్తాం, బాండ్స్ ఇస్తాం, ఇంటరెస్ట్ లేదు అంటున్నారు. రైతాంగానికి తెలుగు దేశం ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా అని అడుగుతున్నాను. కార్పు ఇన్సూరెన్స్ విషయం మరచిపోయారు. ఆ మొత్తం పథకాన్నే ఇన్సూర్ చేసినట్లు ఉంది. 8000 గ్రామాలు త్రాగే నీటి విషయంలో పార్టిల్లం విలేజెస్ గా ఉంటే అందుకు మీరు ఎలాట్ చేసి ది 11 కోట్లు. ఈ దేశంలో మంచి నీళ్ల కోసం గ్రామాలలో మహిళలు మధ్యాహ్నపు మండుటెండలో కాలి నడకన ఇసుకలో రెండు మూడు మైళ్లు వెళ్లి కుండ నెత్తిని పెట్టుకుని తెచ్చుకోవలసిన పరిస్థితిలో ఉన్నామంటే ఇది బాగున్నది, ఆది బాగున్నది అని మనం చెప్పుకోడంలో ఏమి న్యాయం ఉందని అడుగుతున్నాను. మంత్రి వర్యులు చెప్పారు—210 వేలు—సెకండ్ ఫేజ్ ప్రోగ్రాం అన్నారు. ఎలక్ట్రిసిటీలో మాదిరి మూడు ఫేజులుంటే బాగుంటుంది. What is this two-phase system? Why this abnormal delay? What is your machinery doing? Your housing programme is not fully grounded. You will not be able to complete even one lakh houses, I assure you, if this is the pace of progress by next March. పరిస్థితి చాలా దారుణంగా ఉండబోతున్నది. ప్రజానీకం అసంతృప్తి పాలయ్యే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. రైతు సంక్షేమం అంటున్నారు కదా, వేరుశెనగ నూనె గురించి కాని ధాన్యం రవాణాకు సంబంధించిన కాని ప్రభుత్వ పాలసీ ఏమిటి అని అడుగుతున్నాను. నెల్లూరు జిల్లాలో నేనున్న ప్రాంతంలో మొలకొలకులు వద్దు వండినప్పుడు రు. 1,100 లు. ప్రభుత్వం రు. 1,200 లకు గొంటాము అన్నారు. అదే రోజున మద్రాసులో రు. 2,400 ల ధర ఉంది. ఈ రోజున నెల్లూరులో ఉన్న ధర రు. 1,600 లు. నేను పండించినప్పుడు రు. 1,100 లు. నాకు విత్తనాలకు కావాలంటే నెల్లూరులో రు. 1,600 ల రేటున కొనుక్కోవాలి. మేదార్లసులో రు. 2,400 లు. వ్యాపారస్థులకు

సర్టిఫికేట్ ఇచ్చారు. రైతు మాఫీ తీసుకువెళ్లకూడదు, తీసుకువెడితే స్మగ్లర్, వ్యాపారస్థుడు పర్మిట్ తీసుకుని కోట్ల రూపాయలు లాభం సంపాదించుకోవచ్చు. Some of your officers have misguided you. You are not able to understand this trick. It is good that the State Government was able to get 15 lakh tonnes target completed in regard to procurement of rice. I congratulate the Civil Supplies authorities on this account. But, at the same time, what is the remedy available to the comman man? పంట వచ్చినప్పుడే ప్రభుత్వం కొని స్టోరేజి చేసి ఉంటే ఈ రోజున మధ్యాహ్న భోజన పథకానికి ఓపెన్ మార్కెట్‌లో రు. 245 లకు కొనవలసిన పరిస్థితి వచ్చేది కాదు. 720 కోట్ల రూపాయిల సబ్సిడి ఇవ్వవలసిన అవసరం ఉండేది కాదు. రెండు రూపాయలకు కిలో బియ్యం వ్యవహారం ఎట్లా నడుస్తున్నది చూస్తే, ఇది అందరికీ కాదు అన్నారు. రిక్షావాడు కూడా ఈ రోజున రు. 20లు రోజుకు తెచ్చుకుంటాడు. క్లాసు 4 ఎంప్లాయికి రు. 600లు వస్తున్నది. అయితే రిక్షావానికి కిలో రెండు రూపాయల బియ్యం ఇవ్వనక్కర లేదా? ఎలక్షను సమయంలో అన్న చేసిన వాగ్దానం ఎమిటి? దీనికి 120 కోట్ల ఖర్చు. ఈ ఖర్చు అవసరం లేదు. ఆ రోజునే కొంతమంది మిల్లర్లు చెప్పాగు. 'You give me the responsibility. Some of the millers came forward and said give us @ Rs. 1250 and we will supply rice @ Rs. 2 kg. అది ఇవ్వకుండా ఈ రోజున వ్యాపారస్థునికి 120 కోట్లు ఇస్తున్నాం. ఇది సంక్షేమం అంటున్నాం. వేరుశెనగ విషయంలో మన రాష్ట్రం సర్‌ప్లస్. ఐదులక్షల టన్నుల ఉత్పత్తి ఉంది. నిన్న ఉదయం బజారుకు పోయి చూస్తే కిలో ధర రు. 18-50లు వేరుశెనగ నూనె రు 14-50లకేటులో ఉండగా రామారావు గారు బాన్ పెట్టారు ప్రక్క రాష్ట్రాలకు పోకూడదని. బాన్ పెట్టిన తరువాత రు.18-50 లైనది. వండర్ ఫుల్ బాన్ పెట్టక ముందు రు. 14-50 లు, బాన్ పెట్టిన తరువాత రు. 18-50 లు. మద్రాసుకు ఎక్స్‌పోర్టు లేదు, కర్నాటకు ఎక్స్‌పోర్టు లేదు అని వ్యాపారస్థులు అంతా కొసివేసారు. ఇప్పడంతా వ్యాపారస్థుల చేతులలోనికి పోయింది. రు. 18-50 లైనది.. ప్రజా సంక్షేమం కోసమే రెస్ట్రిక్షన్ పెట్టాం అంటున్నారు. వారికి అర్థం కావడం లేదు. ఇటువంటి ట్రిక్స్ కావాలని చేస్తున్నారో, కావాలని చేయిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. నిరుద్యోగం గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారు కరీంనగర్‌లో మాట్లాడుతూ—తారీఖు గుర్తు లేదు, తరువాత ఇస్తాము కావాలంటే-ప్రతి గ్రామానికి ఐదు మందికి ఉద్యోగాలు ఇస్తాము, కొన్ని కుటుంబాలు సెలక్ట్ చేసి ఐదు మందికి ఇస్తాం అన్నారు. అది ఏమైనది? మరచి పోయారు. గంటలో ఇండ్ల స్థలం ఇస్తానని అంటే సమాచార శాఖ వారు హోండ్‌డోట్ కూడా వేసారు. గంటలో ఇండ్ల స్థలాలు ఎవరికి ఇవ్వలేదు సరికదా, ఉన్న స్థలాలు ఊడబెరుక్కుపోతుంటే జయప్రకాశ్ గారు జయరాజ్ గారు
11-30 a.m. విజయవాడ కార్పొరేషను చుట్టూ తిరగవలసి వచ్చింది, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎందుకు తొందరపడి వాగ్దానాలు చేయాలి? తిరిగి ఎందుకు వెనక్కు-

రావాలి అని పట్టుబడుతున్నాను. మన టోటల్ ప్రొడక్షన్ అఫ్ రైస్ 106 లక్షలు. మన రిక్వైర్ మెంట్ 40 లక్షలు. There is surplus of 66 lakh tonnes. I am repeating. Our total production of rice is 106 lakh tonnes, Our requirement is 40 lakh tonnes and the surplus is 66 lakh tonnes. But the rate of rice for K. G. is ranging from Rs. 3.00 to 3.75. This is in regard to ordinary rice. అన్న ఎన్నికల్లో చెప్పింది సామాన్య ప్రజలకు కిలో రెండు రూపాయలకు ఇస్తానని, రెండు రూపాయలకు కాదు, రెండున్నర రూపాయలకు ఇవ్వండి. రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వలేదు. What happened to your planning and scheming ? అప్పుడు మంచి టాక్టిక్స్ ఉపయోగించారు ఇప్పుడు కూడా ఎందుకు ఉపయోగించకూడదు ?

ట్యూషన్ ఫీజ్ ఎబాలిష్ చేశామని ఆర్డర్ ఇచ్చారు. అందరూ సంతోషం అనుకున్నారు. Today, I am challenging that in almost all the major towns in Andhra Pradesh, the Lecturers and Teachers, they have started open tutions. ప్రభుత్వం క్లోజ్డ్ డ్యూన్ పెడితే వారు ఓపెన్ ట్యూషన్ పెట్టారు. ఒకసారి ఒక ఆర్డర్ పాస్ చేసిన తరువాత దానిని ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత మీ మీద లేదా అని అడుగుతున్నాను. సిద్ధార్థ మెడికల్ కాలేజి విషయం చూస్తే ఆమెరికాలో వుండే తెలుగువాడికి 75 పర్సంటు సీట్స్, ఆంధ్ర ప్రదేశ్‌లో పుట్టినవాడికైతే 25 పర్సంటు, ఇటువంటి అనుచితమైన నిబంధనలు ఎవరు ఇస్తున్నారని అడుగుతున్నాను. ముందుగా తొందరబాటుతో లేకొవర్ అన్నారు. తరువాత డబ్బు లేదు అన్నారు. ముందు చూస్తే నుయ్యి. వెనక చూస్తే గొయ్యిగా వుంది. కర్మ. అనుభవింపక తప్పదు. ఇక, ఆర్డినెన్సుల విషయం చెప్పాలంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత the total number of Ordinances issued was 18.

Some of the top officials were also transferred, Some officials have gone on leave. సూర్యనారాయణగారిని ఎక్సైజ్ కమీషనర్‌గా వేశారు. Again, he was transferred. What are the reasons for the transfer? You may put him in State Archives. In your wisdom, you yourself brought the honest officer Mr. K.V. Suryanarayana into excise and you have again transferred him for your own reasons. Mr.Arjuna Rao was also brought from Vizag and was again transferred. అలాంటి అధికారులకు మీరిచ్చే బహుమానం ఇదేనా అని అడుగుతున్నాను. what is the image of Mr. Suryanarayana and Mr. Arjuna Rao in the minds of the people?

Secondly, you have suspended some I.A.S. officers. It is good But you have not suspended them on good grounds.

1981 లో ఉస్మానియా యూనివర్సిటి పరీక్షలో కాపీ చేశారని ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరును సస్పెండ్ చేశారు. ఈ ప్రభుత్వం కరప్షన్‌ను ఎలా టాకిల్ చేస్తుందని అడుగుతున్నాను.

Mr. M.V.S. Prasada Rao was suspended on frivolour charges, not on better charges. This Government, under the nose of the Chief Minister suspended Mr. Prasada Rao on frivolour grounds. The entire State and the country is watching you. కోర్టు ట్రై ఇస్తే ఇంకో కారణంపై సస్పెండ్ చేశారనుకోండి. ఎందుకు పరిస్థితులు యిలా చారిత్రిస్తున్నాయో అర్థం కావడం లేదు.

ఇక, లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తే చాలా బాగున్నదని నా మిత్రుడుఒకరు చెప్పారు. బాగానే వుంది. మొన్న మన హౌస్‌లో ఏదో జరిగింది కాని బాగానే వుంది.

I want to give the details of the law and order situation in our State with reference to the past year.

	1982 (Full Year)	1983 (First 6 months)
No. of Murders and Rapes	222	169
No. of Kidnappings.	246	211
No. of Decoities	307	195
No. of Police firing	43	28

వీటికి ఏమి సమాధానం చెబుతారు. పోలీసు అధికారులను ఎందుకు శుజాల మీద వేసుకుంటున్నారు.

I do not say that Sri N.T. Rama Rao is only responsible. It is collective responsibility and the Government should seriously think about this law and order situation.

చాలా మంది చెబుతున్నారు. కొత్తవారు, అనుభవం తక్కువ అని అంటున్నారు. వంట చేయటానికి వచ్చిన మనిషి వంట మీదగానే ప్రవర్తించాలి. నేను కాలేజీలో చదువుకున్నాను, నాకు వంట ఏమి వచ్చు అంటేలాభం లేదు. You came to rule the State. You came to give better administration. So, you must look into all the subjects of administration, police, law and order, Irrigation, Education, etc.

ఈ రోజు పోలీసు శాఖ మాత్రం చాలా బాధాకరంగా వుంది.

At the same time, I am compelled to the comment that the Law and Order situation is not under the control of the Government.

ఆ పరిస్థితి లేదని స్పష్టంగా మనవిచేస్తున్నాను. ఒంగోలులో ఒక స్త్రీని నడివీధిలో వివస్త్రను చేసి తీసుకు వెడుతుంటే. What is that this Government has done?

In West Godavari, one boy in the public street, in the day light, at 10-30 a.m. forcifully took away a girl and even after the lapse of 3 days, there is no trace for her. Now Decoities in and around Hyderabad.ఆంధ్ర ప్రదేశ్‌లో అన్న పరిపాలన వచ్చిన తరువాత, The support extended to the police is detrimental to the welfare of the public. హైదరాబాదులో డెకాయిటీస్ పరిస్థితి చెప్పాలంటే, Everyday, therearedecoities In and around Hyderabad and in the State of Andhra Pradesh, these decoities are to be controlled. వెంకయ్యనాయుడుగారు ఏదో మాట్లాడుతు వుంటారు అనుకుంటే I am sorry. I am having every respect to the honest and dedicated police officials. But my complaint is that they are not performing their duties as expected. ఆదీ ఎన్.టి. రామారావుగారి చేతుల్లో లేదు. అయినా తగ్గించాలి.

When we are complaining about these atrocities, we only feel that you will try to reduce them. సీరియస్‌గా రియాక్ట్ అయితే తగ్గుతుంది. నేను ఎందుకు హెచ్చరిస్తున్నానంటే తప్పు చేసిన వారిని ఆదరించి, బెదరించి, అవసర మైతే తొలగించి పరిపాలన సక్రమంగా చదవాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. ఇది పర్సనాలిటీ కూడా గమనించాలని కోరుతున్నాను. కన్సల్‌టేటివ్ కమిటీస్ వున్నాయి. నేనొకసారి ముఖ్యమంత్రిగారికి చెప్పాను. I have told about these Consultative Committees in the Opposition Members Meeting ఈరోజు వరకూ వేయలేదు, ఈ కమిటీలు ఎందుకు అని అనుకున్నారేమో వాకు అర్థంకాదు. ప్రతిపక్షనాయకులతో చర్చల విషయం. మేము మాట్లాడాముగదా, అంటే ఏమి మాట్లాడారు? మాతో మాట్లాడము అని చెబితే యీ ప్రభుత్వం వచ్చిన తరువాత మమ్మల్ని ఎన్నిసార్లు పిలిచి మాట్లాడారు అని అడుగుతున్నాను. Are you finding our faces so ugly? మా ముఖాలు మరీ అంత అసహ్యంగా వున్నవా? ఢిల్లీలో వున్నవారిని సుందరముఖారవిందాలా? When you want to run the show, you must have good rapport with the opposition leaders? మమ్మల్ని పిలిచినంత మాత్రాన మేము పొంగి పోయేది లేదు, ఎన్.టి. రామారావుగారు యిక్కడికి రాకముందు ఆయనను మేము సినిమాల్లో చూశాము. We are not crazy of seeing him? It is the minimum courtesy that he should consult the opposition members to clear the mis-understandings. ఆ పని మీరు చేశారా? ఎన్.జి.ఓ. ల సమ్మె జరిగింది, ఒకసారి పిలిచి మాట్లాడితే ఏమి పోయేది తెలుగు గంగను సైనలైజు చేసారు, ఒకసారి పిలిచి మాట్లాడితే ఏమైనా పోతుందా? ఏమిటి యీ పట్టుదల? ఆ పట్టుదల మీద నిలబడలేకపోయారనేది నా బాధ. పట్టుదల అంటే భీకరం చూపిస్తున్నారు, అవసరం వచ్చేసరికి ఆ పట్టుదలను వదలివేస్తున్నారు. అయ్యా, in the interests of the State, he must have consultations

with he opposition leaders. Even my enemy Chief Minister Dr. Chenna Reddy called for the Opposition Leaders Meeting. ఎంతో కాలము కష్టపడి, శ్రమించి, తిట్లు తిని, దెబ్బలు తిని, ఢిల్లీకు వెళ్లి తంటాలు పడిన తరువాత ఆ ప్రభుత్వం పోయి మీరు యిక్కడికి వచ్చేదానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం, ప్రతిపక్షాలు యిద్దరు కూడ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించారనేది గుర్తుపెట్టుకోవాలి. అందువల్ల We have vested interest in your continuance but not at the cost of the people's welfare? మీరు ఒక అడుగు ముందుకు వేసి రెండు అడుగులు వెనక్కు వేసే పద్ధతిని నేను హర్షించను. సంజయ్ ఆటో మొబైల్ ఎకాడమీ క్లోజు అన్నారు, నెక్స్టు డే ఓపెన్సు. స్టూడెంట్సు మెస్ స్కాలర్‌షిప్స్ రెడ్యూస్డు, నెక్స్ట్ డే రెస్టోర్డ్. ఎన్. జి. ఓస్ స్ట్రయిక్ అపోజ్డు, నెక్స్టు డే యాక్సెప్టెడ్ you have gone one step forward and gone back two steps, చూడండి. గో స్లో అంటే అన్నగారు చెప్పారు, నో, 20వ శతాబ్దములో గో స్లో ఏమిటీ జెట్ స్పీడ్‌తో పోవాలన్నారు. Whether you go slow or go with jet speed, you must see the welfare of the people first. అందువల్ల యీ ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఇక డొనేషన్సు విషయం. I must say Sir, that we have got wonderful Ministers. కొత్తవారు వచ్చారు,కొత్త కేరక్టర్సుతో మనము ఏమీ అడిగినా సరే. ఓ. కె. ఐ విల్ సీ అంటారు ఆనంద గజపతిరాజు గారు. అన్నింటికి ఓ. కె. ఐ విల్ సీ. మహేంద్రనాథ్ గారు అన్నింటికి మంచిది మంచిది, చూస్తాము అంటారు. నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు న్యాయం చేస్తామంటారు. నల్లప రెడ్డిగారు న్యాయం చేస్తామని, మహేంద్రనాథ్‌గారు మంచిదని ఆనంద గజపతిరాజు గారు అన్నింటికి ఓ. కె. అంటే పరిపాలన జరుగుతుందా అని అడుగుతున్నాను. మనకు వర్కులేని వాళ్ళను మంత్రిగారు వున్నారు. టాక్సేషను స్పెషలిస్టు ఫైవాన్స్ మినిస్టరు, ఎడిషనల్ రిసోర్సెస్ మొబిలైజ్ చేస్తామంటున్నారు మొబిలైజేషను ఎక్సపర్టు, ఒప్పుకుంటాము. He is a mobilisation Expert, వండర్‌ఫుల్ మినిస్టర్లు వచ్చారు మనకు. చెట్టుకు కట్టి కొట్టండి అన్నాడు ఒక మంత్రిగారు తప్పు చేసినవారిని చెట్టుకు కట్టి కొట్టండి, డోంట్ వర్రీ అన్నాడు, వెంటనే నెక్స్టు డే వెళ్ళారు పిల్లకాయలు నెల్లూరు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజ్ ఆఫీసుకు, నెల్లూరులో ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి ఆఫీసరు అవినీతి పని చేస్తే మంత్రిగారు వచ్చి స్వయంగా చెట్టుకు కట్టి కొట్టండి అన్నారు. లేబరు మినిస్టరు యం. రామచంద్రరావు. He has got wonderful idea, ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో 18 లక్షల మంది నిరుద్యోగులు వున్నారా, వానిని తొలగిస్తానన్నాడు. నైటకు కూర్చున్నాడు, నెక్స్టు డే మార్నింగ్ ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టాడు, 18 లక్షలా, "This is all bogus" "The Number of unemployed in the registers came from 18 lakhs to 10 lakhs" అని చెప్పాడు. 75 పర్సంటు భోగస్ అన్నాడు పాపం. 75 పర్సంటు ఎంప్లాయిమెంటు రోల్స్‌మీద వున్నవారు భోగసే అని ఎంప్లాయిమెంటు డిపార్టుమెంటు మంత్రి చెబితే నవ్వు వుంటారా ఏడ్వమంటారా ఆ అతి తెలివికి. చెట్టుకు కట్టివేసి కొట్టండి అ

ఆధికారిని అన్నాడు, ఆ అధికారి సంగతి ఆ తరువాత మంత్రిగారు మరచిపోయారేమో నాకు తెలియదు. ఏమైనా ఆ అధికారిని చెట్టుకు కట్టి కొట్టారా లేపోతే చెట్లకొరకు వెదుకుతున్నారో, ఎందుకంటే మన ఫారెస్టు డిపార్టుమెంటు మంత్రిగారు ఫారెస్టును కట్ చేయిస్తున్నారు. అంతా కటింగ్, ఒక ప్రక్క కటింగ్ మరో ప్రక్క ప్లాంటింగ్. ఒక ప్రక్క కటింగ్ చేస్తు మరో ప్రక్క యక్లిప్టస్ ప్లాంట్స్ మరో ప్లాంట్సు వేసుకుంటూ పోతాము. డబ్బు యిస్తుంది సెంట్రల్ గవర్నమెంటు. ఇందిరా గాంధీగారు చెప్పారు, రాబోయే రోజుల్లో రు. 200 కోట్లు యిస్తాము ఫర్ దిస్ సోషల్ ఫారెస్టేషను అని ఒక ప్రక్క వున్న చెట్లను కట్ చేయడం మరో ప్రక్క లేనివాటిని ప్లాంటు చేయడం. దిస్ యీజ్ ది ప్రోగ్రాం ఆఫ్ ది ఫారెస్టు డిపార్టుమెంటు. పాపం ఆ మంత్రిగారికి బహు భార్యాత్వం. భార్య అంటే అసలు భార్య కాదు, క్షమించాలి. ఆయనకు ఏడు పోర్టుఫోలియోస్, అటు చూస్తే కోఆపరేషను, యిటు చూస్తే అగ్రికల్చరల్ ఆపరేషను, ఎవరు పిలుస్తారు ఎప్పుడు ఎక్కడ వుంటాడో ఆయనకే అర్థం కాని పరిస్థితి. అయోమయ పరిస్థితి. యానిమల్ హస్బెండ్రి ఎంత పెరిగిందో తమకు తెలుసు, ఆంధ్ర ప్రదేశ్ లో అగ్రికల్చరల్ పొటెన్షియల్ ఏవిధంగా పెరిగిందో మీకు తెలుసు. How many activities we are undertaking today? For such an upcoming Minister, if you give 7 portfolios, how can he do justice? ఎట్లా లాగుతాడు, బరువునుబట్టి మనిషికి వేయాలి, యివ్వకూడదని నేను చెప్పడం లేదు. సమర్థుడు కాదు అనడం లేదు, పాపం కష్టపడుతున్నాడు He is trying to do his best. At the same time, some departments are suffering. మా మిత్రుడు శ్రీనివాసులు రెడ్డిగారు న్యాయం చేసే మంత్రి వున్నారు. పాపం ఆయనకు మేజరు యిరిగేషను, మైనరు యిరిగేషను, మీడియం యిరిగేషను, పబ్లిక్ వర్క్సు, రోడ్స్ అండ్ బిల్డింగ్సు, యిప్పుడు లెజిస్లేటివ్ ఎఫేర్స్, యివి అన్నీ యిచ్చారు. రాత్రి పగలు అంతా శ్రమించినప్పటికి కూడ యీ డిపార్టుమెంట్సు ఫైల్స్ పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రిగారి పరిస్థితి చూడండి. వారివద్ద ఎన్ని పోర్టుఫోలియోస్ వున్నవి? ఫైల్సు ఏ విధంగా డిస్పోజ్ అవుతున్నాయో చూడండి. నేను యిప్పటివరకు ఎన్. టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వారికి అధికారికంగా 22 ఉత్తరాలు వ్రాశాను. 22 ఉత్తరాలకు సమాధానం వచ్చింది. యింగ్లీషులో సమాధానం వచ్చింది, అయినా పర్వాలేదు. కాని ముఖ్యమంత్రి గారి నుండి వచ్చిన సమాధానం ఏమిటి? వెంకయ్యనాయుడు గారు. మీ వుత్తరం అందింది, యీ వుత్తరమును యిండస్ట్రీస్ డిపార్టుమెంటుకు పంపించాను మీ వుత్తరమును స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ డిపార్టుమెంటుకు పంపించాను, మీ వుత్తరాన్ని ఫలానా ఎస్.పి గారికి పంపించాను. అంటే ముఖ్య మంత్రిగారు చేసే పని పోస్టాఫీసు పనా? టైప్సమిషన్ పనా? ఓ.కె. He has sent the letter to them. యీ 8 నెలల్లో not even a single letter of mine was replied as expected. For example, I have addressed 9 letters

to the Health Minister. మంత్రిగారి ఆరోగ్యం బాగుంది. కాని శాఖ ఆరోగ్యం బాగా లేదు. అనారోగ్యశాఖకు ఆరోగ్యకరమైనటుంటి మంత్రిగారు వున్నారు. He must rise to the occasion and improve the department. In the Hospitals, they said "work to rule". తిష్ఠవేసుకొని కూర్చున్నారు, కదిలించేవాడు లేదు, ఆదిలించేవారు లేదు, బెదిరించేవారు లేదు. ఎవరిని చూచినా భయం లేదు, భక్తి లేదు, ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసేది లేదు, భర్తీలో వున్న వారు పని చేసేది లేదు, పని చేయకపోతే అదిలించేవారు లేదు, మంత్రిగారు అకస్మిక తనిఖీలు చేశారన్నారు, అకస్మిక తనిఖీలవల్ల లాభం లేదు. వర్షం పడితే దున్నపోతు కదులుతుందేమో గాని నిదర్శి పోతున్న డిపార్టుమెంటును కదలించడానికి ముళ్ల కర్ర లాభం లేదు. ఇంకా గట్టి కర్ర తీసుకోవలసిన అవసరం వుంది, You must take stern steps to improve the department. ఇవాళటి వరకు జరుగుతున్న పరిస్థితి ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. మీరేమో ప్రైవేటు ప్రాక్టిస్‌ను బ్యాన్ చేశారు, వారు కోర్టు నుండి తెచ్చుకున్నారు, ఇప్పుడు జరుగుతున్న పరిస్థితి ఏమిటి? ఇవాళ వారు చెప్పేది, మీరు ఏమి చేశారు, ప్రాక్టిస్‌ను బ్యాన్ చేశారు, ఓ.కే. కమాన్, వర్క్ టు రూల్ అన్నారు. వారిని పిలిచి మాట్లాడారా? పరిస్థితిని అదుపులో పెట్టడానికి ప్రయత్నం చేయరనేదే నా బాధ, దాని గురించి ఎందుకు ఆలోచించరు? You must consider as to how to improve your department. అది ఎందుకు ఆలోచించడం లేదు? పరిస్థితి బాగుందని ఏ మంత్రి అయినా చెప్పగలడా? లంచగొండితనం గురించి యీ ప్రభుత్వము వచ్చిన తరువాత చాలా గట్టిగా చెప్పింది. అవినీతి నా మొదటి శత్రువు అన్నారు ఎన్. టి. ఆర్., అంజయ్యగారు అదే మాట అన్నారు పాపం. అవినీతి నా మొదటి శత్రువు అని. కాని అవినీతి పరులను అమ్మ మాట వినకలేక ఆఖరుకు కేబినెట్‌లో వేసుకున్నారు. I respect him. I also pity him. పెద్ద మనిషి పాపం, పూర్తిగా అధికారం ఆయన చేతిలో లేకుండా పోయింది. ఆయన చేతిలోనుండి పోయిన తరువాత అధికారమే లేకుండా పోయింది అమ్మ చేతినుంచి ఆంధ్రిపరిదేక్‌లో. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత what are the steps taken in this Department to route out the corruption? కరప్షన్ తగ్గిందని ఎవరినైనా చెప్పమనండి. మొదట్లో చెప్పారు, యింకేముంది నస్తున్నాడు ఎన్. టి. ఆర్. ఆ వేషములో వస్తున్నాడు, యీ వేషములో వస్తున్నాడు గడ గడా అన్నారు, కాగితము పెట్టాలంటే భయం వేసింది వారం రోజుల పాటు. ఇవాళ పరిస్థితి ఏమిటి? ఎన్.టి.ఆర్ వచ్చాడు, రిస్క్ ఎక్కువగా వుంది, అందువల్ల లాభం లేదు, ఇంకా

ఎక్కువ ఆపరేటు చేస్తేగాని లాభంలేదు రిస్క్ యీజ్ మోర్, అందుకని రేటు ఎక్కువ, అవినీతి పడుతుంటే నేను యముండను అన్నాడు యింకేముంది ఒకేసారి యమలోకం పోతాము గా బట్టి ఆ పోయే లోపల సర్దుకుందామని చూస్తున్నారు. పరిస్థితి నిజమే. అది మీ చేతులలో లేదు. What are the steps you have taken. One man can't do all this. యాంటి కరప్షను బ్యూరో ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఏమి చేసారంటే ధర్మ మహామాత్రకు నివేదించారు. అడిగిన వాని కల్లా ధర్మమహామాత్ర. మాత్రవేస్తే ధర్మం వచ్చేపని అయితే అంత కన్నా కావలసినది మీ లేదు. కాని ధర్మం మాత్రతో వచ్చేది కాదు. They have machinery at district level, they have got Collector, they have got S.P. They have got A.C.B. branches at every district Give them targets. మీ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు చాలా ఉత్సాహపూరితంగా పని చేస్తామని అన్నారు. ఈనాడు ఆ ఉత్సాహం కూడా పోయింది. అది అయిన తరువాత "ఈనాడు" పత్రికతో ఎట్లాగ తగాదాలు పెట్టుకోవాలి, శ్రీ గోపాల్ సంగతి ఏమి చేయాలి, శ్రీ వెంకయ్య నాయుడుని ఎట్లాగ ఎదుర్కోవాలి అనే విషయాల మీద కాన్సెంట్రేషను పెరిగిపోయింది. వారు అధికారంలోకి వచ్చిన తరువాత మొదట్లో అక్కడక్కడ కొన్ని ఫెయిర్ ప్రయిస్ షాప్స్ మీద ఎటాక్ చేసినట్లు వచ్చింది. ఎటాక్ చేయమని నేను అనడం లేదు. తప్పులను అధికారుల దగ్గర పెట్టాలి. అధికారులను అక్కడికి తీసుకొని వెళ్ళి వాటిపైన దాడి చేయించి బుక్ చేయించవలసిన అవసరం ఉంది. బందిపోట్లు పెరిగినా, అవినీతి పెరిగిపోయినా అన్నా తమ్ముడు-మన కోపై లెట్ శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారు చేస్తున్న పని ఏమిటి ? అన్నా ఇది పెన్నుపోటా, పెన్ పోటా అని. నేను ఒక విషయము మనవి చేస్తాను. అన్నా, ఇది పెన్నుపోటో, పెన్ పోటో తరువాత చూసుకోవచ్చును కాని ముందు బందిపోట్ల సంగతి చూడండి. ప్రజలు చస్తున్నారు. ముందు జనం సంగతి చూసి తరువాత వారి సంగతి వారు చూసుకోండి, మాకేమీ అభ్యంతరం లేదు. మీకేమైనా ఉంటే సెటిల్ చేసుకోండి, మీకేమీ లేకపోతే సంతోషం, మాకేమి అభ్యంతరం లేదు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత నెల రోజులలో నాతో సహా మా మంత్రులయొక్క ఆస్థి పాస్తుల వివరాలను సభ ముందు పెడతామని ముఖ్యమంత్రిగారు అన్నారు. జనవరి 9 నుంచి ఈ వేళటి వరకు నెల పూర్తి కాలేదా ? వారు అన్న నెలకు ఎన్ని రోజులో మీరైనా కనుక్కొని నాకు చెప్పమని అడుగుతున్నాను. అన్న ఒక మాట చెప్పాడు, ఓడిపోయిన వారికి లెజిస్లేటివ్ కౌన్సిలు ఒక దొడ్డిదారి అని. అటువంటప్పుడు ఎందుకు ఈ లెజిస్లేటివ్ కౌన్సిలు రద్దు చేయకూడదని అన్నారు. మంచిది అనుకున్నాము. ఓడిపోయిన వారికి ఈ పబ్లిక్ సర్వీసు కమీషను ఒక దొడ్డిదారా అని అడుగుతున్నాను. వారి పార్టీ తరపున ఎలక్షన్స్‌లో నిలబడి ఓడిపోతే ఆయనను తీసుకొని పోయి పబ్లిక్ సర్వీసు కమిషను మెంబరుగా వేసారు. ఇలాంటి పనులన్నీ చేయడం ద్వారా ప్రజలలో వారి ప్యాంకు బాలెన్సు తగ్గిపోతున్నది? శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారి బడ్జెటులో వారి ప్యాంకు బాలెన్సు పెరగవచ్చు కాని ప్రజలలో

మీ బ్యాంకు బాలెన్సు తగ్గిపోతున్నది ఇంత తొందరగా బ్యాంకు బెలెన్సు తగ్గవలసిన పరిస్థితి వస్తుందని అనుకోవడం లేదు. సామాన్య ప్రజలు ఇంకా పూర్తిగా విషయాలు అర్థం చేసుకోలేదు. In fact I was telling yesterday. Some people have misunderstood me when Mr. Gopal tried to imitate N.T. Rama Rao, the Chief Minister. I am one who felt insullted. We thought we should condemn his action. Before we condemned they have attacked him. Nobody is happy. Even my friend Mr. Jaipal Reddy is not happy with the dress Mr. Gopal is wearing. Nobody can approve of such type of tactics in the House, but at the same time democracy has given them a right. Democracy has given them a provision. You must respect democracy though you don't like it. That is the spirit of democracy. For the same Pandit Nehru, Mahatma Gandhi and people like Alluri Seetarama Raju and Tanguturi Prakasam Pantulu and Tenneti Viswanadham have sacrificed their lives. We have extended our moral support to Gopal. It is not for his dress, not for his speech, not for his action. I condemned his defection I demanded his resignation also, if at all he is abiding by Telugu Desam party one of my partymen had defected in Visakhapatnam. One of my partymen defected in Rajkot. We have organised demonstrations and we have given moral pressure. We have given a call for bandh of Rajkot city. We made the Corporator to resign and then we referred it to public. It is the people's final verdict that would decide it. If you adopt the same tactics without entering into M.L.As quarters, without burning his effigy nobody should have pointed out that mistake, but today what have you done in the name of democracy? I can't say it is out. It is on the process. We are aware of it but at the same time the intelligentsia, the people, the political circles, the employees, the newspaper-reading section, they are having second thinking. They have started doubting your actions and reactions. Beware of this activity that is going on. Beware of this new development. You remember your election pledges. I am requesting the members of the ruling party that each of you must have one copy of your election manifesto and one set of speeches delivered by N. T. Rama Rao during his election campaign. శ్రీ వెంకయ్యనాయుడు ఏమి మాట్లాడాడో అప్పుడు దానిలో అది ఉందో లేదో చూసుకోండి. శ్రీ మదనమోహన్ గారు మాట్లాడినప్పుడు ఆ మాటలు చెప్పారో లేదో చూసుకోండి. చెప్పనివి మేము అంశే మమ్ములను విమర్శించండి. మీరు ఇచ్చిన ఎన్నికల ప్రణాళికను మీరు అమలు పరచలేకపోతే ఆ ఎన్నికల ప్రణాళికను అమలుపరచాలని శాసనసభ ద్వారా కాని శాసనసభ బైట కాని మేము ఒత్తిడి తీసుకొని వస్తే మీ పార్టీ సభ్యులు ఎక్కువమంది ఉన్నారని మమ్ములను మాట్లాడనీయకుండా చేస్తామని అనుకుంటే అది చాలా పొరపాటని మనవి

చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీయొక్క నియంతృత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ యొక్క అప్రజాస్వామ్య పద్ధతులను మేము ఎవిధంగా ఎదుర్కొన్నామో మీకందరికి తెలుసు. అప్పుడు మీరుబైటఉన్నారు, మేము పోరాడుతూ ఉంటే మీరు సంతోషిస్తున్నారు. మా పక్కన 60 మంది సభ్యులు ఉంటే చివరకు 6 మంది కూడా మిగలలేదు. అందరూ పాలకపక్షం పక్కకు వెళ్లిపోయారు. పాలకపక్షం పక్కన ఉన్న సభ్యులు బెంచీలు కొట్టారు, రండిరండి అని. అప్పుడు నేను ఒక విషయం చెప్పాను డాక్టరు చెన్నారెడ్డిగారూ, మీ పడవ మునిగిపోతుందని చెప్పాను. తరువాత ఆ పడవ మునిగిపోయింది. ఆ రోజున కూడా మేము ఏమీ బాధపడలేదు. ఆపోజిషనులో ఉండి విమర్శించినవారు పాలకపక్షంలోకి వెళ్లి మంత్రులు కూడా అయిపోయారు. తరువాత మాజీ మంత్రులు అయిపోయారనుకోండి, సహజం, అయిపోతారు, మాజీ కానన సభ్యులు కూడా అయిపోయారు. అందుకోసం నేను ఈవేళ ఒక విషయం మనవిచేస్తాను. తమరు ఆలోచించండి. ప్రభుత్వ యంత్రాంగాన్ని స్పీడప్ చేయండి, ప్లానింగు పెట్టుకోండి, స్క్రీనింగు పెట్టండి. ఈవేళ ఆగష్టు 20. కొత్త కాలేజీలు పెట్టే విషయంలో ఒక మాట చెబుతాను. ఆ ఫైల్ను చీఫ్ మినిస్టరు నుంచి ఫైనాన్సు మినిస్టరుగారికి, ఫైనాన్సు మినిస్టరునుంచి ఎడ్యుకేషను మినిస్టరు గారికి, ఎడ్యుకేషను మినిస్టరునుంచి డైరక్టరుకు—ఈ విధంగా డైరక్షను లేని తిరుగుళ్లు ఏమిటి? డైరక్షను లేని తిరుగుళ్లు ఎందుకు? ఆగష్టు 20వ తేదివరకు ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఎలిమెంటరీ స్కూళ్లు గురించి చెబుతాను. I have written a letter to the Education Minister about opening of 11 new elementary schools in my constituency some 3 or 4 months back. I met the Secretary, Joint Secretary, I met the Director of Higher education, Joint Director. I met the Minister. I met the D.E.O. I got the resolution passed in Zilla Parishad, Nellore. You know what has happened till now. The minimum requirement of getting a report from the Deputy Inspector of Schools, Udayagiri taluk is not yet done. నేను మంత్రిగారిని అడిగితే O. K. I will see. What is it 'I will see'. If you won't feel they will feel. That is my difficulty. That is my worry. People will see you after sometime. అందుచేత మీరు తమ పద్ధతులు మార్చుకోవలసిన అవసరం ఉంది. మిడ్ డే మీల్సు పథకాన్ని శ్రీ భవనం వెంకట్రాంగారు ఎత్తున్ను ముందు పెడుతున్నామని చెప్పారు. ఈ మిడ్ డే మీల్సు ఎలతున్ను అయిన తరువాత మిడిల్లో పోతుందని నేను చెప్పాను. నో, నో, మిడ్ డే మీల్సు కంటిన్యూ అవుతుందని అన్నారు. ఆయన మధ్యలో పోయారు కాని మిడ్ డే మీల్సు కంటిన్యూ అయింది అనుకోండి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అది ఇంప్రూవ్ అవుతుందని అనుకున్నాను. ఈవేళ చిన్న పిల్లలు వెళ్లి అన్నానికి కూర్చుంటే నీవు రెడ్డివి, నీవు కమ్మాడివి, నీవు బ్రాహ్మణుడివి. నీకు భోజనం లేదు, నీవు లే అని అంటే చిన్న పిల్లల లేత హృదయాలలో ఎటువంటి విద్వేష భావాలు కలుగుతాయో శ్రీ ఎన్. టి. రామారావు కాని ఆయన మద్రాసునుంచి అరువు తెచ్చుకున్న వైద్యనాథన్ కాని గుర్తించలేక పోయారా

అని అడుగుతున్నాను. Who is this wonderfull Vaidyanathan Sir? I just can't understand. He is an advisor to Andhra Pradesh Government. మద్రాసు నుంచి వచ్చారు. ఏమి, ఇక్కడలేరా? ఆంధ్రప్రదేశ్ గొడ్డు పోయిందా అని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, ఇంకోక రాష్ట్రం అని కాదు. You know that my party believes in the unity of this country. అటక్ నుంచి కటక్ వరకు కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు సమస్త భారత దేశంలోని హరిజన, గిరిజన, కార్మిక, కర్షక, పీడిత ప్రజానీకం అంతా Irrespective of caste, creed, sex, religion and region we are all one. అనేది మా పార్టీ లక్ష్యం. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రాల వారీ ఉండాలని మేము కోరుతున్నాము. Today their party has roused the regional sentiments. It has roused the Andhra sentiment. అటువంటి పార్టీ ఈవేళ ఆంధ్రప్రదేశ్‌లో ఎవరూ దొరకక ఆంధ్రమాత గొడ్డుపోయినట్లుగా మద్రాసునుంచి సలహాదారుడుని తెచ్చుకుంటారా? What is the status of that adviser? What is the payment of that adviser? What is the status given to him? How is he empowered to look into the files? Has he taken oath from the Governor? ఈ ఎడ్వయిజరుకు క్యాబినెట్ యొక్క ముఖ్యమైన ఫైల్సు చూడడానికి అధికారం ఎవరు ఇచ్చారు? లా సెక్రటరీ నుంచి ఫైలు రాకపోతే లా సెక్రటరీ వెళ్ళి పోయాడు. Law Secretary was forced to go on leave, a good officer. ఆయన ఏమి ఎడ్వయిజు ఇచ్చాడో తెలియదను కోండి. because advises are not made known to the public or the opposition leaders. వారికి సలహా కావాలని అనుకుంటే ఇంటికి వచ్చి సలహా

12.00 noon. చెప్పమని అడగండి వాయుడమ్మగారిని పెట్టుకున్నారు. వారి కెపాసిటీని గురించి ఎవరూ కామెంటు చేయలేరు. వారు కె.ఎల్. రావుని పెట్టుకుంటామన్నారు ఆ మధ్య, మేమెవరము దీనిని కనీసం విమర్శించేటటువంటి పరిస్థితి ఉండేది కాదు. ఎవరినో తీసుకువచ్చి, ఆయన కెపాసిటీ ఆయన కేలిబరు, ఆయన కాండక్టు ఎవరికి తెలియకుండా ఆయనను వేసుకుని ఆయనకు ఒకఫోను, ఆఫీసు అన్నీ ఇచ్చి చేస్తే ఎట్లా? ఎవరు ఆ సలహాదారుడు, ఆయన స్టేటస్ ఏమిటి? అటువంటి ఎడ్వయిజర్సుని వేసుకోడానికి కాన్‌స్టిట్యూషన్‌లో ఉన్న ప్రొవిజను ఏమిటి? ఆతనికి ఫైల్సు పంపడం ఏమిటి? నాకు అర్థము కావడం లేదు. ఆర్థిక మంత్రి గారిని దయజేసి తెలియజేయమని అడుగుతున్నాను. ఇక లోకాయుక్త. ఆది మన లోకంలో ఉందో, తెలుగు దేశంలో ఉందో భారత దేశంలో ఉందో తెలియదు. ఎక్కడ ఉందో దానిని తొందరగా తెప్పించండి. ముఖ్యమంత్రి గారు కూడా నేను కూడా దానిలో చేరతాను అని అన్నారు. అట్లా చేసి వో బడీ ఈజ్ ఎబౌ లా అనే ఫీలింగు క్రియేటు చేయమని కోరుతున్నాను. పొలిటికల్ కరప్షన్ గురించి ఇక్కడ చెప్పారు. మన వాళ్లు ఇప్పుడు ఏమి అంటున్నారు. అంటే ఇది 1988 జనవరి 6కి ముందు జరిగిందా 6 తరువాత జరిగిందా అని. అయ్యా, 6కి ముందు జరిగిన విషయాలు అనేకము ఉన్నాయి కదా. వీటిమీద

ఎందుకు ఏక్షను తీసుకోరు? ప్రశ్న వేయాలా ఎసంబ్లీలో దీనికి? ఎంక్వయిరీ వేస్తాను అంటే అడ్డము వచ్చింది ఎవరు? సిమెంటు కుంభకోణము విచారిస్తాను అంటే ఎవరు వద్దన్నారు? డ్రిల్ బిట్సు కుంభకోణము విచారిస్తాను అంటే వద్దన్నది ఎవరు? భూములు కుంభకోణము విచారిస్తాను అంటే వద్దన్నది ఎవరు? Pieces of legislation which was aimed at tackling land grabbing. It is living in cold storage of Government now. Am I right? ఈ చట్టములను శాసన బద్ధముగా చట్టబద్ధముగా ఏక్షన్ తీసుకోవడం కోసం ప్రయత్నం చేయాలి, అవి ఏమిటంటే ప్రతి ఒకరిని ఖనుమానించడం. అధ్యక్షా, నాకు బాధాకరమైన విషయం, మొన్న నేను మిత్రులు జైపాలరెడ్డి గారు మాట్లాడినప్పుడు రాజశేఖర రెడ్డి పైన, ఆయన పి. సి. సి. ప్రెసిడెంటుగా ఉన్నారు కాబట్టి రాజకీయంగా మాకు శత్రువు కాబట్టి మేము మావుసు కమిటీకన్నా ఏదైనా జుడిషియల్ ఎంక్వయిరీ వేస్తే బాగుంటుందేమో అని రీ థింకింగుకి మాత్రము నేను అప్పీలు చేస్తే, ఏమేమి మాట్లాడారో, ఎవరు వచ్చి కలిసారో అంటారు. ఏమిటి ఇది? మేము రాజశేఖర రెడ్డితో కుమ్మక్కు అయ్యేటటువంటి అధములము అని చెప్పి అనుకుని, వారు ఆ పరిస్థితికి వచ్చి నిజంగా కామెంటు చేయగలిగిన రోజు నేను తప్పనిసరిగా వారి ముందు ప్రణమించాలి. ఎందుకు మనిషి చెబుతున్నాడు, ఎందుకని ఆలోచిస్తున్నాడు అనే విషయం కూడా కనీసం ఆలోచించకుండా ఆవేశంలో ఉద్రేకంతో పనులు అన్నీ కూడా అవుతాయని అనుకుంటే పొరబాటు అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వంలో ఉన్న వారు చాల నిదానంగా ఆలోచించుకుని పరిధానంగా అడుగులు వేయవలసిన అవసరం ఎంతో ఉన్నది. ఆ అడుగులు వేసేటప్పుడు స్పీడుగా పోవాలి. ముందు ఆలోచించుకోవాలి. ఆలోచించకుండా పనులు చేసి తరువాత ఆవేశంతో బాధ పడడం వల్ల వచ్చిన ప్రయోజనం లేదు. అధ్యక్షా, ఒక్క ఉదాహరణ మాత్రం చేసి మీ దగ్గర శలవు తీసుకుంటాను. ఎన్.జి.జి.ఓస్ స్టయికు. ఎన్.జి.జి.ఓస్. స్టయికు విషయంలో మా మిత్రుడు బుచ్చయ్య చౌదరి చాల కష్టపడ్డాడు, మేము ఎంతో చాల బాగా చేశాము కదా ఎందుకు మీరు బాధ పడతారు అని అట్లా, ఇట్లా. ఎన్.జి.జి.ఓల స్టయికులో ముఖ్యమంత్రి కుదుర్చుకన్న ఒప్పందం, ఒక ఎగ్రిమెంటుకి రావడం అది అంతా చెడ్డ అని చెప్పి దానిని ఇప్పుడు నేను అంతా తిరగతోడి ముఖ్యమంత్రిని బాధ పెట్టడం నా ఉద్దేశం కాదు. కాని చరిత్రలో వచ్చిన ఒక విషయం మాత్రం మనం గుర్తు పెట్టుకోవాలి. కాని ఆ స్టయికు పీరియడ్‌లో ఎన్.జి.జి.ఓ ల మీద మన మిత్రులు ఉపయోగించిన భాష ఎట్లా ఉంది? స్టయికుకు వ్యతిరేకంగా వారు ఎటువంటి లాంగ్వేజి ఉపయోగించారు? తెలుగు దేశం పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు అయినటువంటి కోడూరి రామచంద్రరావుగారు ఎన్.జి.ఓ. లను సంఘ బహిష్కరణ చేయండి అని అంటే — ఆ సభలో కూర్చున్నటువంటి మంత్రి – మరచి పోయాను అధ్యక్షా, మనకు ఇంకో మంత్రి ఉన్నాడు వండర్ ఫుల్ మంత్రి, ప్రీఫింగు మంత్రి. జోలపాట పాడే జోగయ్య గారు. ఎన్.జి.ఓ.లు 90 పర్సంటు హాజరు, మరునాడు 91 శాతము, మరునాడు

98 శాతము అని మంత్రిగారు బ్రీఫ్ చేయడం. రోజూ సాయంత్రం జోలపాట. సమ్మె బాగా విజయవంతం అయింది అని, సమ్మె విజయవంతం అయిందని మంత్రిచెప్పుతాడా? అది ఏమిటయ్యా అని అడిగితే మా మిత్రుడు ఒక సమాధానం చెప్పాడు, మా మంత్రులు హానెస్టు అని. ర్యోజు అఫిషియల్ బ్రీఫింగు – ఆయన నమ్ముతుంలో జరిగితే కనీసం ప్రజాస్వామ్య వాదిగా ఒక క్యాబినెట్ మినిష్టరుగా ఈ రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన వ్యక్తిగా నాయనా ఇది తప్పు సంఘ బహిష్కరణ గురించి మాట్లాడకూడదు మనం అంతా కూడానూ అని చెప్పలేదు తప్పు చేసిన వారినే సంఘ బహిష్కారం చేయలేదు మనం. రేప్ చేసిన వానిని సంఘ బహిష్కారం చేయడం లేదు. మర్డరు చేసిన వారిని సంఘ బహిష్కారం చేయడంలేదు మనం. చేయవలసిన అవసరం ఉన్నప్పటికి కూడా స్మగ్లర్సుని సంఘ బహిష్కారం చేయడంలేదు మనం. కాని ఉద్యోగస్తులు ఏదో వాళ్ల కోరికలు కోరితే వారిని సంఘ బహిష్కారం చేస్తాము, పాలు ఆపండి, నీళ్లు ఆపండి అని మాట్లాడడం ప్రజాస్వామికమా అని నేను అడుగుతున్నాను. వారి పార్టీ వారు గట్టిగా మాట్లాడితిరి. వారి ఇష్టము వచ్చినట్లు అంతా అంటిరి. 90 శాతం ఉద్యోగస్తులు నిన్నటివరకు వారి యొక్క ఫేవరెట్సు. వారి మాటలవల్ల, వారి ప్రొవకేషన్ వల్ల దూరంగా జరుపుకున్నారు. ఈ వేళ డబ్బు ఇచ్చే ఉడవచ్చు ఏదైనా కూడా. ఏదో ఇద్దరు ముగ్గురు ఉద్యోగస్తులు సెక్రటేరియట్ దగ్గర చేరి ఎన్.టి.ఆర్. జిందాబాద్ అని అరచి ఉండవచ్చు. నాకు ఏమీ బాధ లేదు. చాల మంది అరుస్తున్నారు ఎన్.టి.ఆర్. జిందాబాద్ అని. నేను దానికి అసూయ పడడం లేదు. ఆయన వాళన్న చాల పెద్ద వారు. కాని ఈ విధమైనటువంటి పద్ధతి తీసుకురావడంవల్ల వారు ఆ పద్ధతికి వచ్చారు. మీరు ఆలోచించండి. ఈ లోపుగా వారు ఒక రోజు స్టేటుమెంటు ఇచ్చారు. మాకు ఆర్థిక పరమైన కోరికలు లేవు. మేము అడుగుతున్నది మా ఆత్మ గౌరవము, మేము సమ్మె చేసుకునే హక్కు మాత్రమే అని. అటువంటప్పుడు మరి ఏ గవర్నమెంటు అయినా ఏ మాత్రము కామన్ సెన్సు ఉన్న గవర్నమెంటు అయినా, ఆత్మగౌరవం కోసం చేస్తున్నారా, సమ్మె కోసమా, డబ్బులు అక్కరలేదా, ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా చేస్తున్నారా? అయితే రండి, మీరు డబ్బులు అడుగుతున్నారు అనుకుంటున్నాను, కాదా. అయితే రండి చేరండి, ఆర్డినెన్సు మీ కోసం పెట్టాను మీరు వద్దంటున్నారు కాబట్టి తీసివేస్తాను అని అనవలసింది. ఆ పని చేయకుండా అంతా అయిపోయిన తరువాత తప్పనిసరి పరిస్థితులలో వారితో మీరు ఒక ఎగ్రిమెంటుకి వచ్చి మేము అంతా బాగా చేశాము, ఎన్.జి.జి ఓస్ కి థాంక్సు. మా ముఖ్యమంత్రిగారు పెన్సు తీసుకుని చేయడంవల్ల ఎగ్రిమెంటుకి వచ్చింది అని ఆర్థికమంత్రిగారు చెప్పుకున్నారు. సెంటిమెంట్సు, ఫీలింగ్సు హార్టు అయ్యాయి. ఎమోషన్సు పెరిగాయి. సరే ఒక ఎగ్రిమెంటు వచ్చింది. దానిని స్వీకరించడం మా బాధ్యత. తొందరపాటుతో చెప్పి ఆ తరువాత వెనకడుగువేయడం వద్దు అని నేను మనవి చేస్తున్నాను. తరువాత మంత్రులు 15 మందితో పరిపాలన జరగడం కష్టం. మొదట ఎక్కువ

మంత్రులను వ్యతిరేకించింది నేనే. ఎక్కువ మంత్రులు ఉండడం ప్రాణాటని చెప్పింది నేనే. నా అభిప్రాయం చెబుతున్నాను. ఈ 15 మంది మంత్రులతో పరిపాలన సాగదు. ఎడ్మినిస్ట్రేటివ్ కమిటి రిపోర్టు ప్రకారం వారి నెంబర్సులో 10 శాతం మంత్రులుండవచ్చు. ఇది చెప్పడంలో నా ఉద్దేశం ఎవరికో మంత్రి పదవి ఇవ్వాలని కాదు. కాని ఈ బర్డెన్ తగ్గించవలసిన అవసరం ఉన్నది. ఇది ఒక సలహా మాత్రమే, రికమెండేషను కాదు. ఎంతమంది మంత్రులు ఉండాలి అనేది రూలింగు పార్టీ ఇష్టం ఎవరిని ఉంచాలి ఎవరిని పంపించేయాలి అనేది వారి లీడరు ఇష్టం. కాని ఫైల్సు క్విక్‌గా డిస్‌పోజల్ కావలసిన అవసరం ఎంతో ఉంది. సెక్రటేరియట్‌లోను జిల్లాలోను కూడా ఫైల్సు క్విక్‌గా మూవ్ కావడం లేదు. పీరు కలెక్టర్లు వ్రాసి ఇచ్చింది ఇక్కడ చదువుతారు. అక్కడికి వెళ్ళి స్క్రూటినీ చేయడానికి తగిన వ్యవధి వీరికి లేదు. వీరికి వాస్తు రెస్పాన్సిబిలిటీ ఉండడంవల్ల, అందుచేత ఇంకా కొద్ది మందిని కలుపుకోవడం మంత్రుల వనులు పోర్టుపోలియోలు కొంచెం పర్దుకోవడం అవసరం, పనులు జరగడం లేదు, గ్రీవెన్సు సెల్ పెట్టారు. అది బాగా పనిచేస్తున్నది అంటున్నారు. డిస్‌పోజల్ అంటే మనం ఇచ్చిన పిటిషన్ ఇంక్వొకనికి పంపడం, ఫారెస్టు డిపార్టుమెంటుకి పంపాము అనడం అదా? ఇన్ని పిటిషన్సు వచ్చినాయి వాటిని క్రిందకు పంపాము అనడం కాదు. మంత్రులు సంతకము పెట్టిన తరువాత కూడా క్రింద ఆర్డర్లు కావడం లేదు. చీఫ్ మినిష్టరుగారు స్వయంగా చెప్పిన ఒక ఉదంతం మీకు చెబుతాను. ఎగో పంపుసెట్లు మార్కెట్ రేటు కన్న రూ. 1250 ఎక్కువ అమ్ముతున్నారు పవిల్ అనే ఒక ఆర్గనైజేషను ఉంది ఫ్రాంట్లో రేటు ఎక్కువ ఉంది అని రైతులు ముఖ్యమంత్రిగారికి చెప్పారు. తిరుపతిలోను, చిత్తూరులోను. ముఖ్యమంత్రిగారు అది చాలా అన్యాయం దీనిని వెంటనే తగ్గించండి అని అన్నారు. మూడు నాలుగు నెలల క్రితం జరిగిందిది. ఏమి జరగలేదు, మరల మేము ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిగారితో జరిపిననమూవేశంలో మేమందరము ఈ పాయింటు రెయిజు చేస్తే అప్పుడే వారు సెక్రటరీగారితో చెప్పారు. అట్లా ఉండడానికి వీలు లేదు తగ్గించండి అని అన్నారు. అయినా అది జరగలేదు. మళ్ళీ అసెంబ్లీలో ప్రశ్నవేసి మీ దగ్గరికి పంపించవలసి వచ్చింది. పరిపాలన అట్లా నడుస్తూ ఉంది. అందువల్ల పరిపాలన మెరుగు చేయవలసిన అవసరం ఎంతో ఉంది. ఎడ్మినిస్ట్రేషన్ ఉషారుగా నడవవలసిన అవసరం ఎంతో ఉంది. ఒక ప్రక్క కరువు మరో ప్రక్క వరదలు ఈ ఇబ్బందులలో ప్రజానీకం ఉన్నప్పుడు ప్రభుత్వం స్లోగా చేస్తాము అంటే ఇది అయిన తరువాత అది చేస్తాను ఫస్టు సెట్ అయిన తరువాత సెకండు షూటింగుకి పోతాము అంటే అది చాలదు. ఇక్కడ అది కుదరదు. సైమల్టేనియస్ ఎక్టివిటీ కాంప్రిహెన్సివ్ కాంక్రీట్ ఆలోచన ఉండాలి. అటువంటి విధానం అవలంభిస్తారని ఆర్థిక శాఖామంత్రి తలపెట్టిన అదనపు పన్నుల భారాన్ని తగ్గించాలని పునరాలోచన చేయాలని కోరుతూ రాబోయే రోజులలో వారు వెయ్యబోయే పన్నులు తగ్గిస్తారని—కనీసం నా సలహాలు స్వీకరించి అయినా సరే—వారు చాల పౌరుషం గల వ్యక్తి, ఇది వరలో సి.ఎం. మీద ఒక మూవ్‌మెంటు పడిపారు అందుచేత పౌరుషం కలిగే మాటలు

అంటే వారికి కోరుకుం వస్తుందని కనీసం కోరుకుం తెచ్చుకుని అయినా సరే ధనవిభ్యత్తులో పన్నులు వేయకుండా వేసిన వాటిని తగ్గిస్తారని ఆశిస్తూ కలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. ప్రభావతి (సనత్‌నగర్):—అధ్యక్షా, మా ఆర్థిక శాఖ మంత్రి గారు సమర్పించినటువంటి ఈ బడ్జెట్‌ని సవినయంగా, సగౌరవంగా నేను సమర్థిస్తున్నాను. కాని ఇం కుముందు మన ప్రతిపక్ష నాయకుడు వెంకట్రస్వామి గారు చేసినటువంటి ఆరోపణలు వింటూ ఉంటే నిజంగా ఈ 8 నెలల కాలంలో ఏదైనా ఎక్కువగా అత్యున్నతంగా ఊహించుకోవడం పొరబాటు ఏమో ఒక్కసారిగా దిగజారిపోయినటువంటి ఎంతో క్రిందకు వెళ్ళిపోయినటువంటి ఆర్థిక వ్యవస్థను పైకి తీసుకురావాలి అనినా అన్ని వ్యవస్థలను చక్కదిద్దాలి అన్నా, ఉన్నటువంటి ఈ వాతావరణాన్ని ఒక ప్రశాంతమైనటువంటి పద్ధతిలోనికి తీసుకెళ్ళాలి అనినా దానికి సరిగా కొంత కాలం పడుతుంది కనుక మరి కొంత కాలం వేచి ఉన్న తరువాత ఈ ఆరోపణలు ఈ సమావేశంలో గాక వచ్చే బడ్జెట్ సెషన్‌లో చేస్తే సగౌరవంగా ఉండించగలిగిన స్థితిలోనికి మేము వస్తామని నేను ఆశిస్తూ ఉన్నాను. ఎందువల్ల నంటే ముఖ్యంగా ఆర్థికశాఖా మంత్రిగారు కేవలం అంకెల గారడి మాత్రమే చేసి చూపించారని అన్నారు గాని వీరు అంకెల గారడీతోపాటు మాటల గారడీ సమర్థవంతంగా కళ్ళకు కట్టినట్టుగా చూపించారు.

ఈ వాదు ఆయన ఆరోపించిన ఆరోపణలలో అనేకమైనవి గత కాలానికి కూడా చెందినవి. వీటికి బాధ్యత వహించాలని మేము అనడం లేదు. ఎందుచేతనంటే మేము ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్న వ్యక్తులము. శాంతియుతమైన పద్ధతిలో రాజకీయ వాతావరణాన్ని కొనసాగిస్తూ ప్రజాస్వామిక నైతిక విలువలను పైకి తీసుకురావాలనే ధృడ నిశ్చయంతో ముందుకు నడిచేటటువంటి మేము ప్రజాస్వామ్యాన్ని హర్షిస్తాము కాని ప్రజాస్వామిక పద్ధతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తామని అనుకోవడంలేదు. ప్రజాస్వామ్యానికి చక్కటి నిదర్శనగా యీ తెలుగుదేశం యొక్క పరిపాలన ఉండగలదనే ఆశాభావం మాలో ప్రతి ఒక్కరిలో ఉంది. అటువంటి వాతావరణాన్ని తీసుకొని రావడంలో మేము ప్రతి ఒక్కరము గట్టి కృషి చేస్తామనే విశ్వాసం ఉంది. పన్నులు ఎందుకు వేయవలసి వచ్చింది. ఆర్డినెన్సులు యెందుకు యివ్వవలసి వచ్చిందని ప్రశ్నించారు. అది ప్రశ్నించేముందు ఒక ఆర్థికపరమైన ఆలోచనకు వెళ్ళడం జరిగితే మన ఆర్థిక పరిస్థితి ద్రవ్యోల్బణ స్థితిలో ఉంది. రోజు రోజుకు ధరలు పెరుగుతున్నాయి. ఈ ద్రవ్యోల్బణాన్ని అదుపులో పెట్టాలంటే ఒకే సారిగా ధరలను తగ్గించాలన్నా, ఆర్థికాభివృద్ధి స్థితిలోకి వెళ్ళేటటువంటి యే ఆర్థిక వ్యవస్థ అయినా కొంతకాలం పాటు ద్రవ్యోల్బణ స్థితిని ఎదుర్కొని తీరాలి. ఒకేసారి కంట్రోలు చేయడం కష్టసాధ్యం అవుతుంది. ఈ ద్రవ్యోల్బణం ముందు మరింత తీవ్రతరం అవుతూ ఆ తర్వాత కింది స్థాయికి రావడం జరుగుతుంది. అని మన ఆర్థికశాస్త్ర సిద్ధాంతాలు చెబుతున్నాయి. అటువంటి ఆర్థిక

ద్రవ్యోల్బణం పెనుకబడిన స్థాయిలో ఉన్న సమయము ఒకేసారి ధరలను తగ్గించడం అంత సాధ్యం కాదేమో అనిపిస్తున్నది. ఆర్డినెన్సు రూపంలో మేము వేసిన పన్నులు సామాన్య జనానికి అడ్డంకులు కలిగించేవి కావు. సామాన్య జీవనానికి యే విధంగాను యిబ్బంది పెట్టేవి కావు మేమిప్పుడు ప్రోగామి పన్నుల విధానాన్ని అనుసరించడం జరిగింది. ఏవైతే సుఖవంతమైన వస్తువులు ఉంటాయో, యేవైతే సామాన్య మానవునికి ఉపయోగించని వస్తువులు ఉంటాయో వాటి మీద పన్నులు విధించినాము కాని ప్రతి మానవునికి అవసరమైన నిత్య జీవితావసరం వస్తువుల మీద యేమాత్రం పన్నులు విధించలేదు. దీనిలో ఒకవైపు ఆర్థిక వనరులు రాబట్టుకోవడమే కాకుండా సామాజిక నిత్య జీవితానికి చక్కటి అవకాశం కలిగిందని అనుకుంటున్నాము. ఎందుకేతంటే సమసమాజాన్ని అందించాలనే ధ్యేయంతో మనమంతా ముందుకు వచ్చినాము. ఆ దిశకు మైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని కలలు కన్నాము. వెంకయ్య నాయుడుగారు యింతకు ముందు అనేకమంది కృషి ఫలితంగా వచ్చిన అంటూ ఆంధ్ర రాష్ట్రం, అనేకమంది కృషి ఫలితంగా వచ్చిన ఈ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. అదేవిధంగా యే సమసమాజాన్ని స్థాపించాలని నెహ్రూ, గాంధీగార్లు కలలు కన్నారో ఆ సమాజాన్ని తీసుకు రావలసిన బాధ్యత యీ నాడు తెలుగుదేశం పార్టీకి వుంది కనుకనే ఆర్థిక పరమైన వ్యత్యాసాలను తగ్గించడం, ప్రజల మధ్య ఉన్న యీ ధనిక బీద వ్యత్యాసాలను తగ్గించడంకోసం సామాన్య ప్రజలకు మేలు చేసే విధంగా ఒక వైపున ధనికులనుంచి పన్నులు అధికంగా రాబట్టి దీనిని ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల క్రింద ఖర్చుపెట్టే విధంగా సామాజిక న్యాయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రోగామి పన్నుల విధానం మన ఆర్థిక మంత్రిగారు తీసుకున్నారు. దీనితో సామాజిక న్యాయం జరగతుంది. మరొక పక్కన ఆర్థిక వనరులు కూడా వచ్చి యీ నాడు లోటు బడ్జెటులో ఉన్నటువంటి యీ రాష్ట్ర బడ్జెటును మెరుగు పరచడానికి అవకాశం కలిగింది. ఇక ప్రజాస్వామ్యం మీద విలువవున్న ప్రభుత్వంవారు ఆర్డినెన్సులు ఎందుకు తీసుకువచ్చినారని ఆర్థిక మంత్రిగారిని ప్రశ్నించారు. కాని యీ నాడు మేము యీ తెలుగుదేశం ఎం.ఎల్.ఏ గా దీనికి సమాధానం చెప్పవలసివుంది. ఈ ఆర్డినెన్సులు తీసుకొని రావడానికి కారణం యేమిటంటే సమయం తక్కువగా ఉండడం వల్ల యీ శాసన సభ సమావేశాలు జరుగబోతున్నప్పటికి కొన్ని విషయాలలో శీఘ్రగతిని నిర్ణయాలు తీసుకోవలసి వచ్చిన సందర్భంలో యీ ఆర్డినెన్సులు తీసుకురావడం జరిగింది. కాని యీ ఆర్డినెన్సుల రూపంతో యెవరిని బాధించే ఆర్డినెన్సులు కావు. ఒకేసారి మంచి పనులు చేయాలంటే కొంతమందికి కష్టం కలిగించే పరిస్థితి కూడా వస్తుంది. కాని యే ధ్యేయంతో యిటువంటి కార్యక్రమాలు తీసుకున్నామని ఆలోచిస్తే మేము తీసుకున్న కార్యక్రమాలు యెవరినీ అవరోధాలు కల్గించేవి కావు అనుకుంటున్నాము. కాని వారు చేసిన విమర్శలు సహృదయంతో స్వీకరిస్తాము. వారిచ్చిన [illegible] తప్పనిసరిగా అచరించడం జరుగుతుంది. కాని మొత్తం [illegible]

మాట్లాడుతూ మీరు శిశువులు అన్నారు. నేను ఒప్పుకుంటున్నాను. ఏది అనుభవం లేక మేము పరిపాలనకు వచ్చి 8 నెలలు మాత్రమే అవుతుంది. మేము ఇప్పుడిప్పుడే పరిపాలనలోకి వస్తున్నాము. కనుక చిన్న చిన్నతప్పులు జరిగి ఉండవచ్చును. దానిని సరిదిద్దుకొనే విజ్ఞత, ఆలోచనా శక్తి మాలో ప్రతి ఒక్కరికీ ఉన్నాయని అనుకుంటున్నాను. మాకు నాయకత్వం వహిస్తున్న రామారావుగారికి మంచి చేయాలనే తపనతో యీనాడు దేశంలో వున్నటువంటి పరిస్థితులను ఆకళింపు చేసుకొని రాజకీయంగా సిద్ధాంతపరంగా ముందుకు వచ్చిన వ్యక్తి కాబట్టి స్వార్థంతో కాని, యేదో ఆశించికాని వచ్చిన వ్యక్తి కాదు. కనుక మీరు కోరుకున్న పనులు యీ నాడు తెలుగుదేశం ప్రభుత్వం చేయగలుగుతుందని ఆశిస్తున్నాము. ఈ బడ్జెటును చూస్తే యింతకుముందు కాంగ్రెసు పరిపాలనలో బడ్జెటు కన్నా, బలహీనవర్గాలకు, పీడిత, కార్మిక కర్షకులకు ఒక సముచితమైన స్థానాన్ని కల్పించి వారికోసం చేసిన బడ్జెటుగా సగర్వంగా చేర్కొనవచ్చు. మన ఆర్థిక వ్యవస్థ బాగా వెనుకబడింది. ఇప్పుడిప్పుడే ఆర్థికాభివృద్ధి ప్రగతి పథంలో అడుగు వేయుతున్న ఆర్థికవ్యవస్థ మన దగ్గర వనర్లు చాలా తక్కువ ఉన్నాయి. కోరికలు మాత్రం యెక్కువగా ఉన్నాయి. ఎంతోమంది ఆశలు పెట్టుకొని ఉన్నారు. ప్రతి వ్యక్తి యొక్క కోరికలను మన్నించవలసిన బాధ్యత ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నటువంటి వ్యక్తుల మయిన మా మీద ఉంది. కాని అందరి కోరికలను ఒకేసారి తీర్చడం సాధ్యం కాదు. కనుక మన దగ్గర ఉన్నటువంటి తక్కువ వనర్లు యెట్లా సర్దుబాటు చేసుకోవాలి తక్కువ వనర్లు యెక్కువ కోరికలు మధ్య ప్రత్యామ్నాయం యెట్లా చేయాలి? ఎంపిక ఎట్లా చేయాలి అనేది మన ముందున్న సమస్య కనుక యెక్కువ కేటాయింపులు దీనిని దృష్టిలో పెట్టుకొని మొదట యెవరికి సాంఘిక న్యాయం చేయగల్గుతామో యే వర్గాని' న్యాయం చేయగల్గుతామో అట్లా మంచి చేయడం వల్ల ఆ ఎఫెక్టు ఆ సమాజం మీద పడుతుంది. ఆ రకంగా ఆలోచించి అటువంటి వారిని ఆ రకంగా ఆలోచించి ఆ వర్గాలకు మొట్టమొదటిసారి ప్రాముఖ్యం యివ్వడం జరిగింది. అంతమాత్రాన కొన్ని వనర్లు కేటాయింపు కొన్ని వర్గాలనే ఆమకొని విమర్శిస్తే అది తప్పు అని అనుకుంటున్నాను. ఎందుచేతనంటే మన ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక వెనుకబడిన వర్గాలు, సాంఘిక వెనుకబడిన జాతులు కొన్ని ఉన్నాయి. వారిని అభివృద్ధి చేయాలి. సాంఘిక సంక్షేమం అవసరం. గ్రామీణ పారిశుధ్యం అవసరం. గ్రామాలను మెరుగుపరచవలసిన అవసరం ఉంది. అట్లాగే పరిశ్రమలకు ప్రాధాన్యం యివ్వవలసిన అవసరం ఉంది. కనుక అటువంటి పథకాల మీద సాంఘిక సంక్షేమ పథకాల మీద యీ బడ్జెట్టులో యెక్కువ కేటాయింపులు తీసుకోవడం జరిగింది. ముందు యీ రంగాలలో అభివృద్ధిని సాధించిన తర్వాత వీటిని దృష్టిలో పెట్టుకొని ఆ తర్వాత మనకు ఉన్నటువంటి వనర్లు మరికొన్ని రంగాలకు కేటాయించుకోవచ్చును. అంతేకాని ఒకేసారి అన్నింటి మీద కేటాయించలేము ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రం కాదు. ఈ రాష్ట్రానికి వనర్లు పరిమితంగా ఉన్నాయి. వనర్లు పుష్కలంగా

లేవు. కనుక యీ పరిమితంగా ఉన్న వనర్లను యెటువంటి వాటి మీద కేటాయించాలి, యీ పరిమితమైన వనర్లు మా ముందు ఉన్నందున యీ నాడు యిటువంటి కేటాయింపులు చేయడం జరిగింది. ఇకపోతే ఏవో కొన్ని వర్గాలకు ప్రాముఖ్యం ఇవ్వాలనే విషయం కాదు. మిగత వారికి యెందుకు చేయలేదని నిందిస్తూ ప్రశ్నించారు. అట్లా చేయడానికి మా దగ్గర ఆర్థిక వనర్లు లేవు. కనుక వాటిని రాబట్టుకోవాడానికి పన్నులు విధించడం జరిగితే యిది యెందుకు విధించివారని వారే ప్రశ్నిస్తున్నారు. యెట్లా చేయమంటారో యీ విషయంలో వారికే సలహాలు యివ్వండి. నేను వ్యంగ్యంగా మాట్లాడడం కాదు. ఈనాడు సభలో ఉన్నటువంటి వారు కాంగ్రెసు పక్షం అయినా, కాంగ్రేసేతర పక్షం అయినా యెవరయినా మనందరం ఒక్కతాటి మీద ఉండి యీ రాష్ట్రాభ్యున్నతి కోసం కృషి చేయవలసి ఉంది. అందరం కలిసికట్టుగా పని చేసినప్పుడే యీ రాష్ట్ర పురోగామిని చక్కటి మార్గంలోకి తీసుకొని పోవడానికి వీలవుతుంది. కాని మేము యేదో చేసినామని, వారు విమర్శించడం, వారి కాలంలో యేమి జరిగిందని మేము అనుక్షణం వేధించడం యీ రెండూ కూడా యీ రాష్ట్ర పురోగామికి అంత చక్కటి హుందాతనాన్ని యివ్వదని అనుకుంటున్నాను. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ప్రగతిశీలత్వాన్ని ప్రగతి పథంలోకి యెట్లా మళ్ళించుకోవాలి, యీ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజల ఆర్థిక పరిస్థితులను యెట్లా మెరుగుపరచాలి, యీ వాడు దేశంలో అన్నిటికంటే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా యెట్లా తీసుకొని వెళ్లాలనేది ఆలోచించుకోవాలి. ఈ పన్నుల విధానం చూచినట్లయితే యెవరినీ వేధించే పన్నులు వేయడం లేదు. పన్నులు భారాన్ని తట్టుకొనే వారి మీద పన్నులు విధించడం జరిగింది. కాని సామాన్య ప్రజల మీద విధించ లేదు. మొట్టమొదట 12 వస్తువుల మీద అదనంగా విధించడం జరిగింది. ఇది సామాన్య ప్రజలను దెబ్బతీసేవి కావున వాటిని తీసివేయడం జరిగింది. మేము విధించిన పన్నులు నెసపరి వాటి మీద విధించినవి కావు. ఈ బడ్జెట్టులో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే 8వ వేల ఉపాధ్యాయ పదవులను సృష్టించడం జరిగింది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ సామాజికంగా గాని, సాంస్కృతికంగా గాని, సాంకేతికంగా గాని సాంఘికంగా గాని వెనకబడి వుండడానికి కారణము ఈ రాష్ట్రములో నిరక్షరాస్యత అధికంగా వుండటమే కనబడుచున్నది. ఎపుడయితే ఈ నిరక్షరాస్యతను తొలగించి రాష్ట్రములో వున్న ప్రజలను విద్యావంతులుగా, విజ్ఞానవంతులుగా అధిక సంఖ్యలో చేయగలుగుతామో, ఆరోజున ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలన్నీ వాటియంతట అవే అభివృద్ధి చెందటానికి అవకాశముంటుంది. రాష్ట్రములోని ఏకోపాధ్యాయ పాఠశాలలను ఇద్దరు ఉపాధ్యాయులుండేటట్లు సృష్టించడం, అదనంగా సీట్లను సృష్టించడం ఇది రాష్ట్ర పురోగమనములో మొట్టమొదటిసారిగా తీసుకున్న చర్యయని, అటువంటి చర్యలు తీసుకొన్న ఆర్థిక శాఖామాత్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఏ పథకము చేపట్టాలన్నా, మనము తీసుకొన్న పథకము సక్రమంగా పనిచేయాలన్నా, దాన్ని అర్థము చేసుకొనే అవగాహన, పరిజ్ఞానము, విశ్వాసము ప్రజలలో కలగాలి.

అది కేవలము అక్షరాస్యతతోనే వస్తుంది గనుక, ఇటువంటి కార్యక్రమానికి అత్యంత ప్రధాన్యత యిచ్చినందువల్ల ఇది గర్వించతగిన విషయమని మనవి చేస్తున్నాను.

మధ్యాహ్న భోజన పథకాలు ఇవి శుద్ధ దండుగమారని, ప్రతిపక్ష సభ్యులు విమర్శిస్తున్నారు. ఆ విమర్శలలో కొంత గ్రహించిన తరువాత, ఓటాన్ ఎకౌంట్ బడ్జెటు సమర్పించిన దానిలోకన్నా, ఈ తుది బడ్జెటులో మేము మధ్యాహ్న భోజన పథకాలలో పెట్టుబడి కేటాయింపులను తగ్గించడం జరిగింది. తగ్గించినందువల్ల, మిగతా డబ్బును సేద్యపు నీటి పనులకు, ప్రాజెక్టుల నిర్మాణమునకు యివ్వడం జరిగింది. ఆ తప్పును కూడా మీరు మమ్ములను విమర్శించినంతగా మాదగ్గర లేదని మనవి చేస్తున్నాను. ఈ మధ్యాహ్న భోజన పథకాలు రాష్ట్రీ మంతటా కోరారు కనుక ఒకసారే తీసివేస్తే, కాంగ్రెసు ప్రభుత్వము అమలు చేస్తే తెలుగుదేశం ప్రభుత్వము వచ్చింది, తీసివేసిందని, అని లేవు మీరే మమ్ములను అంటారు. కనుక అటువంటి నిందారోపణలు ఆస్కారము లేని విధంగా, కొంతమందికైనా న్యాయం చేయగలుగుతామనే ఉద్దేశముతో మధ్యాహ్న భోజన పథకానికి కొంత ప్రాముఖ్యతను యివ్వడం జరిగింది. ఈ మధ్యాహ్న భోజన పథకాలలో మరి ప్రభుత్వము కూడా కొంతవరకు మార్పు తీసుకొని వస్తే బాగుంటుందేమోనని నాకనిపిస్తున్నది. ఇవుడున్న విధానాన్ని వేరొక పంథాకి మళ్ళించి, అందరికి న్యాయం కలిగేలాగా ఎవరయితే దీన్ని అమలు చేస్తారో, ఆ వ్యక్తులకు నక్రమంగా సరకులు సరఫరా అయ్యే విధంగా కొత్త స్కీమును ఆలోచిస్తే బాగుంటుందని ఆర్థిక శాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ బడ్జెటులో తెలంగాణా ప్రాంతములో అత్యధిక భాగానికి నీటి వసతి అందించే విధంగా కొన్ని ప్రాజెక్టుల నిర్మాణాన్ని తీసుకొన్నారు. వాటిల్లో ముఖ్యంగా అదిలాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సరస్వతీ కాలువ లక్ష్మీ కాలువ ఈ కెనాల్స్ ద్వారా ఇరిగేషన్ ఫెసిలిటీస్ క్రియేట్ చేశారు. వాటి నిర్మాణం త్వరితగతిని చేపట్టే విధంగా కూడా సత్వర చర్యలు తీసుకొంటామని కూడా అన్నారు. తెలంగాణా పరియాకు ప్రాతి నిధ్యము వహిస్తున్న నేను ఒక శాసన సభ్యురాలిగా దీన్ని సగర్వంగా ఆమోదిస్తున్నాను. ఇంతవరకూ తెలంగాణా ప్రాంతము అభివృద్ధి చెందకపోవడానికి కారణము ఈప్రాంతములో సేద్యపు నీటి వసతులు లేకపోవడం, నీరు నక్రమంగా అందకపోవడం, ఇక్కడున్న భూమి సేద్యపు నీటి వసతికి అనుకూలంగా లేక పోవడంవల్ల ఈ ప్రాంతము చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో వుంది. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలోని భాగంగా ఈ మూడు కాలువలు చేపట్టడం, శ్రీరాంపాదసాగర్ ప్రాజెక్టుని త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రభుత్వము సంకల్పించడం చాలా హర్షించతగిన విషయం.

జంటనగరాలు సమ్మర్‌లో నీటి కొరత వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నవి. జంటనగరాల శాసన సభ్యులుగా దీనిని నేను మరచి చేస్తున్నాను. భవిష్యత్తులో మంచి నీటి కొరత లేకుండా, మానేరు డ్యామ్ ప్రాజెక్టు ద్వారాను శ్రీశైలం ప్రాజెక్టు నుండి అయినా మంచినీటి జంటనగరాలకు మళ్ళించే పథకాల మీద దృష్టి పెట్టడం జరుగుతుందని ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పారు. ఈ విషయంలో ఆర్థికశాఖ మంత్రిని నేను అభినందిస్తూ, వారు ఈ కార్యక్రమాన్ని త్వరితగతిని అమలు జరిగే విధంగా చూడాలని, కోరుతున్నాను. గుంటూరు విజయవాడ పట్టణములలో కూడా మంచినీటి పథకాలను శీఘ్రగతిని చేపట్టాలని, ఆ విధంగా పట్టణ ప్రాంతాలలో మంచినీటి పథకాలను ఇంప్రూవ్ చేసే విధంగా అనేక పథకాలను ఈ బడ్జెటులో చూపడం జరిగింది. గ్రామాలలో మంచినీటి సౌకర్యము చాలా తక్కువగా వుంది. బోర్స్ లేవు, పంపులు లేవు, 30 మైళ్ళ వెళ్ళి నీరు తీసుకొని రావలసిన పరిస్థితి ఆంధ్రరాష్ట్రములో ఇంకనూ వుంది గనుక వాటిని పోగొట్టడం కోరము, తెలుగుదేశం ప్రభుత్వము ఈ ఆరు నెలల్లో ప్రతి 200 మందికి ఒక్కొక్క బోరు వంపు ఇవ్వాలని నిశ్చయించుకొన్నది. ఆలాగే యిచ్చారు కూడా. గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి కొరతను తీసివేయడం జరిగింది.

మన రాష్ట్రములో 103 లక్షల టన్నులకు పైగా ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయడం జరుగుతుందని అన్నారు. అందులో కొంతవరకు మనకు అవసరముండగా మిగితాది ఏమి చేస్తారని వెంకయ్యనాయుడు గారు ప్రశ్నించారు వాకున్న పరిజ్ఞానములో చూస్తే ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో మార్కెటింగ్ నిధులు చాలా తక్కువగా వున్నాయి, ఉత్పత్తి అవుతున్న ఆహారధాన్యాలు మనయొక్క కన్‌సంప్షన్‌కే అయిపోతున్నాయి. మిగులు నిధులు వ్యవసాయదారుల దగ్గర తక్కువగా వుండడంవల్లనే ఆంధ్రప్రదేశ్‌లో వున్న వ్యవసాయదారుల యొక్క ఆర్థిక స్థోమత మెరుగుపడడం లేదు. అందువల్ల వ్యవసాయదారులంతా దారిద్ర్యంతోనే పుడుతున్నారు, దానితోనే బ్రతుకుతున్నారు, దానితోనే చస్తున్నారు. దానికి కారణము పీళ్లలో విక్రయంకాగా మిగులు ఏమాత్రం ఎక్కువగా లేదని ఆర్థిక శాస్త్ర సిద్ధాంతాల ప్రకారం, నాకున్న పరిజ్ఞానములో నాకు కొంత తెలిసినంతవరకు చెబుతున్నాను, వారు అందించిన సమాచారము ప్రకారం, నిజంగా మనదగ్గర ఆహార ధాన్యాలు అంతమిగులు వుంటే, కొన్ని సమయాలలో ఇతర రాష్ట్రాల నుండి ఆధారపడవలసిన అవసరము లేదు. ఆహార ధాన్యాలను అధికంగా పండించాలని మనము అనేక పథకాలు వేసుకొంటున్నాము. ఇది ఎంతవరకు నిజమో నేను ఈ రోజు ఆలోచన చేస్తున్నాను.

బడ్జెటులో సాంఘిక సంక్షేమము కొనము తీసుకొన్న పథకాలకు ప్రాముఖ్యత యిచ్చినందుకు గర్వించవలసిన విషయం. తెలుగు గంగ పథకాన్ని చేపట్టి ఈ పథకము ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీళ్ళను సిద్ధి పరచి కల్పించడమే కాకుండా, మనలో ఏ రోజయితే దేశీయ దృక్పథం, అంతర్

రాష్ట్రీయ దృక్పథం మరుగు పడ్డాయో, ఆ భావాలకు ప్రాముఖ్యత యిచ్చారని అనుకున్నామో ఆ రోజునే వాటిని మెరుగువరచుకోవాలనే ఉద్దేశముతో, మద్రాసుకు మంచినీరు అందించే కార్యక్రమాన్ని తీసుకోవడం మనయొక్క ఔదార్యానికి మనలోని అంతర్ రాష్ట్రీ సంబంధాలను మెరుగుపరచుకోవాలనే ఉద్దేశానికి ఇది నాందియని విశ్వసిస్తున్నాను. ఈ బడ్జెటులో తీసుకొన్న అనేక చర్యలు రాష్ట్రీ పురోగమనాన్ని ముందుకు తీసుకొనివెళ్లే విధంగా వున్నాయి. జరుగుచున్న అవకతవకల గురించి వెంకయ్యనాయుడు గారు కొన్ని విషయాలు అందించారు. అది కేవలము, మేము వచ్చేటప్పటికి, మాకు, అధికారులకు సమన్వయం కుదరకపోవడం, మా పథకాలు కొంతవరకు ఇంకా అర్థము చేసుకోకపోవడం, మేము తీసుకోవలసిన నిర్ణయాలలో మాకే ఇంకనూ అవగాహన కొంత తక్కువగా వుండడమేమో దీనికి కారణమని నేను ఒప్పుకుంటున్నాను. ఇక ముందు ఇలాంటివి మా ప్రభుత్వములో జరగవు. ఎందుకంటె తప్పుచేయడం మానవ సహజము కనుక, ఒక్కొక్క సమయంలో తప్పని తెలియకుండానే మానవుడు తప్పు చేయవచ్చు. ఎవరు కూడా సంపూర్ణమైన మానవ వ్యక్తిత్వము కలిగివ వారుండరు. అలాంటి వారు వుండి తప్పు చేయకుండా వుంటే వాళ్లు దేవతలుగా మారుతారు. కాబట్టి తప్పు చేయడం సహజం కనుక అలాంటి తప్పులుంటే, అందరూ మా దృష్టికి తీసుకొని వచ్చి అలాంటివి జరగకుండా మాకు సహకారాన్ని అందించి, రాష్ట్రీ పురోగమనానికి తోడ్పడాలని కోరుతున్నాను.

ఈ ప్రవేశపెట్టబడిన బడ్జెటు రాష్ట్రము పారిశ్రామిక వికేంద్రీకరణని ప్రాంతీయ అభివృద్ధిని సమన్వయపరచుకోవడానికి వీలు కల్పించేవిధంగా వుందని తెలుపుతూ, ఈ బడ్జెటును పరిచయపెట్టిన ఆర్థికశాఖా మాత్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఈ అవకాశమిచ్చిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలుపుతూ నా వుపన్యాసాన్ని ముగిస్తున్నాను.

శ్రీ జి. మోహన్ రెడ్డి (నల్గొండ):—అధ్యక్షా, ఆర్థికశాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును సమర్థిస్తూ, కొన్ని సూచనలు చేస్తున్నాను. వ్యవసాయం విషయంలో మంత్రి గారు అభివృద్ధిని గురించి మాత్రమే చెప్పారు. వ్యవసాయ రైతులకు ఏ విధంగా సహకారాన్ని పరిపుష్టము అందజేస్తారనేది చెప్పలేదు. ముఖ్యంగా రైతులకు ఇన్‌పుట్స్ విషయంలో సైతమేమి, ఎరువుల విషయంలో సైతమేమి, ఇంకా కరువుకు గురైన ప్రాంతాలలో రైతులను ఏ విధంగా ఆదుకొంటారనేది నిర్దిష్టంగాచెప్పలేదు. మంత్రి వర్యులు వ్యవసాయదారులపైన కొంచెము దయ చూపాలని కోరుతున్నాను తెలంగాణాలో గాని, రాయలసీమలో గాని, రైతులు సాధ్యమైనంత వరకు బావులు, గ్రావిుండ్ వాటర్ పైన ఆధారపడి వున్నారు. వర్షము పడినా ట్యాంకులు గాని, కుంటలు గాని, చెరువులు గాని నిండని పరిస్థితి వుంది. ఒకవైపు వరదలు వస్తున్నాయి, మరొకవైపు కరువు వుంది. గ్రావిుండ్ వాటరును పెంచే విధంగా ఇటు కృష్ణా నీరుగాని, అటు గోదావరి నీరు గాని సముద్రములో ఓవర్ ఫ్లో అవుతున్నది గనుక, ఆ నీటిని పంపుచేయడానికి

గాని, కెనాల్స్ ద్వారా గాని తీసుకొని వచ్చి ఆనావృష్టికి గురైన ప్రాంతములో వున్న ట్యాంకులను నింపితే శాశ్వతంగా ఆ ప్రాంత రైతులకు సహాయం చేసినవారవుతారు. దీన్ని ఆలోచన చేయాలని కోరుతున్నాను. గ్రామీణ నీటి సరఫరా విషయంలో మంత్రి గారు 12 వేల గ్రామాలలో 4 వేల గ్రామాలకు సరఫరా చేయడం జరిగిందని ఇంకనూ 8 వేల గ్రామాలున్నాయని అన్నారు.

అయితే 6 వ ప్రణాళికలో మొత్తం 5 సంవత్సరములలో గ్రామాలలో నీటి సమస్యను తీరుస్తామని చెప్పినారు. ప్రణాళికలయితే తీసుకున్నారు కాని 12-30 p.m.
యీ సమస్యను శాశ్వతంగా యే విధంగా తీర్చాలనే పద్ధతిలో యింకా పాత ప్రభుత్వంలో 5 సంవత్సరముల కిృతం శాంక్షన్ అయిన స్కీములో తీసుకోవడం జరగడం లేదు. ముఖ్యంగా మా నియోజకవర్గంలో మూడు గ్రామాలు తీసుకోవడం జరిగింది. ఆ మూడు గ్రామాలు ఆ నాడు రూ. 4,000 ఆదాయ పట్టిక తెలుపలేదు కాబట్టి వాటిని తీసివేయడం జరిగింది. అయితే యిప్పుడు రిఎలాక్సేషన్‌లో రూ. 4,000 నుంచి రూ. 10,000 లు దాకా గ్రామ ఆదాయాన్ని లెక్క కట్టడం జరిగింది. ఇప్పుడయినా మంచినీటి సమస్య గల గ్రామాలను తీసుకొని వాటికి నీటిని అందించే విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నాను. రెండవది ఫ్లోరోసిస్ అనే వ్యాధితో మా నల్గొండ జిల్లాలో అనేక గ్రామాలలో ప్రజలు బాధపడుతున్నారు. వారికి శాశ్వతంగా యీ ఫ్లోరోసిస్ వ్యాధి పోయే విధంగా నాన్‌ఫ్లోరింగ్ నీరును తెచ్చి సరఫరా చేసి యీ వ్యాధిని తొలగిస్తారని ఆశిస్తున్నాను. తర్వాత పట్టణ ప్రాంతం నీటి సరఫరా విషయంలో గత ప్రభుత్వం 1981లో అంజయ్యగారి ప్రభుత్వంలో నల్గొండ పట్టణానికి వాటర్ స్కీము శాంక్షన్ చేయడం జరిగింది. అప్పటికే మా నల్గొండ ప్రజలు యీ ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్నారు. అప్పుడు మాకు నల్లాలు కాని యేమీ లేవు. అయితే యీ స్కీము శాంక్షన్ చేయడం జరిగింది ఆ నాడు యీ స్కీముకు రూ. 285 లక్షలు శాంక్షన్ అయితే యిప్పుడు దానిపైన రూ. 80 లక్షలు మాత్రమే పెచ్చించడం జరిగింది. కేవలం ఓవర్ హెడ్ టాంక్స్ కట్టడం జరిగింది కాని పైప్‌లైన్స్ మాత్రం పెండింగులో పెట్టినారు. అయితే పైప్‌లైన్ ఒకేసారి తీసుకొని రావాలన్న నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ద్వారా యీ నీరు నల్గొండ పట్టణానికి అందుతుంది. దీనికి ఒకేసారి పెండర్స్ పిలవాలంటే కనీసం ఒకటిన్నర కోట్ల రూపాయలు ఒకేసారి పెచ్చిస్తే వారికి నీరు అందించడానికి ఉంటుంది. కనుక యీ నల్గొండ పట్టణానికి పైపులైను యేదైతే ఉందో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నుంచి నల్గొండ పట్టణానికి వచ్చే విధంగా యీ బడ్జెట్టులో ఆయినా పొందుపరచాలి. అదే విధంగా వరంగల్లు పట్టణానికి గ్రాంటు విషయంలో చిన్న మున్సిపాలిటీలకు ప్రభుత్వం గ్రాంటు యిచ్చింది. అయితే మాకు రూ. 40 లక్షలు మాత్రమే యిచ్చింది. అదే విధంగా వరంగల్లు పట్టణానికి మాత్రం 50 పర్సంటు అది దృష్టిలో పెట్టుకొని మా నల్గొండ పట్టణానికి 50 పర్సంటు గ్రాంటు యిచ్చి యీ వాటర్ స్కీమును ముందుకు తీసుకొని పోయే విధంగా చూస్తారని ఆశిస్తున్నాను. ఈ పాంథిక

సంక్షేమం విషయానికి వస్తే హాస్టల్ తెరవడం, పేద విద్యార్థులకు ఆహారం పెట్టడం జరుగుతోంది. కేవలం సెన్సర్ మీద యీ హాస్టల్స్ తెరుస్తున్నారు. నిజానికి వెనుకబడిన ప్రాంతాలకు కరువుకు గురియైన ప్రాంతాలలోని వెనుకబడిన జాతుల పిల్లలకు, హరిజనుల పిల్లలకు యే విధంగానూ విద్యా సౌకర్యం కల్పించడం లేదు. ముఖ్యంగా కరువుకు గురియైన ప్రాంతాలలో యీ హాస్టల్స్‌ను తెరవాలని కోరుతున్నాను. ఇక విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే యిది ఆర్థిక శాఖామాత్యులుగారి సబ్జెక్టు. వారు విద్యుచ్ఛక్తి విషయంలో కొంత నిర్లక్ష్యం చేశారన్నది చెప్పడానికి వెనుకడను. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యెక్కువయి యితర రాష్ట్రాలకు యిచ్చిన పరిస్థితులలో యీ సంవత్సరం బడ్జెట్టులో కేవలం 1000 గ్రామాలకే విద్యుచ్ఛక్తి యిస్తామని చెప్పడం, దీనిని చూస్తే యీ 1000 గ్రామాలు కూడా పూర్తి అవుతాయా అనే నమ్మకం కూడా లేదు. ఎందుచేతనంటే అక్కడ అధికారులు ద్వారా తెలుసుకుంటే దీనికి రెమ్యూనరేషన్ రావడం లేదని చెబుతున్నారు అయితే యీ శాంక్షన్ చేసి రెమ్యూనరేషన్ రావడం లేదని కేవలం ఒక బల్బ్ మాత్రం వెలిగించే కార్యక్రమం జరుగుతోంది. అయితే మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి మన రైతులకు లభ్యం కాకుండా ముఖ్యంగా కరువుకు గురియైన ప్రాంతాలలో రైతులకు సహాయపడకుండా యితర రాష్ట్రాలకు పోవడం మంచిది కాదు. అది మన రాష్ట్రంలో రైతులకు అన్ని విధాల సరిపోయిన తర్వాతనే యితర రాష్ట్రాలకు పంపించడం మంచిది. ఈ విద్యుచ్ఛక్తి మన రైతులకు అన్ని విధాల వచ్చే విధంగా యింకా పంపు సెట్లకు యీ సంవత్సరం యెక్కువగా రూ. 45,000 లు శాంక్షన్ చేసినారు. రూ. 45,000 లు కాకుండా రూ. 1 లక్షలు శాంక్షన్ చేసి, అదే విధంగా 1000 గ్రామాలకు అని చెప్పినారు అది కూడా 2,000, 3,000 గ్రామాలు తీసుకోవడం మంచిది. ఇటువంటి స్కీము తీసుకుంటే గవర్నమెంటుకు కూడా ఆదాయం పెరుగుతోంది. కనుక దీనిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. తరువాత నీటి పారుదల విషయానికి వస్తే యిక్కడ తెలుగు గంగ ప్రాజక్టు తీసుకోవడం హర్షించదగిన విషయం. ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు వెనుకబడిన ప్రాంతాలు కలిగిన, తరుచుగా కరువుకు గురి అయ్యే రాయలసీమ ప్రాంతంలో తెలుగు గంగ ప్రాజక్టును తీసుకోవడం చాలా సంతోషం. దీనికి కేటాయించిన నిధులు బాగానే ఉన్నాయి. ఆ విధంగా చూస్తే యిది 6, 7 సంవత్సరములలో పూర్తి అవుతుంది. అదే విధంగా దీనితోపాటు తీసుకున్న శ్రీశైలం ఎడమ కాల్వకు కేవలం మూడున్నర కోట్ల రూపాయలు చూపించడం అన్యాయంగా ఉంది. దీనికి రీజినల్ యిమ్‌బేలెన్స్ పెరగడం జరుగుతుంది. కాబట్టి నేను ముఖ్యమంత్రి గారిని, ఆర్థికమంత్రిగారిని కోరేదేమిటంటే తెలుగు గంగకు రూ. 64 కోట్లు స్టేట్ బడ్జెట్టులో చూపించడం అదేవిధంగా తమిళనాడు గవర్నమెంటు రూ. 30 కోట్లు చూపించడం యీ విధంగా మొత్తం రూ 94 కోట్లు కావడం అటు శ్రీశైలం

ఎడమ కాల్వకు కేవలం నూడువ్వర కోట్లు రూపాయలు మాత్రమే చూపించడం యిది ప్రభుత్వానికి కాని, ప్రజలకు కాని, లెజిస్లేచర్స్‌కు కాని కొట్టవచ్చినట్లు కనపడుతోంది. కనుక యీ తారతమ్యం లేకుండా యీ తెలంగాణాకు వచ్చే శ్రీశైలం ఎడమ కాల్వకు యీ సంవత్సరం రూ. 80 కోట్లు కేటాయిస్తే రీజినల్ యిమ్‌బేలెన్స్ లేకుండా పోతుంది. కనుక యీ ప్రజల ఫీలింగ్స్ తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను ఈ సంవత్సరం రూ. 80 కోట్లు శ్రీశైలం ఎడమ కాల్వకు తప్పకుండా కేటాయించాలని కోరుతున్నాను. తర్వాత విద్య విషయానికి వస్తే యెక్కడ చూసినా యింటర్మీడియేట్ చదివిన విద్యార్థులు రోడ్లమీద తిరుగుతున్నారు ఎక్కడ చూసినా ఫస్ట్ క్లాస్ వస్తే నే వారికి బి.ఎస్.సి, బి ఏ లలో సీట్స్ వస్తున్నాయి. కనుక వారిని యే విధంగా అయినా చదువుకొనే విధంగా అవకాశం వస్తే అదనపు సెక్షన్స్ పెట్టించే యేర్పాటు చేయాలి. ఆ విధంగా ప్రభుత్వం తగిన చర్య తీసుకొని రోడ్ల మీద తిరిగే విద్యార్థులకు కనీసం చదువు చెప్పే విధంగా చూడాలి. తర్వాత బలహీనవర్గాల గృహాల విషయంలో అయితే దీనిలో కొన్ని పట్టణ గృహాల విషయంలో లోపం జరుగుతోంది ఇప్పటికీ యే పట్టణంలో కూడా యీ గృహాల విషయం తీసుకోవడం లేదు. ఇప్పటికయినా ముఖ్యమంత్రిగారు కాని ఆర్థికశాఖామంత్రి గారు కాని జిల్లా కలక్టర్లకు ఆదేశాలు యిచ్చి పట్టణాలలో యీ గృహాలు నిర్మించే విధంగా కృషి చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. అంజయ్య (రామాయంపేట) :—అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టరు గారు యీ బడ్జెటును యీ హౌస్ ముందుకు తీసుకొని వచ్చినారు. నేను దీనిని సపోర్టు చేస్తున్నాను. ఎందుచేతనంటే యిది లోటు బడ్జెటు కాదు. వారు తీసుకున్న యే డబ్బు ఖర్చు కాదు. అది మిగులు బడ్జెట్టుగా ఉంటుందని నమ్మకం ఉంది. నేను గత సంవత్సరములో కూడా చూసినాను. డబ్బు యేదైతే ఖర్చు పెట్టాలో వారొక జి. ఓ. యిచ్చినారు. ఆ జి. ఓ. యేవిధంగా యిచ్చినారంటే ఎకానమీగా మనము యెంత డబ్బు ఖర్చు పెట్టాలో చానివి సరెండరు చేయమన్నారు. అదేవిధంగా యిప్పుడు వారు యేదైతే చూపిస్తున్నారో ఆ లెక్కలు చూస్తే యిదివరకు గ్రామం లోపల యే పనులు జరగడం లేదు.

ఏదైనా కాని డబ్బు ఖర్చు పెట్టేది లేదు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాలూ కాలన్నీ తిరిగినా కూడా డబ్బు ఖర్చు కాలేదు. మనకున్న అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్న లోపమిదే, దానిని డీసెంట్రలైజ్ చేయాలనుకున్నాము. కనుక పంచాయతీలను ఏర్పాటు చేయాలని భావించాము. జిల్లా పరిషత్తులకు సమితులకు అప్పచెబితే, ఆ పనులను అక్కడే చేసుకుంటారు అనుకున్నాము. ఈ విషయాన్ని వెంకయ్యనాయుడుగారు కూడా చెప్పారు. ఉన్న విషయం చెప్పారు. ఎన్. జి. ఓ. ల సమ్మె గురించి చెప్పాలంటే, దీని వల్ల ఎంత నష్టం సంభవించిందో వారు అడిగిన డిమాండ్లకంటే సంభవించిన నష్టం ఎక్కువ. కార్మికులను తీసివేసి గవర్నమెంటుకు మేలు చేశామన్నారు. పోదును జరుగుతుందన్నారు.

20 రోజుల ఉద్యోగుల సమ్మె, ఆ తరువాత వారి జీతాలు, ఇవన్నీ లెక్కవేసుకుంటే, కొన్ని కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సమ్మె అంతా కేవలం ఒక ఆర్డినెన్సు కోసం. దీనిని గురించి సెక్రటరీని అడిగితే తనకు తెలియదంటారు. మంత్రిని అడిగితే తనకు తెలియదంటారు. ఏదేమైన ముఖ్యమంత్రుల మీద బాధ్యత ఉంటుంది. మన ముఖ్యమంత్రిగారి హృదయం మంచిది అయినా ఆయనకు సలహాలిచ్చేవారి ప్రకారంగా వారు నడుచుకుంటున్నారు. ఈ ప్రభుత్వం కేవలం రద్దుల ప్రభుత్వంగా మారింది. ముఖ్యమంత్రిగా ఉండే వారికి ఎందరో ఎన్నో సలహాలను ఇస్తారు. అన్నిటినీ వినాలి. ఏది మంచిదో దానిని ఆచరించాలి. కార్పొరేషన్లు ఉండాలా వద్ద అనే దానిని గురించి బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ నుండి వచ్చే ఆఫీసర్ యొక్క రిపోర్టును బట్టి చేయాలి. వారు అనుభవంతోనూ, బాధ్యతతోనూ ఇస్తారు. ఎవరేమి చెప్పినా, ఎంతో ఆలోచించి వ్యాయంగా చేయాలి. లేకపోతే ఈ ప్రభుత్వం చెప్పేదే కాని చేసేది ఏమీ లేదు. అనుకుంటారు. కార్పొరేషన్ల రద్దు వలన ఎందరికో ఉద్యోగాలు పోయాయి. నేను చాలా బాధపడ్డాను. ఫిఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ ఎందుకు ఇస్తామ్ము. 1981, 82లో నేను ముఖ్యమంత్రిగా రాగానే హైయెస్ట్ ఎకానామీ బాగా ఉందన్నారు. ప్రజల సహకారం బాగా ఉంది. సహాయ నిధి బాగా వచ్చింది. పన్నులు వేయకుండానే, అన్ని రకాల లూప్‌హోల్స్‌ను కనుక్కుని, ఎట్లా వసూలు చేయాలి అనే విషయాన్ని ఆఫీసర్లతో మాట్లాడాను. రవాణా శాఖలో కావలసిన వాటి గురించి, శాంతి భద్రతల గురించి పర్సనల్‌గా మాట్లాడాను. అదే రకంగా ఇప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలను పర్సనల్‌గా మాట్లాడి, పన్నులు ఎట్లా వసూలు చేయాలో, ఆలోచిస్తే బాగుంటుంది. ఇది కేవలం నా రిపోర్టు మాత్రం కాదు. సిబ్బంది లేదు అంటున్నారు. అవసరమైతే సిబ్బందిని పెంచుకోవచ్చును. మంత్రివర్గ విస్తరణ గురించి నేను చెప్పను అది వారి స్వవిషయం. కిలో రెండు రూపాయల బియ్యం అన్నారు. దానిని మా ప్రభుత్వమే సాధించాలని ప్రయత్నం చేశాము. తెలుగు దేశం ప్రభుత్వం కిలో బియ్యం రు.2/-- కు ఇస్తున్నారు. దాదాపు ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నారు? కిలో రెండు రూపాయలకు కాదు కిలో ఒక రూపాయికి అమ్మవచ్చును. అసలు అన్ని కార్పొరేషన్లనూ రద్దుచేస్తే, సెక్రెటేరియట్‌ను రద్దుచేసే ప్రజలందరికీ బియ్యాన్ని ఉచితంగా ఇవ్వవచ్చును. అసలు ఉద్దేశం అది కాదు. నిరుద్యోగ సమస్యను ఏ రకంగా నిర్మూలించడానికి సాధ్యమవుతుందో ఆలోచించాలి. కార్పొరేషన్ల రద్దు ద్వారా నిరుద్యోగులైన ఎంతో మంది ఎక్కడకు పోతారు? వారి సంగతి ఏమిటి? దీనిని గురించి కూడా ఆలోచించాలి. వర్గీకరణలను గురించి మాట్లాడారు. వాటిని పెంచుతామన్నారు. ఫిఫ్త్ ఫ్యాక్టరీ గురించి కూడా ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఆ కరస్పాండెన్స్ అంతా సభలో పెడితే తెలుస్తుంది. దానికి కేటాయించబడే మొత్తం కనుక తగ్గివట్లయితే అందరం కలసి పోరాడుదామ్ము. అందరం కలసి ప్రధాన మంత్రికి చెబుతాము. దేని గురించైనా పొలిటికల్

డెసిషన్ తీసుకుంటే ప్రజలు ఏమనుకుంటారు? నేను ఎన్నో ఉత్తరాలు వ్రాసాను ముఖ్య మంత్రిగారికి. సమాధానాలు వచ్చాయి. కాని తీసుకున్న చర్య లేమిటో నాకు తెలియదు. ముఖ్యమంత్రిగారే అన్ని ఫైల్స్ చూడాలంటే సమయం ఎట్లా ఉంటుంది? కొన్ని శాఖలుంటేనే నాకు సమయం తక్కువగా ఉండేది. కార్పొరేషన్లను తీసివేస్తున్నారు. మధ్యాహ్నం వారు మంత్రులను 14 మందికి పెడితే మేము అంతే పెట్టాలి అంటే ఎట్లా? అంజయ్య గారిది ఎయిర్ బస్ అన్నారు. కానీ ఆ రకంగా ఎదుకు చేయవలసివచ్చిందంటే, జిల్లా పరిషత్ ఎలక్షన్స్ లేకపోతే, జిల్లా వారీ మంత్రివి పెడదామని అనుకున్నాము. విమర్శలు రాగానే తగ్గించాము. కనీసం 4 శాతం అయినా కనీసం పెట్టాలి. మేము తప్పులు చేయలేదని అనడం లేదు. కాని వాటిని దిద్దుకోవాలి ఫైల్స్ మూవ్ కావడం లేదని అనుకుంటున్నారు. ఏ ఆఫీసరయినా చూడడానికి భయపడుతున్నాడు. వారు ఎప్పుడు ట్రాన్స్‌ఫర్ అయి పెడతారో వారికే తెలియదు. ఒక సంవత్సరం అయినా కాకుండా సెక్రెటరీలను మారిస్తే వారు ఏ రకంగా పని చేయగలుగుతారు? మన వాళ్ళలో మంచి ఆఫీసర్లు ఉన్నారు. వారి గురించి ముఖ్యమంత్రికి కాని ఇతర మంత్రులకు కాని ఎవరైనా ఏమైనా చెబితే నిజమా కాదా అనేది ఆలోచించాలి. ఏదో ప్రత్యేకంగా తెలంగాణా అని చెప్పడం కాదు. మన ఆంధ్ర ప్రదేశ్ అని ఆలోచించాలి. డ్రాట్ ఏరియాల గురించి, ఫ్లడ్స్ గురించి, షార్ట్ క్లోసెస్ గురించి, వార్డులను పెడతామన్నారు. బాగుంది. ఆ రకంగా చేస్తే, అయా విషయాలను వారు చూసుకుంటారని అనుకున్నాము కాని ఇంత వరకూ ఏమీ జరగలేదు. ఏటు నెట్టల పంటవిత్తోంది. ఇండ్లు కూలిపోతున్నాయి, ఈ వత్తడి కారణంగా. ఇంత వరకూ ప్రభుత్వం నుండి ఏ రకమైన రిపోర్టులు లేవు. ఆ తరువాత లా అండ్ ఆర్డర్ గురించి అందరకూ తెలిసిందే. ఎంత మంది ఆఫీసర్లను పెట్టుకున్నప్పటికి, ముఖ్య మంత్రి లా అండ్ ఆర్డర్ కానే పెట్టుకున్నప్పుడు, డైలీ టచ్ ఉండాలి. ప్రతి నిముషం గమనిస్తూండాలి. ఏ తుఫాంలోనైనా ఘర్షణలు రావచ్చును. ఉద్యోగులు చేస్తారు, మేము చెప్పాం అంటే చాలదు. స్వయంగా చేస్తున్నారా లేదా అనేది చూడాలి. రైతుల గురించి ఎంతో మనం చేస్తున్నాము. ఎవరి గురించి ఇదంతా? రైతులకు లాభం అవుతుంది. వ్యవసాయంలోని కూలీలకు లాభం అవుతుంది. బలహీన వర్గాలకు బిని ఒకు ఉపయోగం ఉంటుంది. ఇక్కడ చాలా మంది రైతు కుటుంబాల నుంచి లేబరు క్లాస్ నుంచి వస్తారు. క్రాప్ ఇన్స్యూరెన్స్ పెట్టాలని అనుకున్నాం. 5-10 ఎకరాలకు సంబంధించి లాండ్ రివెన్యూ వెయివ్ చేసాము. ఇప్పుడు రైతుల గురించి చేస్తున్నది ఏమిటి? రైతుల గురించి ఎక్కువగా మాట్లాడి చేసేది ఏమీ లేకుండా ఉంది. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే బాధపడుతూ ఉండే వాణ్ణి. ఎంప్లాయిమెంటు గారంటీ స్కీము చేస్తున్నామా? విరివిగా ధాన్యాలు ఇచ్చే పద్ధతిలో వని ఇస్తున్నామా? ఈ ప్రభుత్వం ఒక కుటుంబం-ఒక ఉద్యోగం అంటున్నారు. నేను లేబరు మినిస్టరుగా ఉన్నప్పుడు ఒక సర్వేలో ఇచ్చాను-ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా చనిపోతే

ఫిజికల్లీ హాండీకాప్డ్ అయితే, వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని. దానిని తీసివేసాం అంటున్నారు. ఏ మంచి స్కీము అయినప్పటికి దానిని తీసివేస్తున్నాం అంటున్నారు. నిన్ననో మొన్ననో పేపర్లలో చూచాను ఎకాడమీలు మెర్జ్ చేస్తున్నాం అని. మరల లేదన్నారు. ఉరుదూ ఎకాడమీ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పుకున్నవే. దానిని తీసివేస్తాం అంటున్నారు. నేను సంస్కృతం ఎకాడమీ పెట్టాలని అనుకున్నాను. అన్నీ తీసివేస్తామంటే లాభం ఏమిటి? ఇదంతా చేస్తే మొత్తం మీద 15-20 లక్షల కంటే లాభం లేదు. దేశంలో రాష్ట్రానికి పేరు లేకుండా చేసి ఏమి సాధిస్తారో తెలియదు. మంచి పని ఏమి చేసినప్పటికి రద్దు చేస్తున్నాం. సేవ్ చేస్తున్నాం అంటున్నారు. ఆర్డినెన్సు వల్ల ఎన్ని కోట్లు నష్టమైనది లేక్క తీయగలరా? మీరు సేవ్ చేసినదంతా ఏమైనది? భగవంతుడనేవాడు ఉన్నాడని అనుకోవాలి. మనం ఏది చేయబోయినా దాని ఫలితాలు ఆలోచించుకోవాలి. ప్రజలతో సంబంధం ఉంటే వారి వైఖరి ఎట్లా ఉందో తెలుస్తుంది. మాటలు చెబితే లాభం లేదు. మొన్ననే రామారావు గారిని టివి లో చూచి సంతోషించాను. సంతోషిస్తారు. మా మనవడు రామారావు మా దోస్త్ అంటాడు. పిల్లలు పూర్తిగా అర్థం చేసుకోకపోవచ్చును. వారు మాట్లాడితే ఏమిటో వారి వాయకులు అర్థం చేసుకుంటున్నారు. మాట్లాడేటప్పుడు మనస్సులో మంచి మాట రావాలి. ఎదో వ్రాసుకుని వచ్చి మాట్లాడితే కాదు. వ్రాసి ఇచ్చింది చదువుతారు. మంచిగా వ్రాసి ఇచ్చే వారు చాలా మంది ఉంటారు. వ్రాసి ఇస్తారు. చదువుతారు. మనిషికి మైండ్‌కు సంబంధం ఉండాలి. వెంకయ్య నాయుడు గారు మాట్లాడితే మనస్ఫూర్తిగా మాట్లాడుతారు. వ్రాసి ఇచ్చింది చదివితే టేప్ రికార్డరు పెట్టి విన్నా కాగానే ఉంటుంది. ముఖ్యమంత్రి మాట్లాడే టప్పుడు కాగితం మీద వ్రాసుకుని వచ్చి మాట్లాడేది కాదు. ఫిగర్సు ఉంటే పరిస్థితి వేరు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అంజయ్య గారికి ఇవన్నీ ఎప్పుడు గుర్తుకు వచ్చాయి!

శ్రీ కె. కాపిరాజు (కైకలూరు.) :—చాలా రోజులుగా తెలుసు.

శ్రీ టి. అంజయ్య :—ముఖ్య మంత్రి ఖర్చు వద్ధ అనుకుంటున్నారు. సమితులు తీసి మండలాలు అంటున్నారు. దానిపై ఖర్చులు రావా? ఎన్నికలు పెడితే రు. 10-20 కోట్లు అవుతాయి. అశోక మెహతా రిపోర్టు వారు స్టడీ చేసారా? చాలా మంది ఎన్నికలు పెట్టవద్దు అన్నారు. నేను కార్పరేషను ఎన్నికలు పెట్టాలని అనుకున్నాము. హిందూ ముస్లిం కొట్లాటల వల్ల సాధ్యం కాలేదు. ఇంత కాలంగా కాంగ్రెసు ప్రభుత్వం పెట్టలేదు కదా, ఇప్పుడు ఎందుకు అడుగుతారు అంటారు ముఖ్యమంత్రి గారు. ఏ రాష్ట్రంలో చూచినా, ఏ పార్టీలో చూచినా, ఇండివిడ్యుయల్ డెమాక్రసీ అనేది పోతున్నది. ఎవరైనా మనసులోని బాధ చెప్పాలంటే ఎవరు ఏమి అనుకుంటారో అని చూస్తున్నారేకాని

లీడర్సు ఏమి అనుకుంటారని చూస్తున్నారే తప్ప, తమ మనస్సులోనిది చెప్పడం కాని ప్రజలు ఏమి చెబుతారనేది కాని ఎవరూ చేయడం లేదు. ఈ అనుభవం మేమూ చూచాము. ఈ అనుభవమే వారు కూడా చూస్తారు. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చింది. తెలుగు ప్రజలు ఈ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సరే, రీజనల్ పార్టీ పెట్టుకున్నారు. ప్రజలకు ఆశలు కలిగించారు. మాట్లాడడం తప్పు కాదు. డెమాక్రెసీలో మాట్లాడకపోతే ఏమి చేయాలి? కుస్తీలు పట్టడానికి వచ్చామా ఇక్కడికి? ఒక్కడకు వచ్చిన తరువాత అందరిని పిలిచి మాట్లాడాలి, అన్ని విషయాలు తెలుసుకుని చేయాలి. ఇది లోటు బడ్జెటు కాదు, సర్ ప్లస్ బడ్జెటే అవుతుంది ఈ డబ్బు ఖర్చు కాదు. ఎన్నో కోట్లు మిగులుస్తారు. రామారావు గారి ప్రభుత్వంలో ప్రొద్దుట లేస్తే ఎట్లా మిగల్చాలనేదే ఆలోచన. ఎప్పుడూ డబ్బు, డబ్బు, డబ్బు, వైజాగ్ కాలంలో ఇదే పద్ధతి. డబ్బు ఆలోచనలు వదులుకోవాలి. మంచి కొరకు అయితే ఏదైనా సాధించాలి. మనం ముందుకు పోవాలి. డబ్బు ప్రజలేఇస్తారు. ఎకానమీ ఎకానమీ అంటే ఏ పని చేయలేము. ఈ లెక్కలు చూడడానికి మనం ఎందుకు? ఫైనాన్సు సెక్రటరీ చాలడా? లెక్కల వల్ల ప్రయోజనం ఏమిటి? అది చూసేవారున్నారు, చూస్తారు. నేను వారి హృదయం తెలుసుకుంటాను, నాకు లెక్కలు అనవసరం. లెక్కలు మీరు చూడాలి, ప్రజలు ఆదాయం ఇస్తారు, కష్ట పడేది వారు, మీరు ఇచ్చేది ఏమీ లేదు కదా అని చెప్పాను. నేను ఎక్కువ ఖర్చు పెడుతున్నానని ఢిల్లీ వారు వచ్చి చూశారు, రిజర్వు బ్యాంకు వారు చూశారు. చివరకు లోటు లేదని చెప్పారు. వారు మంచి పనులు చేయటానికి నూ సహాయ సహకారాలు ఎప్పుడూ వుంటాయి. మమ్మల్ని కన్వల్టు చేయండి. ఈ ప్రభుత్వంలో ఏ మంత్రిని ఏది అడిగినా నాకు తెలియదని అంటారు. మాజీ ముఖ్యమంత్రిని ఎమ్. ఎల్. ఎ.ల వద్ద కూర్చోపెడతారు. ఏదైనా ఒక ఆఫీసరును అడిగితే వాకు తెలియదు, ఇంకో ఆఫీసరును అడగండి అంటారు, అధ్యక్షా, పంచాయితి రాజ్ గురించి, ఇండస్ట్రీస్ గురించి చెప్పవలసిన విషయాలు వున్నాయి, సమయం వచ్చినప్పుడు మాట్లాడతాను. ఎన్.జి.వో. లతో తగాదా లేకుండా ఒక ఎగ్రిమెంటుకు వచ్చినందుకు సంతోషిస్తున్నాను. ఎన్.జి.వో. లను నెత్తి మీద కూర్చోపెట్టుకోవాలని నేనూ చెప్పటం లేదు. అవసరం వచ్చినప్పుడూ మేమూ యుద్ధం చేశాము, తిరిగి కలసు కున్నాము. వారికి ఇవ్వవలసిన గౌరవం వారికి ఇవ్వాలి. వారు ఏమీ పని చేయరు అని అనుకోంటే అది తప్పు, పని చేయించవలసిన భాద్యత మన మీద వుందని చెబుతూ నెలవు తీసుకుంటున్నాను.

1-00 p. m.

శ్రీ కె. ఆర్. పుష్పరాజు (ఈడికొండ) :—అధ్యక్షా, సభలో సభ్యులు లేరని బాధ పడుతున్న ఈ సమయంలో తన సహజ హాస్య ధోరణిలో ప్రసంగించిన అంజయ్యగారిని అభినందిస్తున్నాను. ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా వుందని చెబుతూ దానికి వా సంపూర్ణ మద్దతును తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఈ సందర్భంలో కేంద్రం

రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎలా వంచిస్తున్నదో వివరించవలసి వుంది. కేంద్ర యొక్క టాక్సేషన్ విధానాన్ని గమనిస్తే బేసిక్ టాక్స్‌లో మాత్రమే రాష్ట్రాలకు వాటా వుంటుంది కాని సర్‌చార్జిలో వాటా వుండదు. అందువల్ల రాష్ట్రాలకు వాటా రాని సర్‌చార్జి పెంచుతున్నారు. అందువల్ల మొత్తం టాక్స్‌లో రాష్ట్రాలకు రావలసిన వాటా రావడంలేదు. ఈ విధంగా రాష్ట్రాలను కేంద్రం వంచన చేస్తున్నదని చెప్పటానికి చింతిస్తున్నాను. చాలా మంది ప్రతిపక్ష సభ్యులు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమ్మకం పన్ను, వెహికిల్ టాక్సేషన్ పెంచిందని విమర్శించారు. వాటిని పెంపుదల చేసే ముందు కేంద్ర ప్రణాళికా సంఘ సభ్యులను సంప్రదించడం జరిగిందని మనవిచేస్తున్నాను. వారి సూచనల మేరకే రాష్ట్ర ఆర్థికవనరులు పెంచుకోటానికి ఈ టాక్సులు పెంచడంజరిగిందని మనవిచేస్తున్నాను. బడ్జెట్టు చూస్తే సాంఘిక సంక్షేమానికి పూర్తిగా ఉపయోగపడేవిధంగా కేటాయింపు వున్నది. 82-83వ సంవత్సరంలో రు 16 కోట్ల 7 లక్షలు కేటాయిస్తే ఈ ఆర్థిక సంవత్సరం దానిని రు. 33.50 కోట్లకు పెంచారు. ఇండ్ల స్థలాలకు గత సంవత్సరం రు.11 కోట్లు కేటాయిస్తే ఈ ఆర్థిక సంవత్సరం 21 కోట్లకు పెంచారు, కాని సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించడం లేదు. కనుక ఇప్పుడు కేటాయించిన మొత్తాన్ని కొత్తగా ఎక్వైర్ చేసే వాటితో పాటు ఎక్వైర్ చేసిన భూములకు కూడా ఒక రేటు ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక విద్యా విషయం చూస్తే ఈ సంవత్సరం పరీక్షలు సక్రమంగా నిర్వహించడం జరిగింది. పిల్లలకు పాఠ్య పుస్తకాలు అందచేయడం జరిగింది. కాని ప్రభుత్వాన్ని ఒక ప్రశ్న అడగదలచుకున్నాను. పర్తి జిల్లాలో మెడ్యూల్డు కులాల వారికోసం రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపిస్తామని మెడ్యూల్డు కాస్టు వెల్‌ఫేర్ కమిటిలో సూచించడింది. 81 పర్సంటు ఎస్. సి. లకు 9 పర్సంటు హరిజన్ క్రిస్టియన్స్‌కు. 80 పర్సంటు బి.సి. లకు, 5 పర్సంటు ఎస్.టి. లకు, 5 పర్సంట్ అదర్స్‌కు అని చెప్పారు. ఒకటి బాలురకు, ఒకటి బాలికలకు అని కూడా చెప్పారు. తరువాత పత్రికలలో చూస్తే ఆ పర్సంటేజ్ ఎస్.సి. లకు 14 పర్సంటుకు తగ్గించడం జరిగినట్లు తెలిసింది. అలా ఎందుకు తగ్గించారో ప్రభుత్వం చెప్పవలసివుంది. పరిశ్రమలకు సంబంధించి మన రాష్ట్రం విదేశాలలోని సంస్థలతో, వ్యక్తులతో ఒప్పందం కుదుర్చుకొనేటప్పుడు, ప్రైవేటు వ్యక్తులతో ఒప్పందం కుదుర్చుకునేటప్పుడు వారి పూర్వాపరాలు తుణ్ణంగా తెలుసుకున్న తరువాతనే ఏదైనా ఎగ్రిమెంటుకు రావాలని మనవిచేస్తున్నాము. మంగళగిరి ప్లైర్ల ఫ్యాక్టరి గురించి గౌరవసభ్యులలో, పత్రికలలో కూడా అనేక సందేహాలు వున్నాయి కనుక భవిష్యత్తులో ఎలాటి సందేహాలకూ తావు ఇవ్వకుండా ఎగ్రిమెంటుకు రాకముందే వారి పూర్వాపరాలు కూలంకషంగా తెలుసుకోవాలని కోరుతున్నాను.

ఎన్. జి. వో. ల ఇండ్ల గురించి ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారు. ఆ సందర్భంలో ఎన్. జి. వో. ల అన్ని కోర్కెలను ఆమోదించాలని ప్రతిపక్ష నాయకులతోసహా కాంగ్రెసువారు కూడా ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది.

ఎగ్రిమెంటు కుదిరిందని తరువాత వారే వ్యతిరేకత్వానికి అర్థంకంగా నష్టం జరిగిందని చెప్పడం వారి ద్వంద్వ విధానాన్ని సూచిస్తున్నది. దానిని గర్హించాలి. ఎన్.జి.వో.లకు పూర్తిగా సహాయం చేద్దామనే ఉద్దేశ్యంతో వారు సపోర్టు చేసినట్లు అనుకోకూడదు.....

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు —సభ్యులు పేపరు చదకపోతే చదవాలి. మేము ఏమి చెప్పామో తెలుసుకోవాలి. ఎన్ జి.వో లకు మొన్న కాలంలో మేము వెళ్ళి వారి మీటింగులో మాట్లాడాము ఎన్ జి.వో లకు సమ్మె చేసే హక్కు వుంది. వారి కోర్కెల కోసం పోరాడే హక్కు వారికి వుంది. ఆ హక్కును మేము పూర్తిగా సమర్థించాము. కోర్కెలకు సంబంధించి ఒక అంగీకారానికి రావాలనే మా అభిప్రాయం తప్ప వారి కోర్కెలన్నింటిని మేము ఒప్పుకుంటున్నట్లు మేము చెప్పలేదు. మేము అంత బాధ్యతా రహితంగా ప్రవర్తించామని గౌరవసభ్యులు అనుకుంటే అది పొరబాటు. ముఖ్యమంత్రిగారు వారి కోర్కెలను అంగీకరించే ముందు మమ్మల్ని కూడా పిలిచి మాట్లాడి వుంటే మా ఉద్దేశ్యం ఏమిటో తెలిసి వుండేది అంతేగాని వివరాలు పూర్తిగా తెలుసుకోకుండా మాట్లాడటం వల్ల ప్రయోజనం లేదు. ఏమైనా చివరకు ఒక ఎగ్రిమెంటుకు వచ్చినందుకు సంతోషం.

(శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— అధ్యక్షా, వరదల గురించి మాజీ ముఖ్యమంత్రి అంజయ్యగారు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రిగారు ఎలాంటి వివరణ ఇవ్వలేదు ప్రకటన చేయలేదు అన్నారు. కాని ముఖ్యమంత్రిగారు [illegible] చేసినప్పుడు బహుశా అంజయ్యగారు లేరనుకుంటాను. వరద బాధితులకు ప్రభుత్వం ఎన్ని విధాల సహాయం చేయాలో అన్ని విధాల చేయడానికి కృషి చేస్తున్నదని మనవి చేస్తున్నాను. నా కాడికొండ నియోజకవర్గములో కొండవీటి వాగుకు గండ్లు పడడం వల్ల చాలా గ్రామాలు జలమయం అయినవి. వారికి కూడ వరదబాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. గౌరవ ప్రతిపక్ష సభ్యులు రైతుల గురించి చాలా గొప్పగా చెప్పారు. ఆరు కాలలపాటు కష్టించి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని మా ప్రభుత్వ వుద్దేశం కూడ. కాని గిట్టుబాటు ధరను నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వము అని వారు గుర్తించాలని ప్రార్థిస్తున్నాను. అది స్టేటు సబ్జక్టు కాదు. ఇలాంటి అభ్యుదయకరమైనటువంటి పథకాలతో ముందుకు పోతున్న తెలుగు దేశము ప్రభుత్వాన్ని అందరు బలపర్చాలని, 83—84వ సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెటును పూర్తిగా సమర్థిస్తూ వెలువు తీసుకుంటున్నాను.

(శ్రీ కె. అప్పలనాయుడు (ఉత్తరాపల్లి) :— అధ్యక్ష మహాశయా, గౌరవ నీయులైన ఆర్థికమంత్రి శ్రీ వాసిరెడ్డి భాస్కరరావుగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ [illegible] సమర్థిస్తూ [illegible] విధంగా ప్రవేశపెట్టబడిందని తెలియజేస్తున్నాను. ఈ సభలో [illegible] మాజీ

ముఖ్యమంత్రులు, ప్రధానమైనటువంటి వారు అందరు వున్నారు, అటువంటి యీ సభను హుందాగా, గౌరవంగా, ప్రజలకు ప్రదర్శించవలసిన అవసరం వుందని ఒక సామాన్య పౌరుడిగా అందరికీ సవినయముగా మనవి చేస్తున్నాను. నిన్న మొన్న జరిగిన సంఘటనలు చూస్తే మనకే కాదు, మనందరిని బలపరచినటువంటి ప్రజలకు గాని పెద్దలకు గాని మేధావులకు గాని ఎంతో కష్టం అనిపించింది. వారు ఎంతో విచారించారు. ఎంతో ఆ దోళన చెందారు. అయినప్పటికీ మేధావులైన అన్ని పార్టీల పెద్దలు కలసి సమస్యను పరిష్కారం చేసుకొని సమాధానంగా సభను నడపడానికి నిర్ణయించడం ఎంతో హర్షించదగిన విషయమని మనవి చేస్తున్నాను. పట్టుదలతో యీ సభను కొనసాగించడానికి చక్కని సలహాలతో అన్ని పక్షాల నాయకులు సదవగాహనకు వచ్చి సక్రమమైనటువంటి మార్గాలలో ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చక్కటి సలహాలు యిచ్చి యీ ప్రభుత్వాన్ని నడపవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను ఎందుకంటే నిష్కామ కర్మ, కఠోర దీక్ష, నిరంతర పరిశ్రమతో పని చేస్తున్న గౌరవ ముఖ్య మంత్రిగారి కార్యక్రమాలు అందరకు తెలుసు ఈ పరిస్థితులలో, పెద్దలు అయినటువంటి ప్రతిపక్ష నాయకులు సమర్థులు వున్నారు, అనుభవజ్ఞులు వున్నారు, వారందరు సరైన సూచనలు చేసి మనందరము ప్రజలచేత ఎన్నుకోబడినవారము గాబట్టి, ప్రజలందరి ఆకాంక్షలు తీర్చవలసిన బాధ్యత మనందరి మీద వుంది గాబట్టి - సంపూర్ణ సహకారం ఈ ప్రభుత్వానికి యివ్వాలని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెటులో చాలా విషయాలు సమంజసముగా వున్నవి. అయితే గతములో జరిగిన కొన్ని లోటుపాట్లను సరిదిద్దవలసిన అవసరం వుంది. ముఖ్యంగా సోషల్ వెల్ఫేరు విషయం తీసుకుంటే, విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో చూస్తే ఎస్. సి. హాస్టల్సు వున్న చోట్లనే ఎక్కువగా వున్నవి, లేనిచోట లేనేలేవు. 100 కి 80 మంది బి. సి. లు వున్న చోట బి. సి. హాస్టల్సు చాలా తక్కువగా వున్నవి. అందుకని యీ హాస్టళ్లు ఎక్కడ ఎక్కువ జనం వున్నారో అక్కడ ఎక్కువగా వుండేట్లు ప్రభుత్వం చూడాలి. ముఖ్యంగా ఆ మూడు జిల్లాల్లో ప్రత్యేకంగా విజయనగరం జిల్లాలో బి. సి. హాస్టళ్లు ఎక్కువ చేయాలి. ఇప్పుడున్న హాస్టళ్లలో రద్దీ ఎక్కువగా వుంది. దానిని తగ్గించి అందరికి విద్యావిధానం కల్పించే విధంగా సీట్లును ఎక్కువ చేయాలని కోరుతున్నాను. కిలో రెండు రూపాయలకు బియ్యం యివ్వడం వల్ల ప్రజలు ఎంతో ఆనందంగా వున్నారు. అయితే దానిలో కూడ కొన్ని లోటుపాట్లు వున్నవి. పూర్వము ఎవ్వడో నిర్ణయం చేసిన కోటా డీలర్సు ఎవరైతే వున్నారో డిపో మేనేజర్లు ఎవరైతే వున్నారో తాలూకా హెడ్ క్వార్టర్సులో హోల్ సేల్ డీలర్సుగా వారినే ఎపాయింటు చేయడం జరిగింది. అదే హోల్ సేల్ డీలర్సు ద్వారా రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడం విధానం జరుగుతున్నది. అందుకని నా మనవి, ఫిర్కాకు ఒక డిపో ఏర్పాటుచేస్తే ఎన్ని టన్నులు వచ్చాయో అందరికీ తెలుస్తుంది. ఫిర్కా వారీగా హోల్ సేల్ డీలర్సును ఏర్పాటు చేస్తే ఫీపాజిటు క్రింద వారినుండి కొంత డబ్బు ప్రభుత్వానికి వస్తుందని మనవి చేస్తున్నాను. ఈ రకమైనటువంటి

కార్యక్రమాలతో ముందుకు పోతున్న తెలుగు దేశము ప్రభుత్వాన్ని ప్రజలు హర్షిస్తున్నారనే మాటను మనవి చేస్తున్నాను. పోలవరం ఇరిగేషన్ విషయములో విజయనగరం, విశాఖ జిల్లాలు చాలా వెనుకబడి వున్నవనేది యథార్థమైనటువంటి విషయం. గత ప్రభుత్వాలు, యీ ప్రభుత్వం కూడ ఆ విషయం గమనించాయి. అందుకే 15 వ ఆగస్టు నాడు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు తమ ఉపన్యాసంలో పోలవరం బరాజ్ చాలా అవసరమని, అది ఎరపరిసాదమని చెప్పినందుకు నేను అభినందిస్తున్నాను. ఈ పోలవరం బరాజ్‌ను అతి త్వరలో నిర్మాణం చేయడానికి పూనుకొని ఆ వెనుకబడిన ప్రాంతాలకు సత్వరంగా నీరు అందించే ఏర్పాటు చేయాలని సవినయముగా మనవి చేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) కె. మృత్యుంజయం (కరీంనగర్):— అధ్యక్షా, ఆర్థిక మంత్రి శ్రీ వాడెండ్ల భాస్కరరావుగారు పార్లమెంటులో పెట్టిన 83-84 వ సంవత్సర బడ్జెటు ఓట్ ఆన్ ఎకౌంటు సందర్భములో చేసినటువంటి మా సూచనలను మరి యితర సభ్యుల సూచనలతోపాటు కొంత మెరుగు దిద్దుకుని వచ్చిందని చెబుతున్నాను. అందులో సాంఘిక సంక్షేమ, విద్య, ఉపాధ్యాయులను పెంచడం, ప్రాథమిక పాఠశాలలకు భవనాల నిర్మాణం ఏర్పాటు చేయడం లాంటి ముఖ్యమైనటువంటి సలహాలను దృష్టిలో పుంచుకొని యీ బడ్జెటును రూపొందించడం జరిగింది. అయినా కొన్ని ముఖ్యమైనటువంటి సమస్యలను తమ ద్వారా ఆర్థికశాఖ మంత్రి గారి దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే వుద్దేశముతో యీ అవకాశాన్ని తీసుకుంటున్నాను. ఎంప్లాయిమెంటు పరిస్థితిని మెరుగుపరచడం జరిగిందని చెప్పడం జరిగింది. ప్రభుత్వ వుద్యోగాలకు క్లర్కుకు పైబడిన ఏ ఉద్యోగానికి అయినా ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీలకు వ్యాయడం జరగడం లేదు. ఈ ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలలో 10, 15 సంవత్సరాల క్రితం రిజిస్టరు చేసుకున్న వారు ఉన్నారు, అక్కడకు అలెండర్సు, ఫోర్తు క్లాసు కాడర్సుకు రిక్విజిషను పంపిస్తున్నారు కాని మిగిలిన కాడర్సుకు పంపించడం లేదు. మిగిలిన కాడర్సుకు ఎంప్లాయిమెంటుకు పంపించకుండా పబ్లిక్ సర్వీసు కమీషనుకు వ్యాస్తున్నారని తెలుస్తున్నది. కాబట్టి 10, 15 సంవత్సరాల క్రితం రిజిస్టరు చేయించుకున్నప్పటికి వారికి ఉద్యోగాలు దొరకడం లేదు. వారి గతి గురించి పరిశీలించాలని మనవిచేస్తున్నాను. 2 లక్షల 90 వేల మందికి గ్రామీణ పారిశుధ్య అవకాశాలు ఏర్పాటు చేసామని అన్నారు. ఇది మన జనాభాలో 1/2% కూడా కాదు. గ్రామాల ఇంటర్ లింకు రోడ్సు గురించి నేను చెప్పడం లేదు. వర్షా కాలంలో ఆ రోడ్ల మీద నడిచే పరిస్థితి లేదని మనవిచేస్తున్నాను. ఈ కేటాయించిన 2, 3 కోట్లు కాకుండా గ్రామీణ పారిశుధ్యం కోసం ఇంకా ఎక్కువ కేటాయింపులవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాము. బడ్జెటులో పట్టణ ప్రాంతాలలోని నీటి సరఫరా గురించి చెప్పారు. ఈనాడు కొన్ని ముఖ్యమైన పట్టణాలకు కూడా నీటి సరఫరా లేదు. మేము ఓట్ ఆన్ అకౌంటు సమయంలో చిన్న పట్టణాలకు నీటి సరఫరా చేయవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది. కాబట్టి

విస్తరించవలసిన పథకాలకు ఏమి నిధులు కేటాయించారో చెప్పలేదు. కరీంనగర్ లాంటి పట్టణంలో 20 వేల మందికి ఏర్పాటు చేసిన పథకం అది. కాని ఈనాడు లక్ష మందికి పైన ఉన్నారు అక్కడ. వారందరికి నీరు అందించలేని పథకంగా ఉంది అది. 4, 5 సంవత్సరాల నుంచి దీనిని మెరుగు పరచే పథకానికి సంబంధించిన ఫైల్సు పెండింగులో ఉన్నాయని, వాటిని పరిశీలించాలని మేము బట్ ఆన్ అకౌంటు సమయంలో చెప్పడం జరిగింది. కాని ఈనాడు దానిని అభివృద్ధి పరచడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో ఇందులో చెప్పలేదు. దానిని వెంటనే అభివృద్ధి చేయుటకు కావలసిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మిడ్ డే మీల్సు పథకం గురించి చాలా మంది సభ్యులు చాలా రకాలుగా చెబుతున్నారు. రూ. 80కోట్లను 50కోట్లకు తగ్గించి నిర్వహించడానికి చర్యతీసుకున్నారని చెప్పడం జరిగింది. ఈ పథకాన్ని ఎత్తి వేయాలని వారి అభిప్రాయం కాదు. రూ. 50 కోట్లతో 40లక్షల మంది పేదవిద్యార్థులకు ఈ పదుపాయం కలుగజేయబడుతుందని అంటే నెలకు విద్యార్థికి 10 రు. లు మాత్రమే అందజేయబడుతుంది. అంటే కోటికు 50 పైసలు మాత్రమే విద్యార్థికి అందజేయడం జరుగుతుంది. ఈ రూ. 50 కోట్లు సరిపోదు అనే ఉద్దేశం కాదు. ఈ రు. 50 కోట్లు సక్రమంగా వద్వినియోగపడేట్లు చూడవలసిన అవసరం ఉంది. దీనిని ప్రభుత్వంద్వారా నడిపించడానికి బదులు వాళ్లను పెట్టి చేయాలి. సర్పంచులకు ఈ పథకాన్ని అప్పగిస్తే దుర్వినియోగం అవుతుంది. జిల్లాలలో అనేక మంది సర్పంచులు ఈ పథకాన్ని నడిపించడానికి సిద్ధంగా లేమని చెప్పడం జరిగింది. అందుచేత ప్రభుత్వ పరంగానే దీనిని నడిపిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

తెలుగు గంగ ప్రాజెక్టు గురించి ఫైనాన్సు మినిస్టరుగారు తమ ప్రసంగంలో చెప్పడం జరిగింది. దాని కోసం రు. 64 కోట్లు కేటాయించారు, చాలా సంతోషం ఇటువంటి పథకాలు అమలుకావలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా మేమంతా ఇంతకు ముందు ఒక విషయం మనవి చేయడం జరిగింది. శ్రీరామ సాగర్ మొదటి దశ పూర్తి కాలేదు, దీనికి కేటాయించిన డబ్బు సరిపోలేదు ఇంక రెండవ దశ పూర్తి కావలసిన అవసరం ఉంది. 9 లక్షల 50 వేల ఎకరాలకు నీరు సదుపాయం కలుగజేయవలసిన అవసరం ఉంది. 9 లక్షల 50 వేల ఎకరాల పాగు చేయవలసిన రెండవ దశకు 5 కోట్లు కేటాయించారు. అదే విధంగా శ్రీశైలం ఎడమ కాలువకు రు. 8¾ కోట్లు కేటాయించడం జరిగింది 6 1/2 లక్షల ఎకరాలు సేద్యం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ తెలుగు గంగ పథకానికి భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. నీటి మధ్యలో వదిలివేసే పరిమాణం ఉంది. అందుచేత శ్రీరామసాగర్ మొదటి దశ రెండవ దశ పూర్తి చేయడానికి కావలసిన నిధులు కేటాయించాలి. లోయర్ మానేరు ప్రాజక్టు 9 సంవత్సరాలు అయినా ఇంకా పూర్తి కాని దశలో ఉంది వరంగల్ పట్టణానికి మంచి నీరు అందజేయడానికి ఆ కెనాల్ ఉపయోగపడుతుంది. సేద్యపు నీటిని ఉపయోగంలోకి తీసుకోకపోవడం దురదృష్టకరం.

విద్యుచ్ఛక్తి పరిస్థితి బాగానే ఉందని చెప్పారు. కాని 1976 లో చిన్న చిన్న గ్రామాలకు శాంక్షను చేసిన స్కీములను పొందలేని పరిస్థితి ఉంది. కరీంనగర్ జిల్లాలో కొన్ని గ్రామాలు లోయరుపూనేరు ప్రాజక్టుకింద మునిగిపోయి నప్పుడు వారు కొ తగా కొన్ని గ్రామాలు ఏర్పాటు చేసుకున్నారు. వాటికి విద్యుచ్ఛక్తి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. వారికి రోడ్లు, ఇతర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా 10, 20 గ్రామాలు వారు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వాటిని ప్రత్యేకమైన దృష్టితో చూసి ఈ కేటాయింపులతో నిమిత్తం లేకుండా ప్రత్యేకంగా కొంత కేటాయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. కాబట్టి ఈ విషయం గురించి పరిశీలించాలని మనవిచేస్తున్నాను. పరిశ్రమల గురించి చాలా చక్కగా చెప్పారు. కరీంనగర్ జిల్లాలో కోఆపరేటివ్ స్పిన్నింగ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం 4 సంవత్సరాల క్రిందట పర్మిషనుంచి లక్షల రూపాయలు కాంట్రిబ్యూషను తీసుకొనడం జరిగింది. అప్పటి కేంద్ర మంత్రి శ్రీ టి. ఆర్. పాయ్ గారు వచ్చి శంఖుస్థాపన చేయడం జరిగింది. కాని దానికి సంబంధించిన పని ఏమీ జరగలేదు. కాబట్టి ఈ సమస్య గురించి పట్టించుకోవాలని మనవి చేస్తున్నాను.

వేను చేనేత పరిశ్రమ దుస్థితి గురించి ప్రత్యేకంగా మనవి చేయాలి. మా జిల్లాలో అంతర్గాం స్పిన్నింగు మిల్లు ఉంది. ఇంతకు ముందు ఆసెంబ్లీలో దాని పరిస్థితి గురించి చెప్పడం జరిగింది. అందులోని ఉద్యోగులకు 6 మాసాలు జీతాలు, 6 మాసాలు జీతాలు ఇవ్వకపోవడం, 6 మాసాలు సగం జీతం ఇస్తే 6 మాసాలు ఇవ్వకుండా ఉండడం జరుగుతున్నది. అది ఎన్నో అవకతవకలతో నడుస్తున్నది. దీనిలో ఉన్నలోపాలను పరిష్కరించడానికి, పరిశీలించడానికి టెక్నికల్ పర్సన్సుతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దానిలో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని మనవి చేస్తున్నాను. దానికి 20, 30 లక్షలు, రు. లు ఇచ్చినంత మాత్రాన అవి వారి జీతాల క్రింద పోతున్నాయి కాని ఈ మిల్లు పూర్తి స్థాయిలో పని చేయలేక పోతున్నది. ఆ మిల్లు సరిగా పని చేయలేక పోవడానికి గల కారణాలేమిటో పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

కరీంనగర్ జిల్లాలో చేనేత పరిశ్రమ చాలా విస్తృతంగా ఉన్న విషయం చాలామంది సభ్యులకు తెలుసు. అక్కడ అదర్శ చేనేత సహకార సంఘాలు 2 ఉన్నాయి. అవి ఒకప్పుడు ఆప్కో వారికి పాడిఆను సెంటర్సుగా ఉండేవి. ఆప్కో పాడిఆను మానివేసిందనే సాకుతో వేరే కోఆపరేటివ్ సొసైటీలు పెట్టుకోవాలని, వారు వేరే నడిపించుకోవాలని, కాపిటల్ కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా ఇప్పిస్తామని అన్నారు. వారిని ఆ విధంగా నమ్మించి వారిని అక్కడ సొసైటీగా ఏర్పాటుచేసి బాధావు వెయ్యి మంది ఉద్యోగస్థులను అక్కడ చేసిన విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. అక్కడి మంచి ఒక ప్రతినిధి వర్గం వచ్చి ముఖ్యమంత్రిగారిని కలిసారు. అక్కడ

పని చేస్తున్న వారికి తినడానికి తిండి లేక ఒక మనిషి కూడా చనిపోవడం జరిగింది. నేను కూడా రిపోర్టు చేసిన తరువాత అది పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. కాని ఇంతవరకు ఎటువంటి పరిష్కారం చేయలేదని మనవి చేస్తున్నాను. ఏదో చేనేత రంగానికి మేము ఇది చేస్తున్నాము అది చేస్తున్నాము అవేవీ కాదు. ఇక్కడ ప్రాక్టికల్‌గా కష్టపడుతున్నటువంటి వారికి చేయాలి. కరీంనగరంలో బోగస్ సొసైటీలు ఉన్నాయని వదంతి ఉన్నది. ఒక వేళ అటువంటి బోగస్ సొసైటీలు ఉంటే వాటిని పరిశీలించి వాటిని రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపైన చర్య తీసుకోండి గాని ఈ రోజు రాష్ట్రంలో వాణ్యత గల బట్టను తయారు చేస్తున్నటువంటి సక్రమంగా నడుస్తున్నటువంటి ఈ ఆదర్శ చేనేత సంఘాలను అందులో పని చేస్తున్నటువంటి వెయ్యి మందిపై చిలుకు కార్మికులు చెందుతున్నటువంటి ఆందోళనను వెంటనే పరిశీలించడానికి ప్రయత్నం చేయాలని తమ ద్వారా విజ్ఞప్తిని కోరుతున్నాను. ఇకపోతే ఈ సహకార సంఘాల యొక్క బట్టలను కొనడానికి ఆప్కో ముందుకు వస్తున్నది గాని బట్టలు తీసుకున్న తరువాత 5, 6 నెలల వరకు ఇవ్వడంలేదు. సహకార సంఘాలు అటువంటి దుర్భరలో పడుతున్నవి. మరి వారికి పని చేయడానికి వర్కింగు కేపిటలూ లేక మరి వారు తయారు చేసిన బట్ట తీసుకుపోయిన తరువాత ఆరు మాసాల వరకు వారికి డబ్బులు ఇవ్వకపోతే ఆ కార్మికులు ఎలా బ్రతుకుతారు. ఆ సొసైటీలు ఎలా నడుస్తాయి? ఆప్కో వ్యవస్థ పడుతున్నటువంటి ఈ అవస్థలను కూడా గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తూ ఆర్థిక మంత్రి శ్రీ భాస్కరరావుగారు ప్రవేశపెట్టిన 1983-84 బడ్జెట్‌ను ఆమోదిస్తూ మేము చెప్పినటువంటి ఈ అంశాలను కూడా పాటిసులోకి తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశము ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెల్పుకుంటూ శెలవు తీసుకుంటున్నాను

1-30 p.m.

1.32 p.m.

మిస్టర్ స్పీకర్ :—ఈ సభా సమావేశాన్ని 22 వ తారీకు సోమవారం ఉదయం 8½ గంటలకు వాయిదా వేశాను.

The House then adjourned till 8-30 a.m, Monday i.e. 22-8-19